

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

23-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 142 పేజీలు: 12 వెల: 6.50



ఖమేనీ వారసులుగా ముగ్గురు మతపెద్దలు!

14 కోట్లు దాటిన బిజెపి సభ్యత్వాలు


5లో




# అమెరికా మెరుపు దాడితో ఇరాన్ ఉక్కిరి బిక్కిరి

- 3 కీలక అణుశుద్ధి స్థావరాలు ధ్వంసం
- నతాంజ్, ఫోర్డో స్థావరాలు భస్మీపటలం
- దూసుకొచ్చిన 125 అమెరికా యుద్ధవిమానాలు
- 14 బంకర్ బస్టర్ బాంబులతో దాడి
- రహస్య బంకర్‌లో దాగిన మతపెద్ద ఖమేనీ
- హార్ముజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్
- అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరిక
- అమెరికా దాడులను ఖండించిన చైనా
- యుఎన్‌కు ఫిర్యాదుచేసిన ఇరాక్





**వాషింగ్టన్,జూన్ 22:** పశ్చిమాసియా మొత్తం యుద్ధమోడుతోంది. మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలు పశ్చిమాసియాలోని రెండుదేశాలమధ్య చావోరేవో అన్నట్లుగా మారిపోయాయి. ఇప్పటివరకూ అమెరికాకు వ్యతిరేకంగా నిలిచిన ఇరాన్ దేశం ఇపుడు ఏకాకిగా పోరాటంచేస్తోంది. అణు ఒప్పందంచేసుకోవాలని లేనిపక్షంలో అణు స్థావరాలన్నింటినీ ధ్వంసంచేస్తామన్న హెచ్చరికల నేపథ్యంలో గత పదిరోజులనుంచి ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు తోడు ఇపుడు అమెరికా చేసిన ఆకస్మిక మెరుపు దాడులు ఇరాన్‌లోని కీలక అణు >>2

## చమురు రవాణాకు కీలకం హార్ముజ్ జలసంధి

### మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఓకే

**టెహ్రాన్,జూన్ 22:** పశ్చిమాసియా దేశం ఇరాన్‌పై అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్‌లు ఏకబిగిన దాడులుచేసి అణుస్థావరాలను ధ్వంసంచేస్తుండగా ఇరాన్‌కూడా తక్కువేమీ తినలేదు. దాడులకు ధీటుగా స్పందిస్తూనే ప్రపంచ చమురు జలరవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచదేశాల చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హార్ముజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్‌పార్లమెంటు ఆమోదం తెలిపింది. శత్రువులపై ప్రతీకారం తీర్చుకోడంతోపాటు ప్రపంచ >>2



## ప్రజలను మరోసారి ఏకం చేసిన యోగా

### గిన్నిస్ రికార్డు సాధించిన ఎపి ప్రజలకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**విజమవాడ, జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. దీనిపై ప్రధానమంత్రి మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. యోగా ప్రజలను మరోసారి ఏకం చేసిందని ప్రధానిఅన్నారు. యోగాను తమ జీవితంలో భాగంచేసుకోవాలనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఎపి ప్రజలను ఆయన అభినందించారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం చాలా మందిని ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రేరేపిస్తుందని మోడీ పేర్కొన్నారు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అని తెలిపారు.
అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రపంచ గుర్తింపు తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపిందన్నారు. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారని చెప్పారు. యోగాకు హద్దులు లేవని, యోగాకు వయస్సుతో పనిలేదని మోడీ పేర్కొన్నారు. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుందని ప్రధాని మోడీ అన్నారు. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందన్న ప్రధాని, యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుందని చెప్పారు. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుందని, ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి విశాఖపట్నం చిరునామా అని, చంద్రబాబు, పవన్ యోగాంధ్ర నిర్వహణకు చొరవ చూపారని కొనియాడారు. నారా లోకేశ్ కూడా యోగాంధ్ర కార్యక్రమం కోసం కృషి చేశారని అన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో లోకేశ్ పాత్ర కీలకమైందన్న మోడీ తన ట్వీట్‌లోను పేర్కొన్నారు. యోగా వల్ల శాంతి, స్థిరత్వం సాధించవచ్చని, అంతర్గత శాంతి ప్రపంచ విధానంకావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి >>2

## 27న కృష్ణాబోర్డు సమావేశం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం ఈ నెల 27న ఏర్పాటు చేసింది. వర్చువల్‌గా జరిగే ఈ సమావేశానికి హాజరు కావాలంటూ తెలంగాణ, ఎపి రాష్ట్రాలకు బోర్డు సభ్యకార్యదర్శి డిఎం రాయిపురే సమాచారం అందించారు. రాష్ట్రాల నుంచి బోర్డులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు రాష్ట్రాలు 25 శాతం ఇన్సెంటివ్‌లు ఇవ్వడాన్ని కేంద్రం గతంలో నిలిపివేసింది. దీంతోపాటు అప్పటివరకు చెల్లించిన మొత్తాన్ని కూడా రికవరీకి ఆదేశించింది. దీనిపై ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రికవరీ నిర్ణయాన్ని మాత్రం నిలువరిస్తూ తీర్పు ఇచ్చింది. అయితే ఈ నిర్ణయంపై చర్చించి బోర్డు ఆమోదం తెలియజేయాల్సి ఉన్నట్లు సమాచారం.

## సజ్జలపై క్రిమినల్ కేసు




**విజయవాడ, జూన్22,ప్రభాత వార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణా రెడ్డిపై అమరా వతి మహిళలపై దూషణ అంశంలో క్రిమినల్ కేసు నమోదైంది. తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో రాజధాని దళిత జేఏసీ నేత కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసురిజిస్టర్ చేశారు. జర్నలిస్ట్ కృష్ణంరాజు రాజధాని మహిళలపై చేసిన అభ్యంతరకరమైన >>2

## గోదావరి వివాదాలపై కొత్త ట్రిబ్యునల్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్22:** గోదావరి నదీ జలాల వివాదాలపై కేంద్ర ప్రభుత్వం కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరి జలాల పరివాహక ప్రాంతాల పరిధిలోని రాష్ట్రాల మధ్య జలాల వినియోగ వివాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కేంద్ర జలమంత్రిత్వ శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సంబంధిత అధికారు >>2

# యోగాతో మహాద్భుతం సాధించాం

- విశాఖలో జరిగిన 11వ యోగా దినోత్సవాన్ని ప్రపంచ రికార్డుగా గుర్తించిన గిన్నిస్ బుక్
- వేడుకలో 3 లక్షల మంది పైగా పాల్గొన్నారు..
- ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల యోగా ప్రదర్శనలు జరిగాయి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో మహా అద్భుతాన్ని ఎపి ప్రజలందరి సమిష్టి కృషితో సాధించామని రాష్ట్ర ముఖ్యమంత్రి బాబునాయుడు అన్నారు. ఒక సంకల్పంతో. ప్రజలందరి మద్దతుతో విశాఖలో నిన్న నిర్వహించిన యోగా డేకు రెండు ప్రపంచ రికార్డులను లభించాయన్నారు.గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అధికారికంగా తన బ్లాగ్‌లోను,సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో 3 లక్షల 105 మంది పాల్గొని సరికొత్త రికార్డ్ సృష్టించారంటూ గిన్నీస్ వరల్డ్ రికార్డ్ ప్రశంసలు కురిపించింది. గిన్నీస్ వరల్డ్ రికార్డ్ పోస్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా ఆదివారం పోస్టు చేసారు.
గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లలో విశాఖ యోగాకు స్థానం దక్కడం ప్రతి ఒక్క ఆంధ్రుడికి గర్వకారణమని అన్నారు. మీరందరు చూపించిన అంకితభావం అందరిలో స్ఫూర్తిని నింపింది. ఒక మంచి పని కోసం అందరం కలిసి పనిచేస్తే ఇటువంటి ఫలితాలు సాధించవచ్చని నిరూపించాం.. అందరికీ అభినందనలు అంటూ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.
సాగరతీరంలో యోగా చేయాలనుకున్న చోటుకు 3,03,654 మంది క్యూఆర్ కోడ్‌తో వచ్చారని వెల్లడించారు. యోగాతో ఉపయోగం ఉందని భావించడం వల్లే ప్రజల నుంచి ఇంత స్పందన లభించిందని అన్నారు. ఈ నెల21న ఒక్కరోజే ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల చోట్ల 10 కోట్ల మంది ప్రజలు యోగాలో భాగస్వాములయ్యారన్నారు. యోగా దినోత్సవ విజయవంతానికి మంత్రులు, అధికారులు బాగా పనిచేశారన్నారు. టెక్నాలజీని ఉపయోగించి కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిత్యం పర్యవేక్షించారు.
22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సామూహిక సూర్య నమస్కారాలు చేసి రికార్డు సాధించారని, వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. వంద పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలని లక్ష్యం పెట్టుకుని 101 చోట్ల నిర్వహించామన్నారు. సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా చేసి గిన్నిస్ రికార్డ్ సాధిస్తే నేడు ఒకేవేదికపై మూడు లక్షల మంది పైచిలుకుతో యోగా చేసి రికార్డును తిరగరాశామన్నారు. రాష్ట్రంలో 2.17 కోట్ల మంది ప్రజలు యోగాడేలో పాల్గొన్నారన్నారు. యోగాను ప్రమోట్ చేసేందుకు ఐదు లక్షల చొప్పున టీ షర్టులు, మ్యాట్లు కేంద్రం పంపించిందన్నారు. యోగాను ప్రోత్సహించేలా కార్యాచరణ చేపడతామన్నారు. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. యోగాంధ్ర పిలుపుతో అర్ధ రాత్రి లేచి అన్ని వయసులవారు వచ్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 26 జిల్లాల్లో 26 థీమ్ థీమ్ బెస్ట్ యోగా >>2

## ట్రాన్స్ ఉమన్‌కూ పూర్తి హక్కులు

### - హైకోర్టు

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పురుషుడి నుంచి మహిళగా మారిన ఓ ట్రాన్స్ ఉమన్‌కు సంతానోత్పత్తి సామర్థ్యం లేకున్నా స్త్రీకి ఉండే అన్ని హక్కులుంటాయని అత్యున్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది.ఆమెకు పిల్లలు పుట్టే అవకాశం లేదనే కారణంతో తనను మహిళగా పరిగణించడానికి వీల్లేదన్న వాదనను హైకోర్టు తిరస్కరించింది. ఇలాంటి వాదని తప్పని, చట్టపరంగా ఆమోదయోగ్యం కాదని తేల్చి చెప్పింది. ఎపి హైకోర్టు న్యాయవాదులు తెలిపిన సమాచారాన్నిఅనుసరించి ట్రాన్స్‌జెండర్స్ న్యాయ స్థానం పలు అంశాల్లో స్పష్టతను ఇచ్చింది. స్త్రీతత్వాన్ని సంతానోత్పత్తికి పరిమితం చేసే సంకుచిత భావన రాజ్యాంగ స్ఫూర్తిని తక్కువ చేసి చూడటమేనంది. లింగ బేధంతో సంబందం లేకుండా పౌరులకు హుందాతనంగా తగిన గుర్తింపుతో, సమానత్వంతో జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. ట్రాన్స్ జెండర్లకు లింగ గుర్తింపును స్వయంగా నిర్ణయించుకునే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని తెలిపింది. పిల్లల్ని కనే >>2



గిన్నిస్ బుక్ రికార్డు పత్రంతో నారా లోకేష్

## ప్రపంచ రికార్డులను బ్రేక్ చేసిన ఎపి

### ఇది ప్రజా సంఘటిత విజయం: గిన్నిస్ రికార్డుపై మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా డే సందర్భంగా ఎపికి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు రావడంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ప్రపంచ రికార్డులను ఆంధ్రప్రదేశ్ బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించిందని, బ్రాండ్ విశాఖ వేదికగా ఈఘనతను సాధించామని మంత్రి లోకేష్ అన్నారు. బ్రాండ్ విశాఖ వేదికగా ఈ సరికొత్త రికార్డు సాధించామని ఆయన దగ్గర నాలుగు లక్షల మంది ఒక క్రమ శిక్షణతో ఒక్కచోటనే యోగాడేలో పాల్గొన్నారన్నారు. గిరిజన >>2

## సుపరిపాలనలో తొలి అడుగు

### యేడాది పాలనపై నేడు కూటమి ప్రభుత్వ సమావేశం

**విజయవాడ, జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ప్రత్యేక సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం సాయంత్రం 4 గంటలకు రాజధాని అమరావతిలో ఈ కార్యక్రమం జరగనుంది. వెలగపూడి సచివాలయం వెనుక >>2



'సుపరిపాలనలో తొలి అడుగు' యేడాది పాలనపై జరుగనున్న సమావేశ ప్రాంగణంలో ఆదివారం ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు



## సింగయ్యను ఢీకొన్నది జగన్ వాహనమే!

### ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన పోలీసులు

- విడియో ద్వారా వెలుగులోకి వచ్చిన కొత్త కోణం
- పోలీసుల అదుపులో కారు డ్రైవరు
- కేసులో ఎ-2గా జగన్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ రెంటపాళ్ల పర్యటనలో గుంటూరులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగయ్య జగన్ వాహనం ఢీ కొట్టడం వల్లే చనిపోయినట్లు నల్లపాడు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఇప్పటివరకు సింగయ్యను జగన్ కాన్వాయ్‌తో పాటు ఉన్న వైఎస్సార్సీ నేత వాహనం ఢీ కొట్టినట్లు భావించి ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ వీడియో ద్వారా సింగయ్య మృతిలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొనడం వల్లనే సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈనెల 18వ తేదీన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు మార్గమధ్యలో గుంటూరు సమీపంలోని ఏటుకూరు వద్ద ప్రమాదం జరిగింది. ఇప్పటివరకు సింగయ్యను వైఎస్ జగన్ ర్యాలీలో పాల్గొన్న వేరే వాహనం ఢీకొందని పోలీసులు భావించి, ఆ దిశగా దర్యాప్తు చేశారు. అనూహ్యంగా బయటకొచ్చిన ఓ వీడియోలో ఆ రోజు ఏం జరిగిందో తెలిసింది.ఏటుకూరు వద్ద నేషనల్ హైవే నుంచి సర్వీసు రోడ్డులోకి మలుపు తిరిగే ప్రదేశంలో జగన్ వాహనం కింద సింగయ్య పడిపోయినట్టు కొందరు కార్యకర్తలు >>2

## 'కల్తీ నెయ్యి'లో బోలేబాబా డెయిరీ కీలకం

### మేనేజర్ చౌహాన్ కోసం సిట్ వేట

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదం తయారీలో ప్రధానమైన నెయ్యి కల్తీచేసి టిటిడికి పంపారనే కేసులో క్లైమాక్స్‌లో ఉత్తరాఖండ్ బోలేబాబాడెయిరీ యాజమాన్యం కీలకమని సిబిఐ సిట్ అధికారులు నిర్ధారించారు. 2022లోనే నెయ్యిసరఫరా టెండర్లలో పాల్గొన్న ఈ డెయిరీని టిటిడి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. అయితే ఆ తరువాత మాల్‌గంగ డెయిరీని బోలేబాబా తెరపైకి తీసుకువచ్చిందని, ఈ డెయిరీకి కమీషన్లు ఇచ్చి సుగంధ ఆయిల్స్, పామోలిన్‌తోబాటు మరికొన్ని రసాయనాలు కలిపి తయారుచేసిన కల్తీనెయ్యిని పరోక్షంగా బోలేబాబా డెయిరీనే టిటిడికి పంపిందని సిట్ తేల్చేసింది. టిటిడి తిరుమల ఆలయంతోబాటు రాష్ట్రంలోని మరికొన్ని ఆలయాలకు ఇదే నెయ్యి సరఫరా చేసినట్లు కూడా సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. దీనివెనుక ఉన్న పెద్దల పాత్ర కంటే ఆ డెయిరీకి చెందిన మేనేజర్ చౌహాన్‌ను పట్టుకుంటే తప్ప మరింత పూర్తి సమాచారం వెలుగులోకి వస్తుందని సిట్ వెల్లడించింది. చౌహాన్‌ను అరెస్ట్ చేస్తే కల్తీనెయ్యివెనుక పెద్దలెవరనేది స్పష్టం కానుంది. ఇప్పటికే కల్తీనెయ్యి సరఫరా కేసులో సుదీర్ఘవిచారణ >>2

23-6pg2exHMNWJQE.qxd:23-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1





ఆదివారం మదురైలో జరిగిన 'మురగ భక్తర్గళ్ మానాడు'లో స్వామీజీల ఆశీస్సులందుకొంటున్న డి.సిఎం పవన్



మురుగ భక్తర్గళ్ మానాడుకు విచ్చేసిన అశేష భక్తజనం

# సుపరిపాలనలో తొలి అడుగు

>> భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశాన్ని నిర్వహించనున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయిన జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమం నిర్వహించాలని భావించినా.. అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం దృష్ట్యా వాయిదా వేశారు. రేపటి సమావేశంలో ఏడాదిలో చేపట్టిన పాలనా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, అందించిన సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని సమీక్షించుకునేలా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. వచ్చే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలన్న అంశంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నారు. అమరావతిలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్ఓడీలు, సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు హాజరు అవుతారు.

**స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల పైనా దృష్టి**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుని రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక, పాలనా విధ్వంసాలను సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా నడిపిస్తోంది. స్వల్పకాలిక అభివృద్ధి ఆకాంక్షలతో పాటు వికసిత ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ లాంటి దీర్ఘకాలిక ప్రణాళికల్ని కూడా కూటమి ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకురావటం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పన తదితర అంశాల్లో వేగంగా అడుగులు వేస్తోంది. యేడాదిలో చేసిన సుపరిపాలనను సమీక్షించుకునేందుకూ, రాష్ట్ర భవిష్యత్ కోసం చేసిన ప్రణాళికల్ని వివరించేలా 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే పేరిట ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఇదే సమయంలో ఈ ఏడాది ఏం చెయ్యాలి...ఎలాంటి లక్ష్యం సాధించాలి అనే అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. గత ఏడాది ప్రోగ్రెస్ రిపోర్ట్ వివరిస్తూ... ఈ ఏడాది చేపట్టే కార్యక్రమాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల నుంచి వచ్చే అధికారులతో సమావేశం ముగిసిన తరువాత..అందరితో కలిసి సిఎం, మంత్రులు అక్కడే డిన్నర్ చేయనున్నారు.

**కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి**

ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. సమావేశంలో పాల్గొనే ప్రతినిధులు కూర్చునేందుకు ప్రధాన వేదికతో కూడిన రౌండ్ టేబుళ్లతో సభా ప్రాంగణం సిద్ధమైంది.దానిని ఆనుకుని సమావేశానికి వచ్చిన సియం, డిప్యూటీ సిఎం సహా ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు రాత్రి భోజనం చేసేందుకు మరో ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈకార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వెంట గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి భార్గవ్ తేజ్, రాష్ట్ర ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి అనంత శంకర్, గుంటూరు ఆర్డిఓ శ్రీనివాస రావు,ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు,సిఆర్‌డిఎ ఎస్ఇ ధనుంజయ్, గుంటూరు డిఎఫ్ఓ శ్రీనివాస రెడ్డి,ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇరాన్ ఉక్కిరిబిక్కిరి

>> స్థావరాలను ధ్వంసంచేసాయనే చెప్పాలి. జరుగుతున్న పరిణామాలను ముందే పసిగట్టిన ఇరాన్ మతపెద్ద అయతొల్లా ఖమైనీ తన నివాసాన్ని మార్చివేసి రహస్యస్థావరంలోకి వెళ్లిపోయారు. ఖమైనీని అంతంచేస్తామని ప్రకటించిన ఇజ్రాయెల్ హెచ్చరికలను పరిగణలోనికి తీసుకున్న ఇరాన్ ప్రభుత్వం ఖమైనీని రహస్యస్థావరం అంటే బంకర్‌లోకి తరలించింది. ఎలక్ట్రానిక్‌పరికరాలు వేటినీ కూడా వాడకుండా కేవలం ఒకరిద్దరు నమ్మకస్తులతోనే సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తనకంటూ ప్రాణహాని జరిగితే వారసులు ఉండాలన్న లక్ష్యంతోముగ్గురు సీనియర్ మతపెద్దలపేర్లను కూడా ఎంపికచేసారు. అలాగే వారసత్వ పాలనకు చెక్‌పెడుతూ వారిలో తన కుమారుడిపేరును చేర్చలేదు. ఇదిలా ఉంటే ఇరాన్‌లో ఉన్నకీలక అణుస్థావరాలన్నింటినీ ధ్వంసంచేసామని అమెరికా రక్షణరంగవ్యవస్థ పెంటగాన్‌ప్రకటించింది. ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్‌గా పేర్కొన్న పెంటగాన్ తమ ఆపరేషన్ తీవ్ర విఘాతం కలిగించిందని చెప్పింది. రక్షణమంత్రి పిట్ హెగ్‌సేత్ ఆపరేషన్‌వివరాలుప్రకటించారు. మొత్తం 14 బంకర్ బస్టర్ బాంబులు విడిచామని, అమెరికానుంచి బి2 బాంబర్లు పాల్గొన్నాయని, ఇరాన్‌ను దృష్టి మరల్చేందుకు కొన్ని తూర్పువైపు, మరికొన్ని పశ్చిమానికి ప్రయాణించాయి. 37 గంటలపాటు11వేల కిలోమీటర్లుప్రయాణించినతర్వాత ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించి 30 వేల పౌండ్ల బరువున్న 14 బాంబులు విడిచామని ప్రకటించారు. నతాంజ్, ఇస్ఫహాన్ ఫోర్డో అణుస్థావరాలు పూర్తిగా ధ్వంసంచేసినట్లు ప్రకటించుకున్నారు. ఏడు బి2 బాంబర్లు సహా మొత్తం 125 యుద్ధవిమానాలు, ఇంధనవిమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు పీట్‌హెగ్‌సేత్ వెల్లడించారు. ఫోర్డో,నతాంజ్‌లపై సాయంత్రం 6.40 గంటలకు ఏడు గంటలకల్లా ఇరాన్ గగనతలంనుంచి బయటకు వచ్చేసామన్నారు. ఇరాన్‌కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2.10 గంటలకు దాడులు జరిగినట్లు తెలిపారు. అమెరికాలోని మిస్సోరి స్థావరంనుంచి ఈ ఆపరేషన్ షురూచేసారు. మూడు స్థావరాలతోపాటు మరికొన్ని కీలక కూడళ్లపై తోమ్‌హాక్ క్షిపణులు ప్రయోగించారు. వాస్తవానికి రెండురోజుల ముందే అమెరికా బి2 బాంబర్లను పసిఫిక్ ద్వీపం గ్వామ్‌కు తరలించింది. ఈ బాంబర్లే ఫోర్డోవంటి లోతైన అణుస్థావరాలను ఛేదించాయి.

**హార్మూజ్ జలసంధి మూసివేత**

ప్రపంచ దేశాల చమురు ఎగుమతులకు కీలకంగా నిలిచిన హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్‌ప్రకటించడంతో ఇపుడు చమురు జలరవాణాకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతాయి. ఇరాన్‌నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తుదినిర్ణయం ప్రకటించేందుకు నిర్ణయించింది. ఇప్పటికే పార్లమెంటు ఆమోదం తెలిపింది. ప్రపంచంలోని రోజువారి చమురు అవసరాల్లో 20శాతం ఈ జలసంధినుంచే వెళతాయి. ఒమన్‌లోని ముసాండం ద్వీపకల్పం, ఇరాన్‌మధ్య ఉన్న ఈ జలసంధిద్వారానే భారత్‌తోపాటు ఇతర దేశాలకు దిగుమతులు, అమెరికా ఇతర అగ్రదేశాల చమురు ఎగుమతులు వంటివిజరుగుతున్నాయి. అమెరికా దాడుల అనంతరం ఇరాన్ ఇక ఉపేక్షించేదిలేదంటూ చమురు రవాణాపైయుద్ధం ప్రకటించింది. హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో ఒక్క భారత్‌కే కాకుండా ఈ జలసంధిద్వారా చమురు దిగుమతిచేసుకుంటునన ప్రపంచ దేశాలకు విఘాతం కలుగుతోంది. కరెన్సీ విలువలు పడిపోవడంతోపాటు ద్రవ్యోల్బణం పెరిగి చమురుధరలకు రెక్కలు వస్తాయి. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వదేశంగా ఉన్న అమెరికా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని, తమ గగనతలంలోకి అక్రమంగా ప్రవేశించి ఇరాన్‌పై దాడులుచేపట్టిందని ఇరాక్ ఐక్యరాజ్యసమితి సెక్రటరీజనరల్‌కు ఫిర్యాదులుచేసింది. ఇలాంటి నేరపూరిత దేశాలపట్ల ఇతర దేశాలు అప్రమత్తంగా ఉండాలని, ఈదాడులకు ప్రతీకార దాడులు తప్పకుండా ఉంటాయని, ఆగాయం అమెరికాకు జీవితాంతం గుర్తుండిపోతుందని ఇరాన్ విదేశాంగమంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరోపించారు. ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వం, ప్రజల సంరక్షణకు అన్ని చర్యలుచేపడుతుందని అబ్బాస్‌వెల్లడించారు. అలాగేపశ్చిమాసియాలోని అమెరికన్లను అగ్రరాజ్యం స్థావరాలు లక్ష్యంగా దాడులుచేస్తామని వెల్లడించింది. **ఖమెనీకి భద్రతపెంపు...** ఇజ్రాయెల్, అమెరికా దేశాలనుంచి పొంచి ఉన్న ముప్పుకారణంగా ఇరాన్ అధినేత అయతొల్లా ఖమైనీ భద్రతను మరింతపెంచేసారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సైతం గుర్తుపట్టని రహస్య స్థావరంలో ఖమైనీని ఉంచారు. ఖమెనీ భద్రత పరంగా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని నిర్ణయించిన ఇరాన్ ఎలాంటిసిగ్నళ్లకు అవకాశం లేకుండా కమ్యూనికేషన్ వ్యవస్థలను ఈ బంకర్‌కు పూర్తిగా నిలిపివేసింది. కేవలం ముగ్గురు అత్యంత కీలకమైన ఉన్నతాధికారులు, ఖమైనీ సన్నిహితులు మాత్రమే ఖమెనీతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ కార్యాచరణలు అమలుచేస్తున్నారు. అలాగే ఈ రెండుదేశాలనుంచి తనకు ప్రాణహాని ఉన్నందున ఖమెనీ కూడా తన వారసులను ప్రకటించేసారు. తనకుమారుడు మొజ్తబా పేరును మాత్రం చేర్చలేదు. కేవలం అత్యంత సీనియర్ పెద్దలు అలీరెజా అరాఫీ, అలీ అస్గర్ హెజాజీ, హాషీం హుస్సేని బుషారీల పేర్లను ఎంపికచేసి వీరిలో వరో ఒకరు సుప్రీం బాధ్యతలుచేపడతారన్న సంకేతాలు ఇచ్చారు.

**యూటర్న్ తీసుకుంటున్న మిత్రదేశాలు..!**

కాగా ఇరాన్‌పై జరుగుతున్న దాడులను ప్రతిఘటించి ఆదేశానికి వెన్నుదన్నుగా నిలిచే మిత్రులందరూ యూటర్న్ తీసుకుంటున్నారు. నిన్నమొన్నటివరకూ అమెరికా యుద్ధనౌకలను పేల్చివేస్తామని ప్రకటించిన యెమెన్‌లోని హౌతీ దళాలు ఇపుడు మౌనం వహించాయి. అలాగే గాజా పాలస్తీనా హమాస్, ఈజిప్టులోని హెజ్‌బొల్లాలనుంచి కూడా ఎలాంటి స్పష్టమైన ప్రకటనలు రాకపోవడంతో ఇపుడు అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ప్రతిఘటించేందుకు ఇరాన్ ఏకాకిగా మారింది. అయినప్పటికీ ఇజ్రాయెల్‌లోని కీలక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించి ధ్వంసంచేసింది. మొత్తం 27కిపైగా క్షిపణులను ఇజ్రాయెల్‌లోని హైఫా, టెల్ అవీవ్‌నగరాలపై ప్రయోగించడంతో ఇజ్రాయెల్‌కూడా ఇపుడు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంచేసుకుంటున్నది.

# క్రిమినల్ కేసు

>> వ్యాఖ్యలకు రాజధాని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారు సంకరజాతి వారని సజ్జల చేసిన వ్యాఖ్యలపై శిరీష ఫిర్యాదుచేశారు. ఈ వ్యవహారంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టుని సజ్జల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. అయితే సజ్జలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు వీలులేదని హైకోర్ట్‌లో శిరీష తరపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ ఇంప్లీడ్ పిటీ షన్ వేశారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం సజ్జలపై క్రిమినల్ కేసు రిజిస్టర్ కావడంతో పోలీసులచర్యలపై సర్వత్రా ఉత్కంఠ ఏర్పడింది.

# బ్రేక్ చేసిన ఎపి

>> విద్యార్థులు విన్యాసాల్లో అద్భుతాలు చేసారన్నారు. ప్రపంచ రికార్డుల నమోదు గర్వకారణంగా ఉందన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇక యోగాను పాఠ్యంశాల్లో తీసుకుని వస్తామన్నారు. విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహిస్తామన్నారు.

# ఏకం చేసిన యోగా

>> అందరి క్షేమం కాంక్షిస్తుందన్న ప్రధాని, యోగాపై దేశంలోని అనేక వైద్యసంస్థలు పరిశోధన చేస్తున్నాయని తెలిపారు. యోగాను అనేక చికిత్సా విధానాల్లో భాగం చేస్తున్నాయని, గుండె, నరాల సమస్యలకు యోగా పరిష్కారంగా మారుతోందని చెప్పారు. మానసిక ఆరోగ్యానికి కూడా యోగా సహాయపడుతుందన్న ప్రధాని, అంతర్జాతీయ చికిత్సా కేంద్రంగా భారత్ మారుతోందన్నారు.

# హార్మూజ్ జలసంధి

>> దేశాల మద్దతు కూడగట్టేందుకే ఇరాన్ ఈనిర్ణయం తీసుకుంది. రోజువారి చమురు అవసరాల్లో 20శాతం ఈ జలసంధిద్వారానే రవాణా అవుతుంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం ఇరాన్‌మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇదే. దీనితో ఒకచోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లుమాత్రమే ఉంటుంది. ఈ మార్గంనుంచి నిత్యం రెండు కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. సౌదీ, ఇరాన్, యుఎఇ, కువైట్, ఇరాక్‌లనుంచి ఎగుమతి అవుతుంది. హార్మూజ్ జలసంధి మూసివేత నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్యంపై పడుతుంది. ముఖ్యంగా భారత్ చమురు అవసరాల్లో 90శాతం ముడిచమురు విదేశాలనుంచే దిగుమతిచేసుకుంటున్నది. ఈమొత్తంలో 40శాతం హార్మోజ్ ద్వారానే వస్తుంది. ప్రభుత్వం తన 74 రోజుల చమురునిల్వలను తగ్గించుకోవాల్సి వస్తోంది. ఇరాన్ నిర్ణయం ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువపైనా ప్రభావం పడుతుంది. ఇప్పటికే బ్యారెల్ ముడిచమురు 90 డాలర్లవద్ద ఉంది. సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ దేశాల నుంచి అత్యధికమొత్తంలో భారత్‌ముడిచమురు దిగుమతిచేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ చమురునౌకలు ఒమన్ ఇరాన్ సముద్ర మార్గంలో ఉన్న హార్మూజ్ జలసంధిలోప్రయాణిస్తాయి. భారత్‌కు ముడిచమురు 15లక్షల బ్యారెళ్లు ఉంటుంది. ఈరవాణా ఆగితే రోజుకు 10 నుంచి 12కోట్లలీటర్ల పెట్రోలు ఉత్పత్తి నిలిచిపోతుంది. అలాగే ద్రవరూప గ్యాస్ రవాణాలోను 20శాతం ఈ జలసంధి మీదుగానే వెళతాయి. ఇపుడు అమెరికా, ఇజ్రాయెల్ బాంబుల దాడులవల్ల ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచదేశాలపై చమురు డిమాండ్ మరింతపెరగడం ఆపై ధరలు కూడా చుక్కలనంటేపరిస్థితులు ఉన్నాయి.

# జగన్ వాహనమే!

>> గమనించి ఆపాలని డ్రైవర్‌కు కార్యకర్తలు సైగ చేసినట్టు ఆ వీడియోలో ఉంది. సీసీ కెమెరాలు, వీడియో ఫుటేజీలు, డ్రోన్ వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద సింగయ్య పడి ప్రాణాలు కోల్పోయినట్టు నిర్ధరించారు. ఘటన సమయంలో అక్కడున్నది ప్రత్తిపాడు మండలం చినకొండ్రుపాడుకు చెందిన వైఎస్సార్సీ కార్యకర్తలుగా గుర్తించి వారిని పిలిచి ఆ రోజు ఏం జరిగిందన్న విషయమై విచారించారు. చనిపోయింది సింగయ్యేనా అని వారిని అడిగి నిర్ధరించుకుని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సింగయ్య మృతిచెందిన రోజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ర్యాలీలో ఉన్న వాహనం ఢీకొందని చెప్పి దాని నంబరు సైతం ప్రస్తావించారు. అప్పటికి పూర్తిస్థాయిలో స్పష్టత లేకపోవడంతో ఎఫ్ఐఆర్‌లో మాత్రం గుర్తు తెలియని వాహనం ఢీకొందని పేర్కొంటూ కేసు నమోదుచేశారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో జగన్ కారు డ్రైవర్‌ను నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి వివరాలు రాబడుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం కింద వ్యక్తి పడినట్లు గుర్తించారా? ఆ సమాచారాన్ని వైఎస్ జగన్‌కు తెలియజేశారా? ఘటన జరిగిన వెంటనే వాహనం ఆపకుండా ఎందుకు వెళ్లిపోయారు? తదితర విషయాలపై జగన్ కారు డ్రైవర్ నుంచి సమాచారాన్ని పోలీసులు తెలుసుకుంటున్నారు. మరోవైపు జగన్ పర్యటనకు సంబంధించి వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆయన పర్యటనను ఎవరెవరు వీడియోలు తీశారనే దానిపై ఆరా తీస్తున్నారు. వారి నుంచి ఫుటేజీని సేకరిస్తున్నారు. తాజా సమాచారాన్ని అనుసరించి ఈ కేసులో ఎ1గా కారు డ్రైవర్ రమణారెడ్డిని, ఎ2గా వైఎస్ జగన్‌ను, ఎ3గా కారు యజమానిని చేర్చాలని పోలీసులు నిర్ణయించారు. యాక్సిడెంట్‌లో సింగయ్య చనిపోయిన రోజు ఐపిసిలోని 304ఏ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కెమెరా విజువల్స్‌లో అది జగన్ ప్రయాణిస్తున్న కారు అని తేలడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఆర్‌లో అదనంగా 304 పార్ట్ 2 సెక్షన్ వర్తించే అవకాశం ఉంది. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసే అవకాశం కూడా ఉంది. ఎఫ్ఐఆర్‌లో సెక్షన్స్ మార్చి కోర్ట్ మెమో పంపాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులు అందరూ భేటి అయ్యారు. ఈ సంఘటన జరిగిన సమయంలో ఉన్న వ్యక్తుల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. అప్పుడు బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందిని కూడా ఉన్నతాధికారులు పిలిపిస్తున్నారు.

# యోగాతో మహాద్భుతం సాధించాం

>> కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారన్నారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్ల మంది యోగా చేశారని తెలిపారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని, నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారన్నారు. తన పిలుపుతో వృద్ధులు కూడా వచ్చి ఆసనాలు వేశారని సిఎం తెలిపారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సిఎం అభినందనలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామన్నారు. యోగా వల్ల కుటుంబానికి, రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలని అన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామన్నారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని ప్రశంసలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, సంస్కరణలు రాకుండా ఉంటే కొత్త ఆలోచనలు వచ్చేవి కావని ముఖ్యమంత్రి అన్నారు. 1995లో సాంకేతిక విప్లవం వచ్చిందన్నారు. ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని భారతీయులు ఎదిగారని అన్నారు. రాజకీయ నేతగా అప్పుడు, ఇప్పుడూ సాంకేతిక పరిజ్ఞాన్ని ప్రోత్సహిస్తున్నాను. టెక్నాలజీని అర్థం చేసుకోవడంలో ప్రధాని మోడీని మించినవారు లేరు. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ అంటే చాలామందికి అర్థం కావడం లేదు. ప్రపంచ దేశాల్లో ఉన్న భారత సంతతి వారే తలసరి ఆదాయంలో ఆయా దేశాల వారికంటే ముందున్నారు. మంచి విజ్ఞానం, ఆలోచనలు ఉన్న అధికారులు సాంకేతికతను కూడా అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు సాధించొచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్గానిక్ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ప్రజలు ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు అని ముఖ్యమంత్రి వివరించారు. 22,122 మంది 108 నిమిషాల పాటు సామూహికంగా సూర్య నమస్కారం చేసి గిన్నీస్ రికార్డు సాధించిన గిరిజన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తు న్నానని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26జిల్లాల్లో 26 థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు చేపట్టాం. 100 పర్యాటక ప్రాంతాల్లో యోగా చేయాలనుకుంటే 101 చోట్ల నిర్వహించాం. సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా చేసి గిన్నీస్ రికార్డ్ సాధిస్తే...నేడు 3లక్షలమంది పైచిలుకుమందితో యోగాడే నిర్వహించాం. రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా సాధన చేశారు. మొత్తంగా 2.17 కోట్ల మంది పాల్గొన్నారు. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు తయారయ్యారు. కేంద్రంకూడా ప్రమోట్‌చేసేందుకు 5లక్షల టీషర్టులు, మ్యాట్లు 5 లక్షలు రాష్ట్రానికిపంపించింది. మంచి కార్యక్రమాన్ని 30రోజుల పాటు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినందుకు మీడియా ప్రతినిధులను అభినందిస్తున్నాను. యోగాడే స్ఫూర్తిగా విశాఖపట్నం డిక్లరేషన్ తీసుకొస్తాం. యోగా ఒక గేమ్ ఛేంజర్ అవుతుంది. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఈ ఏడాది ఆరోగ్య శాఖకు రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.5 వేలకోట్లకుపైగా ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవకు ఖర్చుచేస్తున్నాం అని సిఎం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి రా.10.10
కృత్తిక మ.3.16
వర్జ్యం తె.5.42-7.09
దు.మ.12.37-1.29, 2) మ.3.14-4.16
శుభసమయం : ఉ.5.30-6.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. విలువైన వస్తు - ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. పనులు పూర్తి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చర్చలలో పాల్గొంటారు.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలిగిస్తుంది. ధనలాభం.

**కన్య :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**తుల :** ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** రుణాలు తీరి ఊరటచెందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**కుంభం:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. విందు, వినోదాలు.

**మీనం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ట్రాన్స్ ఉమన్‌కూ పూర్తి హక్కులు

>> సామర్థ్యం లేదన్న కారణంతో ట్రాన్స్‌ఉమన్ స్త్రీ హోదా నిరాకరించడం 498 (ఏ) కింద కేసు పెట్టే హక్కు లేదనడం ఆమె పట్ల వివక్ష చూపడేమనంది. 498(ఏ) కింద ట్రాన్స్‌ఉమన్‌కు ఆమె భర్త అత్తమామలు, బంధువులపై పోలీసులకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని పేర్కొంది. అయితే ప్రస్తుత కేసులో ట్రాన్స్‌ఉమన్‌ను ఆమె భర్త అత్తమామలు వేధించినట్లు కట్నం కోసం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేనందున ట్రాన్స్‌ఉమన్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులు కొట్టేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఇటీవల కీలక మార్పు ఇచ్చారు. ఒంగోలుకు చెందిన షబానా ట్రాన్స్‌ఉమన్ చెన్నైకి చెందిన విశ్వనాథన్ కృష్ణమూర్తి షబానా ప్రేమించుకున్నారు. హైదరాబాద్ ఆర్య సమాజ్‌లో 2019 జనవరి 21న వివాహం చేసుకున్నారు. అదే ఏడాది మార్చి 11 వరకు ఒంగోలులో నివాసం ఉన్నారు. ఆ తర్వాత కృష్ణమూర్తి చెన్నైలోని తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో షబానా చెన్నైలోని కృష్ణమూర్తి ఇంటికెళ్లి ఆరా తీశారు. అక్కడ భర్త అత్తమామలు తనను చంపేస్తామని బెదిరించారని ఒంగోలు మహిళ పోలీసుస్టేషన్లో షబానా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి ఒంగోలు కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. తమపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ కృష్ణమూర్తి, అతని తల్లిదండ్రులు 2022 లో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరపు న్యాయవాది తాండవ యోగేష్ వాదనలు వినిపిస్తూ ట్రాన్స్‌జెండర్‌కు సంతానోత్పత్తి సామర్థ్యం ఉండదని, ట్రాన్స్‌ఉమన్‌ను మహిళగా పరిగణించడానికి వీల్లేదని, ఈ నేపథ్యంలో షబానాకు భర్త అత్తమామలపై 498(ఏ) కింద కేసు పెట్టే అర్హత లేదన్నారు. వేధింపులకు గురిచేశారనేందుకు ఆధారాలు కూడా లేదన్నారు. పోలీసుల తరపున ఏపీపీ ప్రియాంక లక్ష్మీ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పుట్టుక సమయంలో ఉన్న లింగ నిర్ధారణే, ఆ వ్యక్తి లింగ గుర్తింపుగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులను రక్షించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను గుర్తుచేశారు. లింగ గుర్తింపు కోసం ట్రాన్స్‌జెండర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారని పుట్టినప్పుడు పేర్కొన్న లింగాన్నే తప్పనిసరిగా అనుసించాల్సిన అవసరం లేకుండా ఆదేశాలివ్వాలని కోరారన్నారు. సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించి రాజ్యాంగం కల్పించిన హక్కులు కేవలం పురుషులు, స్త్రీలకే పరిమితం కాదని, ట్రాన్స్‌జెండర్లకు వర్తిస్తాయని తెలిపిందన్నారు. ఈ తీర్పునకు అనుగుణంగా 2019లో ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని వివాహం తర్వాత భిన్న లింగసంపర్క సంబంధం ఉన్న ట్రాన్స్‌ఉమన్/ట్రాన్స్‌జెండర్‌కు 498(ఏ) కింద కేసు పెట్టే హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.

# గోదావరి వివాదాలపై కొత్త ట్రిబ్యునల్!

>> లతో చర్చించారు. మహారాష్ట్ర ,తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో గోదావరి నది పరివాహక ప్రాంతం ఉంది. గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా కొత్త ప్రాజెక్టలకు సంబంధిత రాష్ట్రాలు ప్రణాళికలు వేసుకుంటున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వినియోగంపై వివాదాలు వస్తున్నాయి. తాజాగా గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టలకు ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ విషయంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. మరోవైపు గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ప్రాజెక్టలకు చత్తీస్‌ఘడ్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రాల మధ్య వివాదాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతుండటం, ఫిర్యాదులు కూడా పెద్ద ఎత్తున వస్తోండటంతో ఏం చేయాలనే దానిపై కేంద్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా చూస్తామని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ దిశలో గోదావరి నదీ జలాల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని కేంద్ర జల మంత్రిత్వ శాఖ భావిస్తోంది. గతంలో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వివాదాన్ని పరిష్కరించి అవార్డ్ ఇచ్చిన బచావత్ నేతృత్వంలోనే గోదావరి నదీ జలాల వివాద ట్రిబ్యునల్ ఏర్పాటైంది. 1980లో అవార్డ్ ప్రకటించిన అనంతరం గోదావరి నదీ జలాల విదాద ట్రిబ్యునల్ మనుగడలో లేకుండా పోయింది.

# ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, జూన్ 22:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న దాడులతో పశ్చిమాసియాలో వాతావరణం వేడెక్కింది. టెహ్రాన్‌పై అమెరికా దాడులతో అది మరింత ముదిరింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా దాడులు నిర్వహించడంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిణామాలపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శత్రుత్వాన్ని తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. దౌత్య మార్గంలో సమస్యను పరిష్కరించుకోవాలనిసూచించారు. కాగా.. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో సహకారంపై రెండు వారాల్లో చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటానని చెప్పిన ట్రంప్.. టెహ్రాన్‌పై రెండు రోజుల్లో దాడులు నిర్వహించారు.

# బోలేబాబా డెయిరీ కీలకం

>> చేపట్టిన సిట్ అధికారులు పాత్రధారులెవరనేది దాదాపుగా తేల్చేసింది. వారందరినీ అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించింది. ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలు కీలకంగా ఉన్నారు. కోల్‌కత్తాలో నూనెల పరిశ్రమ నడుపుకుంటున్న పారిశ్రామికవేత్త జ్యోతిష్యను సిట్ విచారణ చేసి కొన్ని ఆదారాలు సేకరించింది. టిటిడి మాజీ ఛైర్మన్ అప్పన్నను కూడా సిట్ బృందం అదుపులోకి తీసుకుని అవసరమైన సమాచారం మొత్తం సేకరించిన విషయం తెలుస్తోంది. తిరుపతి అలిపిరిలోని తాత్కాలిక సిట్ కార్యాలయం వేదికగా గత ఏమినిమది నెలల దర్యాప్తులో 15మంది వరకు ముఖ్యులైన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్‌లు, అధికారులు, సిబ్బంది అయిన నిందితులను అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో బోలేబాబాడెయిరీ జిఎం హరివమోన్‌రాణా మాస్టర్‌మైండ్ ఉందని, అతను బయటకు వెళ్తే సాక్ష్యాధారాలు మాయం చేస్తాడని ,సాక్షులను ప్రభావితంచేసే అవకాశం ఉందనేది ఎపిపి వాదనలు వినిపించారు. దీంతో ఎసిబి కోర్టులో దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. కల్తీ నెయ్యిలో అంతా బోలేబాబా డెయిరీ లీలలేనని ఓనిర్ధారణకు వచ్చేసిన సిట్ బృందం పెద్దలెవరనేది తేల్చేపనిలో ఉన్నారు. 2024 జులైలో వెలుగుచూసిన తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా బాగోతంలో ఇప్పటికే సంచలన విషయాలు వెలుగుచూశాయి. దీనిపై తొలుత రాష్ట్రసిట్ ఏర్పాటైనా, కొందరు పెద్దలు రాద్ధాంతం చేసి కేసును ఆపేందుకు ప్రయత్నాలు సాగించారు. దీంతో ఏకంగా సుప్రీంకోర్టు సిబిఐ,రాష్ట్రపోలీసు ఉన్నతాధికారులతో ఒక సిట్‌ను గత ఏడాది నవంబర్‌లో ఏర్పాటుచేసింది. ఆ దర్యాప్తులోని సిబిఐ అధికారులు చేపట్టిన లోతైన సమగ్ర దర్యాప్తులో కల్తీనెయ్యి టిటిడికే పరిమితం కాలేదని, రాష్ట్రంలోని అన్ని ప్రధానమైన ఆలయాలు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, ద్వారకా తిరుమల ఆలయాలకు ఇదే కల్తీనెయ్యి సరఫరా అయ్యిందనేది విస్మయానికి గురిచేసింది. ఈ కేసులో దర్యాప్తుచేపట్టిన సిబిఐ సిట్ అధికారులకు బోలేబాబాడెయిరీ లీలలు తెలిశాయి. కల్తీనెయ్యిని సరఫరాచేశారనేది అధికారులు నిర్ధారించేశారు. మరీ ఇప్పుడు బోలేబాబా డెయిరీ ఛౌహాన్ కోసం వేటాడుతున్నారు. ఆయన పట్టుబడితే మరిన్ని సాక్ష్యాధారాలు సిట్ చేతికి అందినట్లేనని, ఈ కల్తీ పాపంలో కీలక సూత్రధారుల పేర్లు వెలుగుచూసి కల్తీ కేసు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నదనేది సమాచారం.

23-6Pg3exHMNWJQEKCR.qxd/p:23-6Pg3exHMNWJQEKCR.qxd 1/1/02 7:13 AM Page 1



## తిరుమల సమాచారం



## తెలుగుప్రజలకు శ్రీవారి ఆశీస్సులుండాలి

**తిరుమల, జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్‌తిలహారి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి అభినాదకుమార్‌షాలి, డిఆర్‌డిఒ ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి.కామత్, తెలంగాణ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ దంపతులు ఆదివారం ఉదయం వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవుడ్ని దర్శించుకుంటే అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయఅధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.





## వెంకన్న దర్శనానికి 24గంటలు

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసిన తరువాత విద్యాసంస్థలు తెరచుకున్న పదిరోజులకు వారాంతం ,రెండు రోజులు సెలవులు రావడంతో తిరుమల జనసంద్రంగా మారింది. ఆదివారం ఉదయానికి వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి ఏవిఎస్ఒ రాజశేఖర్ ఆలయంలో భక్తుల లైన్లు త్వరగా కదిలేలా చూస్తున్నారు. గత పదిరోజులుగా తిరుమల భక్తజనసంద్రంగానే కొనసాగు తోంది. ఆదివారం ఉదయానికి స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. ప్రత్యేక ప్రవేశ దర్శ



నాలుగుకిలోమీటర్లు శిలాతోరణం వరకు వెలుపల క్యూలైన్లు బారులుతీరాయి. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు భారీగా చేరుకోవడంతో తిరుమలలో రద్దీ విపరీతంగా ఉంది. టిటిడి అధికారులు కూడా అందుకు తగ్గట్లు ఏర్పాట్లుచేసి వీలైనంత త్వరగా దర్శనం చేయించేందుకు చూస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ నానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, టీ,కాఫీ ,మజ్జిగ,పాలు పంపిణీ చేస్తున్నారు. వెలుపల క్యూలైన్లలోని భక్తులకోసం పారిశుద్యసిబ్బంది 24గంటలూ మూడుషిఫ్టుల్లో సేవలందిస్తున్నారు.

## తిరుపతిలోని శివాలయంలో వడ్రంగి తేనెటీగ

### శేషాచలంలో 93 జీవాలున్నట్లు శాస్త్రవేత్తల పరిశోధన

### 94వదిగా వడ్రంగి తేనెటీగ

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవవైవిధ్యానికి నిలయంగా మారిన శేషాచలంఅడవుల్లో అరుదైన వడ్రంగి తేనెటీగ ప్రత్యక్షమైంది. ఈ తేనెటీగ ఆదివారం ఉదయం తిరుపతినగరంలోని మంచినీళ్ళగుంట సమీపంలో ఉన్న శివాలయంలో కనిపించింది. ఈ విషయాన్ని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ పి. హరికృష్ణ తెలిపారు. సహజంగా వడ్రంగి తేనెటీగ ఉత్తర అమెరికాలో సంచరించేదని, తూర్పుకనుమల్లో ఉందని ఇప్పుడు తిరుపతి పరిసరాల్లో కనిపించిందని గతంలోనే రెండు సార్లు జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇంకా 93 రకాల జీవాలున్నాయని, తాజాగా కనుగొన్న వడ్రంగి తేనెటీగ 94వదని జీవశాస్త్ర నిపుణులు తేల్చారు. ఈ వడ్రంగి తేనెటీగ మగవ్యాలీ కార్పెంటర్ బీ ,ట్రాఫికల్ కార్పెంటర్ బీ జాతికి చెందిందని, చూడగానే ఆకట్టుకునే విధంగా కనిపిస్తుంది.



ఆదివారం ఉదయం శివాలయంలో నేలపై మెల్లగా ప్రాకుతూ రావడం గమనించారు. ఈ తేనెటీగల జీవనం చెక్కలో గూళ్ళు చేసుకుంటాయని, ఇది సాధారణంగా చెక్కను కొరికి రంధ్రాలు చేస్తాయి. అయితే చెక్కను తినవని, ఆడవడ్రంగి తేనెటీగలు మాత్రమే కుట్టగలవన్నారు. ఒకే ద్వారం కలిగిన వృత్తాకర రంధ్రం చేస్తాయి. ఆ రంధ్రంలోపల సొరంగాలు గా విభజించుకుంటాయి. అయితే ఇవి తేనెను ఉత్పత్తిచేయవు. పువ్వులనుండి మకరంధం, పుప్పొడిని సేకరిస్తాయి. వాటి లార్వా కోసం అవి చెక్కబొరియల్లో నిల్వచేసిన బీబ్రెడ్‌ను మాత్రమే తింటాయి.

## కర్నూలు నుండి వచ్చిన చిరుత ఎస్వీజూలో మృతి



**తిరుపతి,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా ఆదోని సమీపంలోని కొసిగి ప్రాంతంలో పట్టుబడిన చిరుతపులిని సంరక్షణకు తిరుపతి ఎస్వీజూకు తరలించగా, అది అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినట్లు ఎస్వీ జూ అధికారులు తెలిపారు. ఈనెల 15వతేదీ సుమారు ఆరేడు సంవత్సరాల వయస్సుగల ఒక మగచిరుతపులిని అక్కడి అటవీశాఖ సిబ్బంది రక్షించి మరుసటి రోజు 16వతేదీ తిరుపతి ఎస్వీజూకు తరలించారు. ఇక్కడకు తీసుకువచ్చిన చిరుతపులిని జూలో తిరుపతి ఎస్వీవైద్యవిశ్వవిద్యాలయం మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రాజేశ్ నేతృత్వంలోని ఆరోగ్యకమిటీ రేడియోగ్రఫీ, అల్ట్రాసోనోగ్రఫీ, శారీరక రసాయన పరీక్షలు నిర్వహించారు. తదనంతరం తగిన వైద్యం సూచించారు. ఆ రోజునుండి ఆ చిరుత ఆహారం తీసుకోకుండా కేవలం ద్రవపదార్థాలపై ఆధారపడింది. ఐదురోజులుపాటు దాన్ని ఆరోగ్యం సంరక్షించినా చివరకు శనివారంరాత్రి అదీ జూలో మరణించింది. ఆదివారం ఉదయం మగచిరుతకు ఎస్వీవైద్యకళాశాల పాథాలజీ విభాగం ప్రొఫెసర్ ఆధ్వర్యంలో శవపరీక్షలు చేశారు. చిరుతపులి వేటాడి సంహరించి తిన్న ఆహారం అన్నవాహికలో అడ్డుపడింది. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ కారణంగామరణించిందని వైద్యులు నిర్ధారించారు. ఎస్వీ జంతుప్రదర్శనశాలలోనే ఖననం చేశారు.

## కల్‌రోడ్‌పల్లి వద్ద కారు దగ్ధం: దంపతులు దుర్మరణం

### ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు

**చంద్రగిరి, జూన్ 22 ప్రభాతవార్త:** కల్‌రోడ్ పల్లి వద్ద జాతీయ రహదారిపై కల్వర్టును ఢీకొట్టిన కారు మంటల్లో చిక్కుకుని దగ్ధమైన విచాకర దుర్ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, కుప్పిగాని పల్లికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఎ.సిద్దయ్య (43) తన పుట్టిన రోజును పురస్కరించుకుని భార్య జ్యోతి (38), తమ కుమార్తె గాయత్రి, కుమారుడు గిరితో కలసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. పూతలపట్టు-నాయు



డుపేట జాతీయ రహదారి కల్‌రోడ్ పల్లి పంచాయతీ, గెడ్డక్రింద పల్లి వద్ద కారు కల్వర్టును వేగంగా ఢీ కొట్టుకుని పొగలు చిమ్మడంతో వాహనచోదకులు, దంపతులను, పిల్లలను కారు నుండి బయటకు దించారు. ఈ క్రమంలో కారులో మంటలు వ్యాపించడంతో కారు పూర్తిగా మంటల్లో చిక్కుకుని కాలిపోయింది. ప్రమాదానికి గురైన సిద్దయ్య, జ్యోతి విలవిలలాడుతూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎస్ఐ అనిత హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. తీవ్రగాయాలపాలైన గాయత్రి, గిరిని అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## యోగాంధ్ర విజయవంతంపై మంత్రి దుర్గేష్ హర్షం

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రజల సహకారంతో విజయవంతం కావడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. యోగాంధ్ర 2025 (యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్) పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మే 21 నుండి జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం వరకు నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. భారీ ఎత్తున ప్రజల నుండి స్పందన రావడం, విశాఖలోని ఆర్ కే బీచ్ నుండి భోగాపురం వరకు దాదాపు 3 లక్షలకు పైగా ప్రజలు ఒకే వేదికపై యోగా అభ్యసనం చేయడం అసాధారణమైన విషయమన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగించే యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నదే తన ఆకాంక్ష అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. యోగా మన వారసత్వ సంపద అని గుర్తుచేశారు. ప్రపంచానికి మన దేశం అందించిన గొప్ప వరం యోగా అని కీర్తించారు. ప్రస్తుత జీవనశైలికి, సమస్యలకు యోగాచక్కని పరిష్కార మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడింప జేసిందన్నారు. ఇదొక చారిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, సహచర మంత్రులు, అధికార యంత్రాంగం, ప్రజలతో కలిసి యోగా వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగయ్య మృతి దృశ్యాలు భయానకం: షర్మిల

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకమని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఒళ్ళు గగుర్పొడిచేలా ఈ ఘటన ఉందన్నారు. ఆదివారం పీసీసీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఘటనకు జగన్ బాధ్యత వహించాలన్నారు. కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? 100 మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి జగన్ గారు చేతులూపడం ఏంటి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారు ? బెట్టింగ్ లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహ ఆవిష్కరణకు ఇద్దరిని బలి ఇస్తారా ? ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం ? మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా? ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా ? కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? ఇది పూర్తిగా జగన్ గారి బాధ్యత రాహిత్యాని అద్దం పడుతుంది. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్ 100 మందికి అనుమతి ఇచ్చి వేల మందితో



వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలి. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారు? ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారు ? ఎం దుకు ఇంటలిజెన్స్ వ్యవస్థను నిద్రపుచ్చారు ? ప్రజా సమస్యలపై పోరాడితే ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? కాంగ్రెస్ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌజ్ అరెస్ట్ లు చేస్తారు. దీక్షలను భగ్నం చేస్తారు. ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు జగన్ ఏం సమాధానం ఇస్తారు ? కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుంది ? ఏం చర్యలు తీసుకుంటున్నారు ? అంటూ ప్రశ్నించారు.,కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? అన్నారు. ఇది పూర్తిగా వైఎస్ జగన్ బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్‌తోపాటు వంద మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిం చాల్సి ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారని సందేహం వ్యక్తం చేశారు. వారు ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారని ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిద్రపుచ్చారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే.. ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? అంటూ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌస్ అరెస్టులు చేస్తారన్నారన్నారు. అలాగే తమ పార్టీ చేసే దీక్షలను భగ్నం చేస్తారని.. ఆ క్రమంలో ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు వైఎస్ జగన్ ఏం సమాధానం ఇస్తారన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు తీవ్ర అవమానం

### కింద కూర్చుని విధులు నిర్వహిస్తున్న వైనం

**తిరుపతి విద్య, జూన్ 22 ప్రభాతవార్త:** తిరుపతి ఎస్వీ వెటర్నరీ వర్సిటీలోని డెయిరీ టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న రవివర్మ సెలవుపై వెళ్లి శనివారం విధులకు వచ్చారు. తన ఛాంబర్లోకి వెళ్లిచూడగా టేబుల్, కుర్చీలు తొలగించి ఉండటం చూసి ఒక్కసారిగా కంగుతిన్నారు. దీనిపై కళాశాల సిబ్బందితో ఆరాతీయగా ప్రిన్సిపాల్ తొలగించారని చెప్పారు. దీంతో నేలపై కూర్చుని తన విధులను నిర్వర్తించారు. కళాశాల విద్యా ర్థుల ముందు తనను అవమానించడంతో ఆయన మనస్తాపానికి గురై వీసీకి ఫిర్యాదు చేశారు.

**దళితుడనే కారణంతోనే నన్ను వేధిస్తున్నారు:** ఈ ఘటనపై బాధితుడు రవివర్మ మాట్లాడుతూ ఖఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఎస్సీ ఉద్యోగులపై ఓవర్గం అరాచకాలకు పాల్పడుతోంది అని, డెయిరీ కళాశాలలో ఎనిమిదేళ్లుగా అసిస్టెంట్



ప్రొఫెసర్ గా పని చేస్తున్నాను అని, ఇక్కడ రాజకీయాలు, వర్గపోరు తారా స్థాయిలో రాజ్యమే ఏలుతున్నాయి. దళితులను అగ్రవర్ణ కులాల అధ్యాపకులు వేధించడం పరిపాటిగా మారింది. పలుమార్లు డెయిరీ కళాశాల ప్రిన్సి పాల్ నన్ను ఎన్నో సార్లు అవమానిస్తూ వచ్చినా భరించాను. దళితుడిననే కారణంతో మానసికంగా కూడా ఇబ్బందులకు గురిచేశారు. శనివారం అకారణంగా నాచాంబర్ లోకి వచ్చి టేబుల్, కుర్చీలను తొలగించారు. కంప్యూటర్, ప్రింటర్, ఫైళ్ళు ను చెల్లాచెదురుగా కింద పడేసి వెళ్లారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా పట్టించుకోకుండా సమాధానం దాటవేశారు. దీంతో వీసీ ని కలిసి ఫిర్యాదు చేశాను. వీసీ నా ఛాంబర్ లోకి వచ్చి పరిస్థితిని గమనించి ప్రిన్సిపాల్ ను వివరణ కోరేందుకు ఫోన్చేయగా ఆయన వీసీ కాల్కు సైతం సరైన సమాధానం ఇవ్వలేదుఖఅని చెప్పారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం అని వీసి రమణ తెలిపారు. ఈ విషయం పైన పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సం ఘాలు వామపక్ష పార్టీ నాయకులు.

## అనంతలో ఆర్డీటీకి అండగా క్రికెటర్ల భారీ ర్యాలీ

### కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని నేతల డిమాండ్

**అనంతపురం, జూన్ 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా క్రికెటర్ల ఆధ్వర్యంలో గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కీ మద్దతుగా ఆదివారం పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఆర్డిటి కోసం నగర వీధుల్లో కదం తొక్కారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు, మాజీ రంజీ క్రీడాకారులు, ప్రస్తుత రంజీ క్రీడాకారులు, మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం నగరాన్ని హోరెత్తించారు. జిల్లా క్రికెటర్ల ర్యాలీ అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద సభ అనంతరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డిటికీ అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు . జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డిటికీ అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




చేశారు. సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డిటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్లు పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలనీ.ఆయన కోరారు. ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ తదితరులు సభలో మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్ తదితర క్రికెటర్లు పాల్గొన్నారు. ర్యాలీ కి ముందు ప్రస్తుతం సీనియర్ ఆడుతున్న రంజి క్రికెటర్లు వినయ్ కుమార్, మచ్చా దత్త రెడ్డి, వీరారెడ్డి దీపక్ ర్యాలీ ముందు భాగంలో ఉంటూ ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వరకు పాల్గొని యువ క్రికెటర్లకు స్ఫూర్తినిం పారు .ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీ ఆదివారం ఉదయం క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమైంది సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు కొనసాగింది.

## ఫలితాలు ఎందుకు విడుదల చేయలేదో చెప్పండి: హైకోర్టు

### నేడు కోర్టుకు హాజరు కావాలని ఏఎన్‌యు రిజిస్ట్రార్‌కు ఆదేశం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు అఫిలియేషన్ రుసుము, ఇతర ఫీజులను చెల్లించలేదన్న కారణంతో విద్యార్థుల పరీక్షల ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిలుపుదల చేయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తంచేసింది. సోమవారం విచారణకు హాజరుకావాలని ఏఎన్‌యూ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. డిగ్రీ ఆరో సెమిస్టర్ ఫలితాలను ప్రకటించకపోవడాన్ని సవాలు చేస్తూ ప్రకాశం జిల్లా కార్తికేయ డిగ్రీ కళాశాల యాజమాన్యం, మరికొన్ని కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాయి.

## మాజీ మంత్రి అంబటిపై పోలీసులు పలు కేసులు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసులు పలు కేసులు నమోదుచేశారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటనలో అంబటి నిషేధాజ్ఞలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు నల్లపాడు, పాత గుంటూరు పోలీసు స్టేషన్లలో ఆయనతోపాటు మరికొందరు వైకాంగ్రెస్‌పార్టీ నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో అంబటిపై మరో కేసు నమోదైంది. జగన్ పర్యటనలో భాగంగా కొర్రపాడు వద్ద అంబటి, ఆయన సోదరుడు మురళితో కలిసి గందరగోళం సష్టించారని, అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి, విధుల్లో ఉన్న పోలీసులతో వాగ్వాదానికి దిగారని, వారించేందుకు ప్రయత్నించిన పోలీసు సిబ్బందిని అంబటి నెట్టివేసినట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడ్డారనే అభియోగాలపై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్లు 188 (ప్రభుత్వాధికారి జారీచేసిన ఉత్తర్వులను ఉల్లంఘించడం), 332 (ప్రభుత్వోద్యోగివిధులకు ఆటంకం కలిగించడం), 353 (ప్రభుత్వోద్యోగిపై దాడి లేదా నేరపూరిత బలప్రయోగం), 427 (ఆస్తి నష్టం కలిగించడం) కింద సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైల్వే గ్రూప్-డి పోస్టులకు 1.08కోట్ల దరఖాస్తులు

### ఖాళీల సంఖ్య కేవలం 32,438మాత్రమే

### ఒక్కో పోస్టుకు సగటున 772మంది అభ్యర్థుల పోటీ

### పదవ తరగతి అర్హత గల పోస్టులకు పోటీ పడుతున్న పిహెచ్‌డి స్కాలర్లు, యూపిఎస్‌సి ఆశావహులు సహా

**గుంతకల్లు రైల్వే, జూన్ 22,ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో లీస్ట్ కేటగిరీ అయిన లెవెల్-1 గ్రూప్-డి క్యాడర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల సంఖ్యను బట్టి చూస్తే పోటీ తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. పదవ తరగతి, ఐటిఐ కనీస విద్యార్హతలు గల గ్రూప్-డి క్యాడర్ నియామకాలకు పిహెచ్‌డి స్కాలర్‌లు, యూపిఎస్‌సి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఆశావాహులైన అభ్యర్థులు సైతం దరఖాస్తులు చేయడం విస్మయాన్ని గురి చేస్తోంది. దేశవ్యాప్తంగా రైల్వే జోన్‌లలో ట్రాక్ మెయింటైనర్(గ్యాంగ్ మెన్),ట్రాక్ మిషన్, ట్రాక్షన్,పిడబ్ల్యూఐ, బ్రిడ్జి,సిఅండ్‌డబ్ల్యూ తదితర విభాగాలలో (గ్రూపు-డి క్యాడర్‌లో) 32,438పోస్టులను భర్తీకై ఆర్ఆర్‌బిల ద్వారా గ్రూప్-డి నియామకాలను చేపట్టేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఈ ఏడాది జనవరి 22న సెంట్రలైజ్డ్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైల్వేలో లెవెల్-1కేటగిరి గల ఈ పోస్టులకు కనీస విద్యార్హతగా పదవ తరగతి,ఐటిఐ లేదా ఎన్‌సివిటి జారీ చేసిన జాతీయ అప్రెంటీస్ సర్టిఫికేట్ గల అభ్యర్థులు మాత్రమే అర్హులని రైల్వే శాఖ తన నోటిఫికేషన్(పేరా నెంబర్ 6.0అన్నెగ్జర్-ఎ)లో క్లియర్‌గా పేర్కొంది. అలాగే 6.0(సి) పేరాలో డిప్లొమా,ఇంజనీరింగ్,ఎంబిఎ, ఎంసిఎ,లా వంటి ఉన్నత చదువులు చదువుకున్న విద్యావంతులు సైతం గ్రూప్-డి పోటీలకు భారీగా దరఖాస్తు చేసుకోవడంతో పోటీ తీవ్రంగా నెలకొంది. రైల్వేలో దేశవ్యాప్తంగా మొత్తం ఖాళీల సంఖ్య 32,438ఉండగా, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య మాత్రం 1,08,22,423మంది. ఒక్కో పోస్టుకు 772మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

## చంద్రబాబు అనుభవంతో గాడిలో ఆర్థికవ్యవస్థ: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు ములుముడి బస్టాండ్ సెంటర్‌లో రూ.15లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి మహిళలు పూల వర్షం, కురిపిస్తూ, బాణ సంచాలు మంగళవాయిద్యాలతో మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. తమ ప్రాంతానికి వచ్చిన మంత్రికి మార్వాడి మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. అభివృద్ధి ప్రదాతకు జేజే లంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం వారందరితో కలిసి సీసీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రోడ్డు శంకుస్థాపనకు వచ్చిన తనకు ఇక్కడి వారి చూపిస్తున్న అభిమానం ఎన్నటికి మరువలేనన్నారు. నేడు శంకుస్థాపన చేస్తున్న ఈ రోడ్డును మరో నెల రోజుల్లో ప్రారంభోత్సవం చేస్తానని హామీ ఇచ్చారు. 2014లోనే మంత్రిగా 5250 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించానని గుర్తు చేశారు. 80 శాతం పనులు కూడా అయిపోయాయన్నారు. అయితే వాటిని గత ప్రభుత్వం తమపై అక్కసుతో ఆపేసిందని మండిపడ్డారు. దాంతో పాటు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఎద్దేవ చేశారు. ప్రజలు కట్టిన పన్నులను



కూడా దారి మళ్లించారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేతకాని పరిపాలనతో రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకొందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అపార అనుభంతో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని మంత్రి భరోసా ఇచ్చారు. హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇన్‌ఛార్జీ ధర్మవరం గణేష్, 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, టీడీపీ నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.

న-అరిస్టాటిల్

# మాటల్లోనే 'శాంతి'!

శ్వేత సౌధాధినేత ట్రంప్ ఉన్నట్టుండి ఇప్పుడికిప్పుడు నోబెల్ గ్రహీతనైపోవాలను కుంటున్నట్లుంది. ఒక పక్క ఇరాన్ అణ్వస్త్ర కేంద్రాలపై భీకర దాడులు ప్రారంభిస్తూనే శాంతి ప్రవచనాలు పలుకుతూ, శాంతిదూతగా అవార్డులు పొందాలనుకుంటున్నారు. ఒక పక్క అణ్వస్త్ర దాడికి మేం వ్యతిరేకమంటూనే ఇరాన్‌కు ఉన్న మూడే మూడు నంతాజ్, ఇస్ఫహన్, ఫోర్డ్‌ అణు కేంద్రాలపైకి అమెరికా దూకుడు ప్రారంభిం చింది. ఎదుటివారితో వైషమ్యాలు లేకుండా దౌత్యనీతితో పరిష్కరించుకొని శాంతి మంత్రం పఠించడం, శాంతి కోసం కృషి చేయడం శాంతికి మార్గమని అనుకోవడం సహజం. కానీ ప్రత్యర్థి అణ్వస్త్ర కేంద్రాలను నాశనం చేయడం ద్వారా శాంతికి మార్గం ఏర్పడుతుందని నమ్మే 'శాంతిదూత'గా ట్రంప్ మిగిలిపోయారు. ఇలా 'శాంతికి కొత్త నిర్వచనం చెబుతున్నారన్నమాటేగా! మూడో ప్రపంచ యుద్ధం అనే ప్రస్తావన లేకుండానే అగ్రదేశాలు తమకు నచ్చిన, తాము మెచ్చే దేశాలకు అండదండలుగా ఉంటూ, వారి ప్రత్యర్థులను హతం చేసే పనుల్లో చేయూత నందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమయంలో మూడో ప్రపంచ యుద్ధం మూకుమ్మడిగా రానక్ఖర్లేదు. ఆదిలో కొన్ని సమూహాలు తలపడితే , వెను వెంటనే మిగిలిన దేశాలు వారి ఇచ్ఛ మేరకు వచ్చి కలుస్తాయి. ఇదోరకం యుద్ధ తంత్రం.కానీ అమెరికా ఏకపక్షంగా యుద్ధానికి ఉరకలు వేస్తుంది. ఇరాన్‌తో తన చమరు వాణిజ్య బంధాలను నిలబెట్టుకునే రీతిలో చైనా ఆయుధ సంపత్తిని సమకూరుస్తోంది. ప్రాంతీయ ఆధిపత్యాల కోసం ఈ యుద్ధం పర్యవసానం ఊహించడం కష్టమే మరి!. ఇరాన్ లొంగిరాకపోతే నేరుగా యుద్ధమే శరణ్యమని, ఖొమైనీ తల ఎగిరిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిస్తే, అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ ప్రతి హెచ్చరికలు చేసుకుంటున్నాయి. తాను యుద్ధానికి తెగబడుతూనే శాంతి నెలకొల్పడం ఇరాన్ చేతిలోనే ఉందని ట్రంప్ ఒకటికి పదిసార్లు వేదికల మీద బహిరంగంగానే ప్రకటించారు. తాజాగా అమెరికా మాత్రమే చేయగలదన్న సాహసాన్ని ట్రంప్ అమల్లోకి తెచ్చేసారు. బంకర్ బ్లస్టర్ బాంబులతో దాడి మొదలు పెట్టి ఇరాన్‌కు అణ్వాయుధ తయారీకి ఏమాత్రం అవకాశం లేకుండా దెబ్బతీసారు. ఇరాన్‌పై ఇలాంటి హింసాత్మక దాడిని ట్రంప్ చరిత్రాత్మకంగా ప్రకటించుకోవడం విశేషం. విభిన్నమైన పరిస్థితుల మధ్య ట్రంప్ ప్రపంచానికే పెద్దన్న పాత్ర వహించాల్సి ఉండగా, కేవలం ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహుకి మాత్రమే అగ్రజుని పాత్ర పోషించారు. భారత్ పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందానికి తానే మధ్యవర్తినని ప్రకటించుకుని, ఆ మాత్రం దానికే నోబెల్ అవార్డుకు పాకిస్థాన్ నుంచి ప్రతిపాదన చేయించుకోగలిగారు. అదే ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య శాంతి జపమేదీ లేకుండానే భీకర దాడులకు పురికొల్పారు. అణుయుద్ధం రాకూడదంటూనే మరో భిన్నమైన విచిత్రమైన ఆలోచనకు ట్రంప్ శ్రీకారం చుట్టారు. మరోసారి తూచ్.. భారత్ పాక్‌లకు మధ్య కాల్పుల విరమణ తనదేమీ మధ్యవర్తిత్వ పాత్ర ఏమీ లేదంటూనే దానిని పురస్కరించుకునే తనకు నోబెల్ బహుమతి రావాలని కలలు కంటున్నారు. ఇదేమి మాట తడబాటు కాదు. లేనిపోని పెద్దరికాన్ని తెచ్చిపెట్టుకోవడం. ఇదే సందర్భంగా నెటిజెన్‌లు ట్రంప్‌కు తలంటే పనిలో పడ్డారు. భారత్-పాక్ మధ్యవర్తిత్వం అంటూ ఇక చెప్పుకునే పరిస్థితి లేక భారత్ ప్రధాని హెచ్చరికతో 'యూ టర్న్'కు దిగిన ట్రంప్‌కు ఈ క్రెడిట్ పోయినట్లే. ఇక ఇరాన్ ఇజ్రాయెల్‌లలో ఓ వర్గాన్ని బెదిరించి లొంగదీసుకోవాలన్న ట్రంప్ పాచిక పారలేదు. పైగా తొందరపాటు నిర్ణయంతో ఇరాన్‌పై దాడులకు దిగినందున ఈ యుద్ధాన్ని కూడా తన శాంతి సందేశాల ఖాతాలో వేసుకోవడం కుదిరే పనికాదు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడమూ, లేని విషయాలను, విజయాలకు తనకు అపాదించుకుని గర్వించడమంటే - అవేమీ నోబెల్ బహుమతికి ప్రాతిపదికలు కాదు. అందుకేనేమో! ఈ ప్రతిష్టాత్మక బహుమతి తనకు రాసిపెట్టి లేదేమోనని నిర్వేదం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పైగా దశాబ్దాలుగా యుద్ధరంగంలో తలపడుతున్న కాంగో, రువాండాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు యత్నిస్తున్నట్లు చెప్పుకున్నారు. సెర్బియా, కొసావో మధ్య ఘర్షణలకు చరమ గీతం పాడేసానని, ఈజిప్టు, ఇథియోపియాల మధ్య శాంతి కొనసాగుతోందని ఐనా,నోబెల్ తన శాంతి ప్రయత్నాన్ని గుర్తిస్తుందో లేదోనన్న ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ తన రాజనీతిజ్ఞతలో, వ్యూహాత్మక ముందుచూపులో వ్యవహరించి భారత్‌లో దౌత్యపర చర్చలు జరిపారని రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఘర్షణ తీవ్రరూపం దాల్చకుండా చూపిన శాంతిప్రియుడు ఐనందున నోబెల్ పురస్కారం ఇవ్వాలని పాకిస్థాన్ ప్రతిపాదించింది. ట్రంప్‌లోని ఆకాంక్షలను నెరవేర్చేందుకు మునీర్ నడుం కట్టినందునే మునీర్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. పాకిస్థాన్ ప్రతిపాదన దురదృష్టకరమని, ఐరాసలో పాక్ రాయబారిగా పనిచేసిన మలీహాలోది విమర్శించారు. ఇదెంతో దయనీయమైన ప్రతిపాదన అని పాకిస్థాన్ జర్నలిస్టు జాహిద్ హుస్సేన్ గొంతెత్తారు. ప్రపంచ శాంతికి కృషి చేసే వారికిచ్చే నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ కివ్వాలని ప్రతిపాదించడంలో పాక్ వివేకమేమిటో తేటతెల్లమౌతోంది!.

సజ్జనుడు కిందపడ్డప్పటికీ బంతిలా మళ్లీ పైకి లేస్తాడు. మూర్ఖుడు కిందపడితే మట్టి ముద్దలా లేవలేక అణిగిపోతాడు.



వివేకానందుడు

ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు లేవు.



ఆస్కార్‌వైల్డ్

# జి-7 సమ్మిట్‌లో భారత్ పాల్గొనటం అవసరమా?

***అసలు భారత్‌ను కెనడా ప్రభుత్వం ఆహ్వానిస్తుందా లేదా అన్న మీమాంసం సమ్మిట్ ప్రారంభం కాకముందు జరిగినా ఎట్టకేలకు చివరి నిముషంలో ప్రధా నిని సమావేశానికి స్వాగతించటం జరిగింది. కెనడా కొత్త ప్రధానిని కలవటం ఒక్కటే మంచి పరిణామం అనుకోవాలి. అంతేకానీ ఖలిస్థాన్ ఉగ్రవాదం భారత్‌కు వ్యతిరేకంగాకెనడా దేశంలో ప్రభుత్వ తోడ్పాటుతో జరుగుతున్నప్పుడు కనీసం ప్రధాని మోడీ ఇలాంటి ఉద్యమాలను సమర్థించకూడదని కెనడా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఎలాంటి చర్యలు తలపెట్టకపోవడంతో భారత్ దేశానికి ఈ సమ్మిట్‌లో పాల్గొనటం వల్ల ఒరిగిందేమీటన్న ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఇలాంటి పరిస్థితులలో భారతదేశం జి-7 సమ్మిట్స్‌లో ముందు ముందు పాల్గొనే విషయాన్ని కూడా సమీక్షించుకొని సరైన నిర్ణయం తీసుకోక తప్పదేమో.***



రావులపాటి సీతారాంరావు

ప్రధానమంత్రి మోడీ దాదాపు 11000 కిలో మీటర్ల ప్రయాణం చేసి జి-7 సమ్మిట్ కెనాడా దేశంలోని కాననస్కీలో పాల్గొన్నారు. ఈ సమ్మిట్ ఫలితాలు మాత్రం నిరాశాజనకంగా ఉన్నాయి. అంతర్జాతీయ సమావేశాలు కొన్ని దేశాలు గ్రూప్‌లుగా ఏర్పడి గత కాలంలో జరుపుకున్నప్పుడు ఫలితాలు, ఆ సమావేశాల్లో పాల్గొన్న దేశాలకు సంతృప్తిని కలిగించేవి. గ్లోబల్ పరిధిలో కూడా లాభాలు సమకూర్చేవి. చాలా సంవత్సరాల క్రిందట ఇండియా సారథ్యంలో అలీన దేశాల సమావేశాలు దేశాల మధ్య సంఘర్షణలను, చిన్నచిన్న విభేదాలనూ సరిదిద్దే ప్రయత్నంలో చాలా వరకు మంచి ఫలితాలనే దేశాలకు లాభాలను చేకూర్చే విధంగా పొందటం చరిత్ర గమనంలో రికార్డు అయ్యే ఉంది. కోల్డ్‌వార్ రోజుల్లో కూడా అమెరికా, రష్యా ల్లాంటి అగ్రదేశాల మధ్య రాజుకున్న నిప్పురవ్వలపై నీళ్ల జల్లి ఎంతో కొంత ఉపశమనానికి ఈ సమావేశాలు తోడ్పడేవి. ప్రస్తుతం యు.యన్.ఓ కానీ, యు.యన్. సెక్యూరిటీ కౌన్సిల్ గాని మొక్కుబడిగా దేశాల మధ్య ఏర్పడుతున్న విభేదాలను తొలగించటంలో ప్రయత్నాలు జరుపుతున్నప్పటికిని ఫలితాలు మాత్రం శూన్యంగా మిగిలిపోవటం గమనార్హం. ఇదంతా ప్రస్తుతం ఎందుకు చర్చించుకోవాల్సి వస్తున్నదంటే ఆర్భాటంగా జరిగిన కెనడాలోని మొన్నటి జి-7 సమ్మిట్ చేసిందేమీ లేదు అని చెప్పటానికే.ఈ మధ్య కాలంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇండియా,పాకిస్థాన్‌ల మధ్య పహల్గాం నేపథ్యంలో జరిగిన సంఘర్షణలూ, ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య జరుగుతున్న ప్రపంచ యుద్ధాన్ని తలపించేటట్లు ఉన్న నిత్య సంఘర్షణల వైనం, పర్యావలోకనం చేసుకుంటున్నప్పుడు మరో ప్రపంచయుద్ధానికీ, ఈ సంఘర్షణలు దారితీస్తున్నాయా అన్న అనుమానానికి తావిస్తున్నాయి. జి-7 గ్రూప్‌లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యు.కెతోపాటు అమెరికా దేశాలు ఉన్నాయి. ఇది ఒక విధంగా రాజకీయ, ఆర్థిక విధానాల సమీక్షకూ, సర్దుబాట్లకు ఏర్పాటయిన సమ్మిట్. యూరోపియన్ యూనియన్ కూడా ఈ సమావేశాలకు, ఇండియాతోపాటు ప్రత్యేక



ఆహ్వానం మేరకు హాజరు అవుతుండటం విశేషం. కెనడా, ఇండియాల మధ్య నిజ్జార్ కేసు విషయంలో తలెత్తిన విభేదాలు, ప్రధాని మోడీ ప్రత్యేకంగా కెనడా కొత్త ప్రధాని మార్క్‌కార్నీని కలిసి చర్చించటానికి తోడ్పడ్డాయి. ఇండియా, కెనడా హైకమిషనర్లను మళ్లీ నెలకొల్పటానికి ఈ సమావేశం ఉపయోగపడింది. కానీ కెనడా ప్రభుత్వం ఖలిస్థాన్ ఉద్యమకారులు, భారతదేశానికి వ్యతిరేకంగా చేస్తున్న విద్రోహ చర్యలు అణచివేసే విషయంలో ఎలాంటి చొరవ చూపకపోవడం ఒక రకంగా అసంతృప్తిని మనదేశానికి కలిగించిన వాస్తవాన్ని కప్పిపుచ్చలేం. గ్లోబల్ ట్రేడ్‌ను అతలాకుతలం చేస్తున్న ట్రంప్ ప్రభుత్వం టారిఫ్ విధానాలను ఈ సమ్మిట్ సరిచేయలేకపోయింది. డోనాల్డ్ ట్రంప్, రష్యా, చైనాల విషయంలో దౌత్యపరంగా అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరితో పాటు ఉక్రెయిన్ గనులను ఆక్రమించుకొనే ఎత్తుగడలను ఎత్తిచూపలేకపోయింది. చైనా అవకాశవాదాన్ని, పాకిస్థాన్‌ను ఏకపక్షంగా సమర్థించే వైఖరి విషయంలో కూడా ఎలాంటి చర్య కానీ, రిజల్యూషన్ ద్వారా తప్పు పట్టటం కానీ జి-7 సమ్మిట్ చేయలేకపోయింది. అంతెందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యలోనే సమావేశాన్ని వదిలి వెళ్లటం కానీ, ఏకగ్రీవ తీర్మానాన్ని త్రోసి పుచ్చి సంతకం చేయకుండా నిష్క్రమించటాన్ని ఈ సమ్మిట్‌లో పాల్గొన్న అగ్రదేశాలు ఆపలేకపోయాయి. పేరుకు అగ్రరాజ్యాల సమ్మిట్ కానీ నిష్క్రియాపర్వానికి మాత్రమే మరొకసారి ఈ సమావేశం తెరతీసినట్లయింది. తూతూ మంత్రంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, క్రిటికల్ మినరల్ సప్లయి చైన్స్, వైల్డ్‌ఫైర్ ప్రివెన్షన్, ట్రాన్స్‌నేషనల్ రిప్రెషన్ లాంటి విషయాల్లోనే, జాయింట్ స్టేట్‌మెంట్ లేకుండా చైర్స్ సమ్మరీ పేరుతో ఒక ప్రకటన మాత్రమే ఈ సమ్మిట్ వెలువరించింది. అంతెందుకు టెర్రరిజం విషయంలో కూడా భారత్ ఆశించినట్లు బహిరంగ సమర్థన చేయలేకపోయింది.ఇలాంటి నేపథ్యంలో భారత్ ఈ సమ్మిట్‌లో మెంబర్ కాకపోయినా, ఆహ్వానించారని పాల్గొనటం, సమంజసమా అన్న చర్చ కూడా మొదలైంది. అసలు భారత్‌ను కెనడా ప్రభుత్వం ఆహ్వానిస్తుందా లేదా అన్న మీమాంసం సమ్మిట్ ప్రారంభం కాకమునుపు జరిగినా ఎట్టకేలకు చివరి నిముషంలో ప్రధానిని సమావేశానికి స్వాగతించటం జరిగింది. కెనడా కొత్త ప్రధానిని కలవటం ఒక్కటే మంచి పరిణామం అనుకోవాలి. అంతేకానీ ఖలిస్థాన్ ఉగ్రవాదం భారత్‌కు వ్యతిరేకంగాకెనడా దేశంలో ప్రభుత్వ తోడ్పాటుతో జరుగుతున్నప్పుడు కనీసం ప్రధాని మోడీ ఇలాంటి ఉద్యమాలను సమర్థించకూడదని కెనడా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఎలాంటి చర్యలు తలపెట్టకపోవడంతో భారత్ దేశానికి ఈ సమ్మిట్‌లో పాల్గొనటం వల్ల ఒరిగిందేమీటన్న ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఇలాంటి పరిస్థితులలో భారతదేశం జి-7 సమ్మిట్స్‌లో ముందు ముందు పాల్గొనే విషయాన్ని కూడా సమీక్షించుకొని సరైన నిర్ణయం తీసుకోక తప్పదేమో.! ●

# కృత్రిమ మేధతో ప్రయోజనమా!సమస్యలా?

మేకిరి దామోదర్

మనిషి బుద్ధిజీవి,సృజన కారుడు కూడా. మనిషిలోని సుగుణాల్ని యంత్రానికి ఆపాదిస్తే.. యంత్రానికి వేగం ఎక్కువ, ఖచ్చితత్వమూ ఎక్కువే. అలా పరిమితంగా అయినా సరే, తెలివితేటలు జోడిస్తే? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆలోచన ఇలా వచ్చింది. తనకు ఎదురైన అనుభవాలు, తనకున్న జ్ఞాపకాల ఆధారంగా మనిషి నిర్ణయాలు తీసుకుంటాడు. కానీ యంత్రానికి అనుభవాలు జ్ఞాపకాలు ఉండవు. 'డాటాయే సర్వస్వం'. ఎంత డాటా ఇవ్వగలిగితే, అంత ఖచ్చితత్వం సాధ్యం. అందులోనూ 'డీప్ లెర్నింగ్' టెక్నాల జీతో యంత్రాల విశ్లేషణ సామర్థ్యం బాగా పెరిగిపోయింది. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్.. ఏ భాషనైనా చదివి అర్థం చేసుకునే శక్తినీ, ఏ గొంతు నైనా విని విషయాన్ని ఆకళింపు చేసుకోగలిగే నైపుణ్యాన్ని ప్రసాదించింది. కంప్యూటర్ విజన్ కు తోడు ఇంకో అడుగు ముందుకేసి ఏఐకి సహాయంగా కొత్తకొత్త టూల్స్ తయారు చేసుకుంది. ఇంకేముంది సాంకే తికత చేయలేని అద్భుతమంటూ ఉంటుందా!.ఇలా నేడు కృత్రిమ మేధ (ఏఐ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భాగస్వా మ్యం ఎంతగానో పెరిగిపోతోంది!. ప్రస్తుతం ప్రపంచానికి ప్రయోజనమనీ కొందరు,ఇంకొందరు ప్రమాదమనీ భయపె డుతున్నారు. కృత్రిమ మేధ(ఏఐ) కొత్త అవకాశాలకుదారులు చూపుతున్న సాంకేతిక పరిజ్ఞానం. ఇది ఇప్పటికే పలు సంస్థ లకు సులువుగా పనిచేసిపెడుతూ, చాలామంది ఉద్యోగాల కు ఎసరు పెడుతుందని పలువురు గ్రాడ్యుయేట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏఐ తమ ఉద్యోగ అవకాశాలను దెబ్బ తీస్తుందని, 70 శాతం మంది తమ అభిప్రాయాన్ని తెలి పారు. సీఎఫ్ఏ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన శాంపిల్ సర్వేలో ఈ విషయం తేలింది. అలాగే మరికొందరు ఈ ఏఐ విష యంలో సానుకూల అభిప్రాయాన్ని వెల్లడించారు. ఏఐలేదా ఆటోమేషన్ టూల్స్‌లో నైపుణ్యం పొందడం ద్వారా తమ కెరీర్ అవకాశాలు మెరుగుపడటానికి దోహదం చేస్తుందని మరికొందరు అంటున్నారు. సీఎఫ్ఏ అనేది ప్రపంచ పెట్టుబడి నిప్పుల సంఘం. ఇది ఇటీవలే గ్లోబల్ గ్రాడ్యుయేట్ అవుట్ సర్వే 2025 విడుదల చేసింది. తొమ్మిదివేల మందికి పైగా తాజా గ్రాడ్యుయేట్ల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ఈ నివేదిక ప్రకారం.. ప్రపంచ సగటుతో పోలిస్తే భారత గ్రాడ్యుయేట్లలో ఏఐ ఆటోమేషన్ టూల్స్ భయం ఎక్కువగా కనబడుతుంది. ఇవి తాము కోరుకున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చాలా దెబ్బతీసే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 50శాతం మందికి పైగా తాము ఏఐను



ప్రభావితంగా ఉపయోగించగలమని విశ్వాసాన్ని వెల్లడించారు. సంబంధిత సాఫ్ట్‌స్కిల్స్ ను కలిగి ఉండటమే కాకుండా ఏఐ నైపుణ్యాలు కలిగి ఉంటే ఉద్యోగ మార్కెట్లో మంచి అవకాశాలు లభిస్తాయని 56శాతం మంది విశ్వసిస్తున్నారు. ఏఐ కెరీర్‌లో స్థిరమైన వృద్ధి,ఆసక్తికరంగా స్థిరమైన ఎదుగుదల కనిపిస్తున్నది. గత ఏడాది ఇది 59 శాతం నుంచి ఈఏడాది 63శాతానికి పెరగటం గమనార్హం. "ఈ తరానికి ఏఐ ఇకపై కేవలం ఒక ఆప్షన్ కాదు. వృత్తిపరంగా ఎదుగుదలకు, సంబంధిత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి దాని ప్రాముఖ్యతపై వారు అవగాహన కలిగి ఉన్నారు' అని భారత్ సీఎఫ్ఏ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సీనియర్ కంట్రీ హెడ్ అరాటి పోర్వాల్ అభిప్రాయపడ్డారు. గ్రాడ్యుయేట్లలో కెరీర్ ప్రాధాన్యతలకు సంబంధించి వరు సగా మూడేళ్ల ఆర్థిక రంగమే అగ్రస్థానంలో ఉన్నది. ఈ రంగంపై 38శాతం మంది చాలా విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ జాబితాలో తర్వాతి స్థానాల్లో ఐటి 32 శాతం, విద్య 21శాతం వంటి రంగాలు ఉన్నాయి. 'కాలంతో పాటు ఆర్థిక రంగం అభివృద్ధి చెందుతోంది. ఈ కొత్త వెర్షన్‌లో, జనరేటివ్ ఏఐ బ్లాక్ చైన్ మొదలైన సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి టెక్‌ఎనేబుల్డ్ ఫైనాన్స్‌పై దృష్టి కేంద్రీ కరించబడింది. ఈ అభివృద్ధి చెందుతున్న రంగానికి విద్యార్థులు సంబంధిత శిక్షణను పొందటం తప్పనిసరి అని డివై పాటిల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ చెప్పారు. 'గ్రాడ్యుయేషన్ పూర్తయినవెంటనే ఉద్యోగం కావాలి' కానీ తమ గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన వెంటనే తాము ఉద్యోగాన్ని కోల్పోతున్నట్టు 40 శాతం మంది గ్రాడ్యుయేట్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి సర్టిఫికేషన్లు కెరియర్ వృద్ధికి దోహదం చేస్తాయని 68శాతంమంది విశ్వ సించారు. సర్టిఫికేషన్ నేరుగా తమ ఉపాధి పొందే సామ ర్థ్యాన్ని ఆదాయాలను మెరుగుపరచాయని నివేదిక వివరిం చింది. ఏఐ అనేది కొంతమందికి ఆందోళనను, మరి కొంత మందికి కొత్త ఆశను కలిగిస్తున్నది. అయితే, ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం వినియోగించుకునే విధానాన్ని బట్టిదాని ఫలితాలు ఆధారపడి ఉంటాయని నిపుణులు మేధావులు చెప్తున్నారు. ఏఐ రాకతో పలు టెక్ కంపెనీలు తమ సంస్థల్లో ఉద్యోగులను తొలగిస్తున్నాయనీ, రాబోయే కాలంలో దాని ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశంఉన్నదని ఇప్పటికే పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలనీ, ఏఐ విపరీత వినియోగాన్ని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.అందుకే కొన్ని పరిమితులూ అవసరం. అలా అని ప్రయోజనం,ఇబ్బందులూ రెండింటిని ఎదుర్కోవాల్సి వస్తోంది. కొన్నిసార్లు మేధోపరమైన సమస్యలు ఎదురు కావచ్చు, చట్టపరమైన తలనొప్పులు వచ్చినప్పుడు ఎవరిని బాధితుల్ని చేయాలనేది జవాబు లేని ప్రశ్న. ఈ కృత్రిమ మేధ అనే కాదు, ఏ పెనుమార్పు ఒంటరిగా రాదు. వస్తూ వస్తూ తన వెంట వివాదాలనూ, ప్రయోజనాలను మోసుకొస్తుంది. కొంత కాలానికి గొడవలు సద్దుమణుగుతాయి. మార్పు స్థిరపడిపోతుంది. ఏఐకి, కృత్రిమ మేధకు ఈ సూత్రమే వర్తిస్తోంది. ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నిజం. మనిషిని మింగే శక్తి ఏ సాంకేతికతకూ లేదు. మనిషే కోరి కోరి ఆ టెక్నాలజీ నోట్లో తలపెడితే తప్పించి! ●

# ఒబిసిల పోరుగర్జనతో జంకుతున్న పార్టీలు!

డాక్టర్ సంగని మల్లేశ్వర్

స్వపరిపాలన అంటే ఒక ఆధిపత్య వర్గంపోయి ఇంకో ఆధిపత్య వర్గం రావడం కాదు, రాష్ట్రం వస్తే సామాజిక న్యాయం జరుగుతుందని నమ్మి బలంగా కొట్లాడిన బడుగులకు రిజర్వేషన్లు లేని కారణంగా ఫలాలు అందలేదని, బిసిల రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఢిల్లీ కేంద్రంగా బిసి సంఘాల జాతీయ నేతల ఆధ్వర్యంలో ఒబిసిల పోరుగర్జన దేశంలోని అన్ని పార్టీలను అప్రమత్తం చేసిందనే భావించాలి. దాని ఫలితంగా దశాబ్ద కాలంగా జాప్యం చేస్తూ కులగణనపై ఊసెత్తని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలనీ బిజెపి ప్రభుత్వం నిర్ణయించడం కనువిప్పు కల్పించిందనే అభిప్రాయం అందరిలో నెలకొంది. ఎన్నికల ముందు జాతీయ కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్టుగానే తెలంగాణలో రేవంత్ సీఎంగా కులగణన చేసి, విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపి తన ఔదార్యాన్ని చాటారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో రేవంత్ నిర్విరామంగా కృషి చేస్తూ రాష్ట్రంలో అన్ని కులాలు, భిన్న వర్గాల వారికీ సైతం సమన్యాయం జరిగేలా సామాజిక తెలంగాణగా తీర్చిదిద్దే ప్రయత్నం నిర్విరామంగా కొనసాగుతున్నది. రెండవ దఫా మంత్రివర్గ విస్తరణలో ఓసీల ఊసెత్తకుండా ఎస్సి, బీసీలకు ఇవ్వడం శుభసూచకం. ఇప్పటికే కాంగ్రెస్ అధినేత రాహుల్ ఒబిసిలను పీసీసీ అధ్యక్షులుగా నియమించి తన నిబద్ధతను చాటుకున్నారు. కులగణన జరిగితే ఏమివస్తది అన్న వ్యతిరేకులకు ప్రభుత్వ పరంగానే కాకుండా పార్టీ పరంగా కూడా కులగణనతో ఆయా వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత పెరుగుతుందన్న నానుడి మంత్రివర్గ విస్తరణతో రూఢి అయింది. రోజూ ప్రెస్‌క్లబ్ లో మేధోవేదికల్లో బిసి బహుజన కులాల గురించి మాట్లాడే వాళ్లంతా ఆయా పార్టీల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన దాఖలాలు ఎక్కడ కన్పించలేదంటే అతిశయోక్తి కాదు. సమాజంలో 50 శాతం పైగా ఉన్న బిసిలకు ఎప్పుడు అన్యాయం జరిగింది. పార్టీని అధికారంలోకి తేవడానికి దోహదపడ్డ బిసిలకు తెలంగాణాలో కులగణన చేసి కాంగ్రెస్ రోల్‌మోడల్‌గా నిలిచింది. గరీబీ అటావో అన్న ఇందిరా నినాదంతో బిసి,ఎస్సి,ఎస్టీ, మైనార్టీ వర్గాలకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. నాడు దళితుల జీవితాల్లో మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏలా జ్యోతులు వెలిగించారో, బిసిలకోసం మహాత్మా జ్యోతిరావు ఫూలే ఎలా వెలుగులు తెచ్చారో నేడు రాహుల్ తీసుకున్న కులగణన ద్వారా బడుగుల జీవితాల్లో కాంతిరేఖ అవుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పటివరకు దైవాంశ సంభూతులమన్నట్లు కొంత మంది మాత్రమే పాలించేవారు. అటువంటిది ఇంట గెలిచి రచ్చ గెలవాలని నిన్న జరిగిన మంత్రి వర్గ విస్తరణ ఫలితం చెరగని ముద్రవేసింది. దేశంలో కులగణన రోల్ మోడల్‌గా నిలిచినందున కులగణనకు జై కొట్టిన




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇక్కడ పార్టీ అధ్యక్షున్ని బిసిని నియమించే ప్రయత్నం ముమ్మరం చేసింది. జంతర్ మంతర్ వేదికగా బీసీ సంఘాల మహా ధర్నాకు వచ్చినఆదరణ చూసి, స్థానిక సంస్థల రిజర్వేషన్లు తగ్గించినప్పుడు నోరుమెదపని కెసిఆర్ తనయ భవిష్యత్ అంతా ఒబిసిలదే అంటూ సామాజిక న్యాయం నినాదం అందుకున్నది.జాగృతి అధినేత్రి 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తామని, మరోమారు నయవంచన చేసే ప్రయత్నం జరుగుతుంది. ఎందుకంటే తమ్మినేని వీరభద్రం గతంలో బిసి సబ్‌ప్లాన్ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి అటకెక్కించిన సంగతి మరచిపోలేము కదా? ఉత్తరప్రదేశ్‌లో యాదవేతర, జాతవేతర బహుజన కులాలతో సామాజిక సమీకరణ చేసిన బిజెపి నాయకత్వం, మోడీ,అమిత్ షా ద్వయం ఇక్కడ మాత్రం వెనుకడుగువేస్తే భవిష్యత్ క్షమించదు. కానీ, దేశంలో బలీయమైన శక్తిగా ఎదిగేందుకు కులగణన తొలిమెట్టు అయ్యింది. మేము సగం మాకు సగం అన్న నినాదంతో సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేస్తుంది. కులగణనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్రవ్యాప్తంగా గణాంకాలు తీసి,శాసనసభలో విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై తీర్మానం చేసి చేతులు దులుపుకోలేదు. మొన్న జరిగిన ఐదు ఎమ్మెల్సీ లలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ అదే పట్టుదల,అదే సంకల్పంతో మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించి సునామీ సృష్టించింది. పార్లమెంట్లో చట్టబద్ధత సాకుతో స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు తేలకముందు ఎన్నికలకు వెళ్తితే కాంగ్రెస్ అభాసుపాలు అయ్యే ప్రమాదం ఉంది. అయితే స్థానిక సంస్థల్లో ఆయా రాష్ట్రాలకు పెంచడం, తగ్గించడం భారత రాజ్యంగం వెసులుబాటు కల్పించింది. ఇక్కడ ఏమి తేడా వచ్చినా డేగ కళ్లతో ఎదురుచూస్తున్న ప్రత్యర్థులు బలపడే ప్రమాదం లేకపోలేదు. రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాష్ట్రంలో 119 సీట్లలో అధికార, ప్రతిపక్ష పార్టీలలో ఉన్న బీసీ అభ్యర్థులు 19 మంది మాత్రమే. 10శాతం కూడా లేని సామాజిక వర్గం ధనబలంతో బిసిలను విడదీసి 69 సీట్లలో ఆధిపత్యాన్ని కొనసాగించారు. కులగణన ఫలితం రాహుల్ కమిట్మెంట్ అనే భావం అందరిలో నెలకొంది. మేము ఏమైనా తక్కువ తిన్నామా అంటూ బిజెపి కులగణన గెజిట్ విడుదల చేసి కార్యాచరణ ప్రారంభించింది. అన్ని పార్టీలకు మనుగడ ఉండాలంటే ప్రజా ప్రాతినిధ్య ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా ఆయా సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించి, పార్టీ సంస్థాగత పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో 42శాతం అమలు చేయాలి. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను దక్కించుకోవడానికి ఓబిసి సంఘాల ఢిల్లీ మహాధర్నాలో సీఎం రేవంత్ సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి చిత్తశుద్ధిని చాటారు. నాడు బిసి సంఘాలు మహాధర్నాకు రావాలని కోరినా స్పందించని బిజెపి, బీఆర్ఎస్ నష్ట నివారణ చర్యలు చేపట్టింది. కల్వకుంట్ల కవిత రైల్ రోకో పిలుపు కూడా అందులో భాగమే. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి 2000 మంది ఒబిసి ప్రతినిధులు రిజర్వేషన్లు అమలు చేయాలనీ తీర్మానం చేయడంతో భయపడి కులగణనకు సానుకూల ప్రకటన చేసిందనేది నిర్వివాదాంశం. అయితే కులగణనతో పాటు అన్ని రంగాల్లో మన వాటా మనకు దక్కినప్పుడే సామాజిక న్యాయం దక్కిందని భావించాలి. విద్య ఉద్యోగ రిజర్వేషన్స్ అమలు కావాలంటే ఒబిసిలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉంది. ●

# ప్రజావాక్కు



## ఉచిత పథకాల కంటే ఉపాధి మేలు

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ పార్టీలవారు లబ్ధి కోసం ప్రజలను మభ్యపెట్టి ఉచిత పథకాలను ప్రవేశపెట్టే పద్ధతిని అవలంబిస్తున్నారు. దీనివలన ప్రజలు ఈ ఉచిత పథకాలకు ఆకర్షితులై తమజీవనస్థితులకు దూరమైపోతున్నారు. అలాగే ఈ పథకాల వలన ప్రభుత్వం మేలు జరగడమే తప్ప ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదు. కావున ఈ ఉచిత పథకాలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమ ఏర్పాటుచేసి, ఉపాధి అవకాశాలు వచ్చేటట్లుగా చేయడం, అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటివి కల్పిస్తే ప్రజలు పురోగ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. ఈ విషయాలపై ప్రభుత్వాలు పునరాలోచన చేస్తే బాగుంటుంది.

- కె. అన్నారావు, రాజాం, విజయనగరం

## యోగాసనాలు ఆరోగ్యానికి మంచివి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవిశాఖపట్నంలో కొన్నిలక్షల మందితో శ్వేతవస్త్రాలు ధరించి పరిశుభ్రంగా కనిపిస్తూ దగదగా మెరిసిపోతూ కొన్నియోగాసనాలు భారతదేశ ప్రధాన మంత్రితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ప్రజలను భారతదేశ సనాతన సంప్రదాయాల పట్ల అంతరించిపోతున్న ఆచారాలుపట్ల సద్భావం కలిగేలా ఒక ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజుల్లో ప్రజలందరూ ఎన్ని ఉచితపథకాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ, జబ్బులకోసం, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసండబ్బులు సంపాదించడానికి ఆరాటపడుతున్నారు. ఇలాంటి ఈనేపథ్యంలో ఒకరితో ఒకరు పోటీ పడుతూ విపరీతమైన ఒత్తిడికి గురి అవుతున్నారు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## యుద్ధాలు ఆగిపోవా?

ఆధిపత్యమే ఆయువుగా సాగుతున్న పోరాటం ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తుంది. అదే ఈ శత సంవత్సరాలలోని విషాదం చూడండి ఆసియా కేంద్రంగానే ఈ పోరాటం సాగుతుంది. ఎందుకు సహజ వనరుల మీద ఆధిపత్యం కోసం చమురు నిక్షేపాలుకోసం చిన్న దేశాలు తమ అస్తిత్వాన్ని కాపాడుకోకూడదు మరొక వైపు ఉక్రెయిన్ లాంటి దేశాలు గత సంవత్సర కాలంగా లేదా అంతకు మించి యుద్ధంలో సర్వస్వం కోల్పోయాయి.

- భారత అవినాష్, జనగామ

## స్థానికులకే ఉద్యోగావకాశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బలం చేకూర్చే మార్గాల్లో ప్రధానమైనది పారిశ్రామికరంగం. పెట్టుబడులు ఆకర్షించేందుకు అనువైన వాతావరణం కల్పించడంలో పారిశ్రామిక సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయి. ఇటీవలి కాలంలో కొన్ని రాష్ట్రాలు నిర్వహించిన "ఇన్వెస్టర్స్ సమ్మిట్"లు గణనీయమైన ఫలితాలు ఇచ్చిన ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి తగిన సదుపాయాలు అందుబాటులో లేవని పలుమార్లు పరిశ్రమలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిని మార్చాలంటే అత్యవసరంగా మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి. రోడ్లు, విద్యుత్, నీరు, పారిశ్రామిక పార్కులు వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. అంతర్జాతీయ స్థాయి మల్టీనేషనల్ కంపెనీలు పరిశ్రమలు స్థాపించేందుకు ఉత్సాహం చూపేలా పన్నురాయితీలు,భూముల కేటాయింపు, శిక్షణా కార్యక్రమాల్లాంటి ప్రోత్సాహక పథకాలు ప్రవేశపెట్టాలి. కనీసం 70 శాతం ద్యోగాలు స్థానికులకే కల్పించాల్సి ఉందే. దీనిపై ఒక స్పష్టమైన పారిశ్రామిక విధానం రూపొందించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## సంతోషం సగంబలం

మనం ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడానికి ప్రయత్నించాలి. సంతోషం సగంబలం అంటారు.ఉమ్మడి కుటుంబాలకు మద్దతు పలకాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. ఆర్థిక, ఇతర సమస్యలతో మనిషి కుదేలవుతాడు. దాంతో ఆనందం ఆవిరవతుందంటే అతిశయోక్తికాదు. ఏదిఏమైనా చిరునవ్వుకు, ఉద్యానవనానికి మనం దూరం కాకూడదు. వ్యసనాలకు స్వస్తి పలుకుతూ సమయానికి తింటూ జీవితంలో కొన్ని నియమాలు తు.చ తప్పకుండాపాటించాలి. ఎనిమిది గంటల నిద్ర అరగంట నడక,పావుగంట వ్యాయామం,పదినిమిషాలుయోగా, ధ్యానం, ఐదు నిమిషాలు నవ్వడం ఇవి అనారోగ్యాన్ని తరిమేస్తాయి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలోఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు,ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయ కక్ష్యలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటిన చెట్లు, మొక్కలపై కూడా చూపిస్తున్నారు.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

23-6Pg5.qxdo/p:23-6Pg5.qxd 1/1/02 7:17 AM Page 1



# ఖొమేనీ వారసులుగా ముగ్గురు సీనియర్ మతపెద్దలు!

**టెహ్రాన్,జూన్ 22:** ఇరాన్‌లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. దేశ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ తన వారసుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ముగ్గురు సీనియర్ మత పెద్దల పేర్లను ఆయన తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే, ఈ వారసుల జాబితాలో ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీకి చోటు దక్కకపోవడం గమనార్హం. ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన ప్రస్తుత తరుణంలో, అమెరికా, ఇజ్రాయెల్ నుంచి వస్తున్న బెదిరింపుల నేపథ్యంలో ఖమేనీ ఈ అనూహ్యమైన చర్య తీసుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది మూడు దశాబ్దాలకు పైగా సాగుతున్న తన పాలన ముగింపునకు ఆయన సిద్ధమవుతున్నారనడానికి సంకేతమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్ అత్యున్నత పదవికి తన వారసులుగా ముగ్గురు సీనియర్ మత పెద్దల పేర్లను ఖమేనీ ప్రతిపాదించినట్లు అమెరిక ఆంగ్లపత్రిక కథనం ప్రచురించింది. గతంలో, దివంగత అధ్యక్షుడు ఇబ్రహీం రైసీని ఖమేనీ వారసుడిగా ప్రచారం జరిగినప్పటికీ, హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణంతో ఆ ఊహాగానాలకు తెరపడింది. ఇప్పుడు, ఖమేనీ సొంత కుమారుడు, తెరవెనుక కీలక వ్యక్తిగా భావిస్తున్న మొజ్తబా పేరు కూడా జాబితాలో లేకపోవడం గమనార్హం. ఇది మూడు దశాబ్దాలకు పైగా సాగుతున్న తన పాలన ముగింపునకు ఖమేనీ సిద్ధమవుతున్నారనడానికి

### జాబితాలో కుమారునికి దక్కనిచోటు



సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా, ఇజ్రాయెల్ నుంచి వస్తున్న తీవ్ర బెదిరింపుల నేపథ్యంలో ఖమేనీ అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఒక రహస్య భూగర్భ బంకర్‌లోకి వెళ్లినట్లు సమాచారం. అన్ని రకాల ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లను నిలిపివేసి, కేవలం ఒక నమ్మకమైన సహాయకుడి ద్వారా మాత్రమే సైనిక కమాండర్లకు సందేశాలు పంపుతున్నట్లు తెలుస్తోంది.ఇటీవల ఇజ్రాయెల్ దాడుల్లో ఐఆర్‌జీసీ ఉన్నతాధికారులు మరణించిన నేపథ్యంలో, తన హత్యకు కుట్ర జరగవచ్చనే ఆందోళనతోనే ఖమేనీ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అర్థమవుతోంది. మొజ్తబా ఖమేనీకి వారసుడిగా అవకాశం దక్కకపోవడం వెనుక, రాజవంశ పాలనను ఖమేనీ వ్యతిరేకిస్తున్నారనే వాదనలకు బలం చేకూరుతోంది. కుటుంబ సభ్యులకు అధికారం కట్టబెట్టడంకంటే, ఇస్లామిక్ రిపబ్లిక్ మతపరమైన, సంస్థాగత పునాదులను కాపాడటమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.వారసుల ఎంపిక, సైన్యంలో కీలక మార్పుల ద్వారా, భవిష్యత్ అసరతను నివారించి, నాయకత్వ కొనసాగింపునకు ఖమేనీ మార్గంసుగమం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ట్రంప్,నెతన్యాహూల నుంచి వచ్చిన పరోక్ష హెచ్చరికలు ఖమేనీలో ఆందోళనలను మరింత పెంచినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఇరాన్ భవిష్యత్తుపై తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి.

## ప్రాణహాని భయంతో రహస్యబంకర్‌లోకి ఖొమేనీ..

**టెహ్రాన్,జూన్ 22:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ బంకర్‌లో దాగిన్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌ను ఆయనను హత మార్చేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలో ఆయన ప్రాణాలకు ముప్పున్న నేపథ్యంలో బంకర్‌లోకి వెళ్లిపోయారు. అయితే, ఎవరూ అనుకోని విధంగా ఆయనకు ఏమైనా హాని జరిగితే తన వారసుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరించాలో నిర్ణయం తీసుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ముగ్గురు సీనియర్ మతాధికారుల పేర్లను ఖరారు చేసినట్లు పేర్కొంది. అలీరేజా అరాఫీ, అలీ అస్గర్ హెజాజీ, హాషీం హుస్సేని బుషారీల్లో ఎవరో ఒకరు సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఖమేనీ ఎక్కడ ఉన్నాడో తెలియకుండా వివరాలో గోప్యంగా ఉంచాలని తనకు దగ్గరలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అత్యవసర యుద్ధ ప్రణాళిక నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. సుప్రీం లీడర్‌గా ఖమేనీ వారసుడిగా మోజ్తాబా ఖమేనీ పేరు సైతం వినిపించింది. తాజాగా ఆయన ఎంపిక చేసిన పేర్లలో తనయుడి పేరు కనిపించలేదు. వాస్తవానికి వారసత్వ రాజకీయాలకు ఖమేనీ పూర్తిగా వ్యతిరేకం. గతంలో కుటుంబ పాలకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలోనే స్పందించడం ప్రస్తావనార్హం. ఇదిలా ఉండగా గతంలో ఖమేనీ వారసుడిగా మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ పేరు బాగా వినిపించింది. కానీ, ఆయన గతేడాది జరిగిన హెలీకాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా ఇటీవల ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఘాటుగా స్పందించారు. ఖమేనీ ఇక బహిరంగంగా బయటకు రాలేదని బంకర్‌లో దాక్కొని ఇజ్రాయెల్ ఆసుపత్రులపై దాడులకు ఆదేశిస్తున్నాడని ఆరోపించారు. ఇది యుద్ధ నేరమని ఖమేనీ దీనికి మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఖమేనీని లక్ష్యంగా చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ దళాలు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# 14కోట్లు దాటిన బిజెపి సభ్యత్వాలు

## పార్టీలో తొలి క్రియాశీల సభ్యుడిగా చేరడం గర్వంగా ఉంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 22:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మరో మరోరికార్డు సాధించింది. పార్టీ ప్రాథమిక సభ్యుల సంఖ్య 14 కోట్లు దాటినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ప్రకటించారు. ఈ ఘనత సాధించడం వెనుక బూత్ స్థాయి కార్యకర్తల కృషి ఎంతో ఉందని ఆయన కొనియాడారు. ఈ విషయంపై బీఎల్ సంతోష్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ "భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం 14 కోట్ల మార్కును దాటింది. ఇది గొప్ప విజయం. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త కృషి అమోఘం. మేము భారీ ప్రచార కార్యక్రమాలను నిలిపివేసినప్పటికీ, బూత్ స్థాయి కార్యకలాపాల ద్వారా 14 కోట్ల సభ్యత్వ మార్కును దాటగలిగామని తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీ దేశవ్యాప్త యాక్టివ్ సభ్యత్వ ప్రచారంలో తొలి క్రియాశీల సభ్యుడిగా చేరిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం, బీజేపీ జాతీయఅధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ సభ్యత్వ ప్రచార కన్వీనర్ వినోద్ తావ్డే సమక్షంలో జరిగింది. ఇది పార్టీ చేపట్టిన సంఘటన్ పర్వ్ సభ్యత్వ ప్రచారం2024లో తదుపరి దశగా ప్రారంభమైంది. ఆ సమయంలో ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను ఎక్స్‌లో పంచుకుంటూ, బీజేపీలో తొలి యాక్టివ్ సభ్యుడిగా చేరడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. క్రియాశీల సభ్యుడు కావడానికి ఉండాల్సిన అర్హతలను కూడా ప్రధాని మోదీ వివరించారు. ఒక కార్యకర్త యాక్టివ్ సభ్యుడిగా అర్హత సాధించాలంటే ఒకబూత్ లేదా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కనీసం 50 మంది కొత్త సభ్యులను నమోదు చేయించాలి. దీనివల్ల వారు మండల కమిటీ,పార్టీలో ఉన్నత స్థాయి పదవులకు పోటీ చేయడానికి అర్హులవుతారు. భవిష్యత్తులో పార్టీకి వివిధ హోదాల్లో సేవలందించేందుకు ఈ కార్యకర్తలకు విస్తృత అవకాశాలు కల్పిస్తామని ప్రధాని తెలిపారు. బీజేపీ జాతీయ సభ్యత్వ ప్రచారాన్ని తొలుత గత ఏడాది సెప్టెంబర్ 2న పార్టీ కేంద్ర కార్యాలయ విస్తరణ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రారంభించారు. సంఘటన్ పర్వ్ సభ్యత్వ ప్రచారం2024 పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 2024 అక్టోబర్ 15 నాటికి సభ్యుల సంఖ్య తొమ్మిది కోట్లు దాటింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే బీజేపీ రెండు కోట్ల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు ఆ పార్టీ పేర్కొంది. సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదటి, రెండవ దశలు ముగియడంతో పార్టీ క్రియాశీల సభ్యత్వ సంఖ్యను మరింత పెంచే లక్ష్యంతో మూడవ దశ ప్రారంభమైంది.

# ఇరాన్‌పైకి అమెరికా వదిలింది పాతకాలం టోమ్‌హాక్ క్షిపణులే..

**న్యూయార్కు, జూన్ 22:**ప్రపంచవ్యాప్తంగా దేశాలు సూపర్‌సోనిక్, హైపర్‌సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో పోటీ పడుతున్న ప్రస్తుత తరుణంలో, అమెరికా మాత్రం కొన్ని దశాబ్దాలుగా ఒక సబ్‌సోనిక్ క్షిపణిపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అదే టోమహాక్ క్రూయిజ్ క్షిపణి. గతంలో ఇరాక్ యుద్ధంలో అమెరికా ప్రయోగించిన తొలి ఆయుధం కూడా ఇదే కావడం గమనార్హం. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి బంకర్ బస్టర్ బాంబుల గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా, టోమహాక్ క్షిపణి పని తాను నిశ్శబ్దంగా పూర్తి చేసింది. సుమారు మూడు దశాబ్దాలకు పైగా అనేక యుద్ధాల్లో అమెరికా సైన్యం అత్యధికంగా విశ్వసించిన ఆయుధాల్లో టోమహాక్ ఒకటి. ఇరాక్, సిరియా, లిబియా, గల్ఫ్ దేశాలు, యెమెన్ వంటి అనేక సమస్యాత్మక ప్రాంతాల్లో అమెరికా ఈ క్షిపణిని విరివిగా ఉపయోగించింది. ప్రయోగించిన ప్రతీసారి ఇది తన లక్ష్యాలను విజయవంతంగా ఛేదించిందని నివేదికలు తెలియజేస్తున్నాయి. టోమహాక్ మిస్సైల్‌ను



సముద్రంలోని యుద్ధనౌకలు, జలాంతర్గాముల నుంచి శత్రువుల భూస్థావరాలపైకి ప్రయోగించేలా రూపొందించారు. దీని తయారీ ఆలోచన 1970లలో ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో తెరపైకి వచ్చింది. జనరల్ డైనమిక్స్ సంస్థ దీనిని అభివృద్ధి చేయగా, 1983 నాటికి ఇది అమెరికా సైనిక దళాల అమ్ములపొదిలో చేరింది. బూస్టర్‌ను మినహాయిస్తే, ఈ క్షిపణి పొడవు 5.6 మీటర్లు ఉంటుంది. ఇది సుమారు 1600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. గంటకు 880 కిలోమీటర్ల వేగంతో (సబ్‌సోనిక్) ప్రయాణిస్తుంది. భూ ఉపరితలానికి కేవలం 30నుంచి 35 మీటర్ల ఎత్తులో ప్రయాణించే సామర్థ్యం ఉండటం వల్ల, ఇది లక్ష్యానికి అత్యంత సమీపంగా వచ్చే వరకు శత్రు రాడార్లు దీనిని గుర్తించడం కష్టం. అందువల్లే ఇది చాలా యుద్ధాల్లో నమ్మకమైన అస్త్రంగా పేరుతెచ్చుకుంది. ఈ క్షిపణి సుమారు 450 కిలోల బరువైన సంప్రదాయ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. అమెరికా వద్ద ఉన్న 140 యుద్ధనౌకలు, జలాంతర్గాములలో దీనిని ప్రయో గించే ఏర్పాట్లు ఉన్నాయంటే, దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. ఇరాక్‌పై అమెరికా చేపట్టిన ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్ యుద్ధంలో, బాగ్దాద్ నగరంపై ప్రయోగించిన మొట్టమొదటి ఆయుధం టోమహాక్ క్షిపణే. మొత్తం 42 రోజులపాటు సాగిన ఈ యుద్ధంలో అమెరికా మొత్తం 297 టోమహాక్ క్షిపణులను ప్రయో గించగా, వాటిలో 282 క్షిపణులు తమ లక్ష్యా లను కచ్చితంగా తాకాయి. కొన్నిసార్లు చాలా ఎక్కువ ఎత్తు నుంచి, మరికొన్నిసార్లు తక్కువ ఎత్తు నుంచి ప్రయాణిస్తూ ఇవి శత్రువులను గందరగోళానికి గురిచేసి బాగ్దాద్‌పై విరుచుకు పడ్డాయి. ఒక్కో టోమహాక్ క్షిపణి ఖరీదు సుమారు 2మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఈ క్షిపణిలో అత్యంత ఆధునాత నమైన స్మార్ట్ నేవిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. జీపీఎస్, ఇనర్షియల్ నేవిగేషన్ సిస్టమ్ (ఐఎన్ఎస్) వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇది ఉపయోగించుకుంటుంది.అంతేకాకుండా, దీనిలో ఉండే టెర్రైన్ కాంటూర్ మ్యాచింగ్ వ్యవస్థ, ముందుగా లోడ్ చేసిన మ్యాపులను అనుస రిస్తూ, భూమిపై వాస్తవంగా ఉన్న చిత్రాలను పోల్చుకుంటూ లక్ష్యం వైపు కచ్చితత్వంతో దూసు కెళ్తుంది. అత్యాధునిక డేటా లింక్‌లు కూడా దీనికి ఉండటం వల్ల, ప్రయాణ మార్గమధ్యంలో దీని దిశను మార్చవచ్చు లేదా అవసరమైతే మిషన్‌ను రద్దు చేసే సౌలభ్యం కూడా ఉంది.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు అమెరికా వత్తాసు



**జెరూసెలెం,జూన్ 22:** ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇరుదేశాలపై మిస్సైళ్లతో దాడులు చేసుకుంటున్నాయి. అయితే, అమెరికా జోక్యం తప్పదన్న చర్చలు గత కొద్దిరోజులుగా సాగుతున్నాయి. చివరకు అదే నిజమైంది. శనివారం అర్ధరాత్రి అనంతరం అమెరికా వైమానిక దళాలు ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై భీకర దాడులకు పాల్పడ్డాయి. దీంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడుల విషయాన్ని ప్రకటించారు. ఫోర్డో, నాటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై దాడులకు బీ2 స్టెల్త్ బాంబర్‌ను వినియోగించినట్టు తెలిపారు. ఫోర్డోలోని భూగర్భ అణు స్థావరాన్ని ధ్వంసం చేసేందుకు ఆరు బంకర్ బస్టర్ బాంబులను వాడినట్టు వెల్లడించారు. నాటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడికి 30 టొమాహాక్ క్షిపణులను ప్రయోగించినట్టు చెప్పారు. అమెరికా వాయుసేనకు చెందిన బీ2 స్టెల్త్ బాంబర్ ఓ ప్రత్యేకతలు గల యుద్ధ విమానం.1989లో తొలిసారిగా అమెరికా ఈ బాంబర్‌ను వాడింది. గత మూడు దశాబ్దాలుగా అమెరికా స్టెల్త్ సాంకేతికతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ విమానం శత్రుదేశాల రాడార్లను కనిపించకుండా దాడులు చేయడం దీని ప్రత్యేకత. ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన విమానాల్లో ఇది ఒకటిగా ఉండటం విశేషం. నార్త్రప్ గ్రమ్మన్ అనే అమెరికా సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. ఇది భూగర్భంలో ఉన్న స్థావరాలను సైతం విజయవంతంగా ధ్వంసం చేసే సామర్థం ఉంటుంది. దీనికి చాలా తక్కువ రాడార్ సిగ్నల్ ఉంటుంది. చిన్న పక్షి మాదిరిగా కనిపిస్తుంది. 6వేల నాటికల్ మైల్స్ దూరం ప్రయాణించగలదు. శక్తివంతమైన ఆయుధాలను మూసుకెళ్లగల సత్తా దీనికి ఉన్నది. ఆయుధాలను మోసుకెళ్లగలదు. ఇరాన్‌పై ఎందుకు బీ2 బాంబర్‌ను ఉపయోగించారు. ఇజ్రాయెల్ ఇప్పటికే ఇరాన్ అణు స్థావరాలపై దాడులకు పాల్పడింది. అవి భూగర్భంలో ఉండడంతో పెద్దగా నష్టం జరుగలేదు. కానీ, భూగర్భ నిర్మాణాలను ధ్వంసం చేయగల సామర్థం ఇజ్రాయెల్ వద్ద లేదు. ఇలాంటి తరుణంలో అమెరికా రంగప్రవేశం చేసింది. ప్రత్యేకంగా భూగర్భ స్థావరాల కోసం రూపొందించిన 30వేల పౌండ్ల మాసివ్ ఓర్డినెన్స్ పెనెట్రేటర్ (బంకర్ బస్టర్ బాంబులు) బీ2బాంబర్ ద్వారా ప్రయోగించింది. బంకర్‌బస్టర్లు భూగర్భంలో ఉన్న గుహలను, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకునే శక్తివంతమైన బాంబులు. ఇవి జీపీఎస్ ఆధారంగా పని చేస్తాయి. అధిక భద్రత కలిగిన ప్రాంతాల్లోనూ వీటిని ఉపయోగించి ఖచ్చితంగా దాడి చేయొచ్చు. అమెరికా దాడులతో పశ్చిమా సియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అమెరికా ప్రత్యక్షంగారంగంలోకి దిగడం, అణు కేంద్రాలపై గగనతల దాడులు జరగడం ప్రపంచానికే ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## తరగతి గదిలోనే టీచర్ గురకనిద్ర!

### విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు

**జల్నా,(మహారాష్ట్ర,)జూన్ 22:** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యార్థులందరూ ఉండగానే నిద్రపోయిన ఘటన మహారాష్ట్రలో వెలుగు చూసింది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సంబంధిత అధికారి విచారణకు ఆదేశించారు. మహారాష్ట్రలోని జాల్నా జిల్లా గడేగావన్ గ్రామంలో ఉన్న మరాఠీ మీడియం జిల్లా పరిషత్ పాఠశాలలో వీకే ముండే అనే వ్యక్తి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన తరగతి గదిలో విద్యార్థులు పాఠాలు చదువుకుంటుండగా, ఆయన కుర్చీలో వెనక్కి వాలి, కాళ్లు బల్లపై పెట్టి గురక పెడుతూ గాఢ నిద్రలో మునిగిపోయారు. ఆ సమయంలో సుమారు 15 నుంచి 20 మంది విద్యార్థులు తరగతి గదిలోనే ఉన్నారు. ఈ దృశ్యాన్ని ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో అది వైరల్ అయింది. వీడియో తీస్తున్న వ్యక్తి ఒక విద్యార్థిని మాస్టారు ఎంతసేపటి నుంచి నిద్రపోతున్నారని అడగ్గా,



ఆ చిన్నారి తడబడుతూ అరగంట నుంచి అని సమాధానం చెప్పడం వీడియోలో వినిపిస్తోంది. కాసేపటికి నిద్రలేచిన ఉపాధ్యాయుడు ముండే ఒళ్లు విరుచుకుంటూ తాను పట్టుబడ్డానన్న భావన ఏమాత్రం లేకుండా చాలా మామూలుగా కనిపించడం గమనార్హం. ఈ ఘటనపై జోనల్ విద్యాధికారి సతీష్ షిండేకు ఫిర్యాదు అందింది. దీనిపై ఆయన స్పందిస్తూ సంఘటనపై విచారణ జరిపిస్తాం, నిజానిజాలు తేలిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఈ ఉదంతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య యొక్క నాణ్యతపై మరోసారి విస్తృత చర్చకు దారితీసింది.

## ఉగ్రవాదులకు సాయంచేశారని ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**శ్రీనగర్,జూన్ 22:** జమ్మూకశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 22న ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు పోగొట్టుకున్న సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఈ దారుణ మారణకాండలో పాల్గొన్న ఉగ్రవాదుల జాడ కనిపెట్టేందుకు నిఘా వర్గాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. తాజాగా, ఈ దాడికి కారకులైన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించి అమానుష చర్యలకు సహకరించిన ఇద్దరు వ్యక్తులను ఆదివారం ఉదయం జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అరెస్టు చేసింది. నిందితులు పహల్గామ్‌లోని బాట్‌కోట్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌గా ఎన్ఐఎ గుర్తించింది. వీరిద్దరూ పాకిస్థాన్ కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులకు ఆశ్రయం, ఆహారం, రవాణా వంటి అవసరాలు తీర్చి బైసరన్ లోయలో మారణకాండకు సహకరించినట్లు ఎన్ఐఎ తెలిపింది. నిందితులు పహల్గామ్ దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పేర్లు వెల్లడించడంతో కేసులో కీలక పురోగతి సాధించినట్లయింది. ఈ కేసులో ఎన్ఐఎ అధికారులు ఇప్పటివరకూ 2000ల మందికిపైగా సాక్షులను విచారించారు. అరెస్టయిన పర్వేజ్, బషీర్ పహల్గామ్ దాడిలో పాల్గొన్న ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల పేర్లను వెల్లడించారు. వారంతా నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్యీటీ) కోసం పనిచేస్తున్న పాక్ దేశీయులు. దాడికి ముందు నిందితులు ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని సీజనల్ గుడిసెలో ఆశ్రయం కల్పించారు. ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ఘోర విషాదంపై ఇంకా దర్యాప్తులు కొనసాగుతున్నాయి.

# ఉగ్రచర్యలు ప్రోత్సహిస్తున్న ఇద్దరు వ్యక్తుల ఆస్తులు జప్తు

**శ్రీనగర్, జూన్ 22:** పాకిస్థాన్ పారిపోయి అక్కడి నుంచి జమ్మూ కాశ్మీర్‌తోపాటు పాక్ సరిహద్దు ప్రాంతంలో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న ఇద్దరు వ్యక్తుల స్థిరాస్తులను కోర్టు ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర పోలీసులు సీజ్ చేశారు. 2003లో హంద్వారాలో మహమ్మద్ షఫీ బారా, జీ హెచ్ ముస్తాఫాలు ఉగ్రవాద చర్యలకు పాల్పడ్డారు. హంద్వారా, మూన్‌బాల్ వాసులైన వీరిద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం వీరిద్దరు పాకిస్థాన్‌కు పారిపోయారు. వీరిపై కొనేళ్లుగా కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఆ క్రమంలో జూన్ 20వ తేదీన కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వీరిద్దరి ఆస్తులను సీజ్ చేయాలంటూ జమ్మూ కశ్మీర్ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షఫీ బారా, ముస్తాఫాల ఆస్తులను పోలీసులు సీజ్ చేశారు. సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతలు రేకెత్తించేందుకు వీరిద్దరు ఉగ్రవాద చర్యలను చాలా కాలంగా ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ఆ ప్రాంతంలో ఉగ్రవాద చర్యల్లో వీరిద్దరి ప్రమేయం బలంగా ఉందనే ఆరోపణలు సైతం ఉన్నాయి. మరోవైపు ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ప్రముఖ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఉగ్రదాడి ఘటనకు కర్త, కర్మ, క్రియ అంతా పాకిస్థానేనని భారత్ భావించింది. ఆ క్రమంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో పాక్‌తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. అలాగే పాక్ సైతం సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం సరిహద్దు వెంబడి రాష్ట్రాలే లక్ష్యంగా పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులు నిర్వహించింది. వీటిని భారత్



తిప్పికొట్టింది. ఇక పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లే లక్ష్యంగా భారత సైనిక బలగాలు దాడులు చేయడంతో పొరుగుదేశం పాక్ కాళ్ల బేరానికి దిగింది.తర్వాత సరిహద్దుల వద్ద కొన్ని చెదురు మదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లోనే కాకుండా సరిహద్దు ప్రాంతంలో సైతం ఉగ్రవాద దాడులు జరగడం లేదు. ఇది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్లే సాధ్యమైందనే చర్చ జరుగుతోంది. కోర్టు తాజా తీర్పుతో ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న వారి ఆస్తులు సీజ్ చేయడం వల్ల కూడా భవిష్యత్తులో ఈ తరహా చర్యలకు ఆస్కారమే ఉండదనే భావన జమ్ముకాశ్మీర్ ప్రజల్లో వ్యక్తం అవుతోంది.



బోర్నో,(నైజీరియా),జూన్ 22: నైజీరియాలోని బోర్నోలో జరిగిన ఓ ఆత్మాహుతి దాడి స్థానిక ప్రజలను తీవ్ర దుఃఖంలో ముంచేసింది. ఈ దాడిలో దాదాపు 12 మంది ప్రాణాలు

## బోర్నో మార్కెట్‌లో ఆత్మాహుతి దాడి:12 మంది మృతి, 30 మందికిపైగా గాయాలు

కోల్పోయారు. మరో 30 మంది గాయపడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. బోర్నోలోని ఫిష్ మార్కెట్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి స్థానికులలో తీవ్ర భయాందోళనను రేపింది. బోర్నో పోలీస్ అధికారిగా వ్యవహరించే నహుం కెనత్ దాసో ఈ ఘటనపై వివరాలను అందించారు. ఒక మహిళ ఆత్మాహుతి పేలుడు పరికరాన్ని తన శరీరానికి కట్టుకొని చేపల మార్కెట్ ప్రాంతంలోకి చొరబడి ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిపారు. బోర్నో నైజీరియాలోని ఉత్తర భాగంలో ఉన్న ఒక కీలక ప్రాంతం. ఇది బోకో హరామ్ అనే ఉగ్రవాద గ్రూప్ దాడులకు కేంద్రంగా మారింది. గత 16 సంవత్సరాలుగా ఈ ప్రాంతం బోకో హరామ్ ఉగ్రవాద కార్యకలాపాల నుంచి తీవ్రంగా బాధపడుతోంది. ఈ దాడులు అనేక అనర్థాలకు కారణమయ్యాయి. ప్రాణనష్టంతోపాటు కోట్లాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బోకో హరామ్ గ్రూప్ దాదాపు 2009 నుంచి బోర్నోలో తీవ్రవాద కార్యకలాపాలను కొనసాగిస్తోంది. వీరి దాడుల వల్ల వేలాది మంది చనిపోయారు. రెండు మిలియన్లకు పైగా ప్రజలు ఇళ్లను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గాయపడిన వారికి వైద్య సహాయం అందించేందుకు స్థానిక ప్రభుత్వం సకాలంలో స్పందిస్తున్నప్పటికీ, బోర్నో వంటి ప్రాంతాలలో అత్యవసర సేవలు నెమ్మదిగా కొనసాగుతున్నాయి. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్స్ బాధితులను ఆస్పత్రికి తరలించి వారిని ఆదుకునేందుకు కృషి చేస్తున్నాయి. ఈ దాడులు నైజీరియా వ్యాప్తంగా అనేక ప్రశ్నలను రేకెత్తిస్తాయి. ముఖ్యంగా భద్రతా చర్యలు, ప్రభుత్వ పోరాటం పట్ల బోర్నో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేసి ఇలాంటి దాడులను కట్టడి చేయాలని కోరుతున్నారు.

## బీహార్ గబ్బర్‌సింగ్ లాలూప్రసాద్ యాదవ్

### ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం సామ్రాట్‌చౌదరి

**పాట్నా,జూన్ 22:** ఆర్జేడి అధినేత మాజీ సీఎం లాలూప్రసాద్‌యాదవ్‌పై బీహార్ డిప్యూటి సిఎం బిజెపి నాయకుడు సామ్రాట్‌చౌదరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లాలూను బీహార్ గబ్బర్‌సింగ్ అవినీతికి ప్రతీక అన్నారు. గబ్బర్‌సింగ్ అంటే షోలే చిత్రంలో విలన్‌పేరు అదే. ఆపేరును ఉచ్ఛరిస్తూ సామ్రాట్‌చౌదరి ఈ సారి బీహార్ ఎన్నికల్లో ఆయన ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. లాలూప్రసాద్ యాదవ్ బీహార్ గబ్బర్ సింగ్. రాజకీయాల్లో ఆయన చురుగ్గా ఉన్నంతవరకూ ప్రజలు ఆయనకు భయపడుతూనే ఉంటారు. ఆయన అవినీతికి ప్రతీక అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని సామ్రాట్ అన్నారు. ఆర్జేడి మొత్తంనేరస్థులతో నిండిపోయిందన్నారు. లాలూ కుటుంబం అవినీతిపరులతోనే నిండిందన్నారు. బీహార్‌ను లాలూకుటుంబం లూటీ చేసిందని, రాబోయే ఎన్నికల్లో ఆర్జేడి అవమానకరమైన రీతిలో ఓటమి పాలవుతుందన్నారు. ప్రధాని మోడీ సీఎం నితీష్‌కుమార్‌ల ఆధ్వ



ర్యంలో బీహార్‌ప్రగతిపథంలో పయనిస్తోందన్నారు. 2025-2030 మధ్యకాలంలో బీహార్ పారిశ్రామిక హబ్‌గా మారుతున్నదన్నారు. రాష్ట్రంలోని అభివృద్ధిని విమర్శిస్తున్నవిపక్షాలు పట్నా ఎయిర్‌పోర్టు, గంగాపథ్, పాట్నా బక్సర్‌రోడ్డు, పాట్నా ముజఫర్‌పూర్ రోడ్లు చూడాలని అన్నారు. ఇతరమౌలిక వనరుల న్నింటినీ కూడా ఎన్డీయే కూటమి సర్కారు నెరవేర్చిందన్నారు.

23-6Pg6exHMNWJQE.qxd:23-6Pg6exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1



## 61266 పాఠశాలల్లో 'యోగాంధ్ర'విజయవంతం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 61266 పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు సమగ్రశిక్షా ప్రాజెక్టుడైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 60లక్షల మంది విద్యార్థులు , ఉపాధ్యాయులు , సిబ్బంది పాఠశాలలు యాజ మాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారుయోగాను పాఠశాలలో తప్పని సరిచేయాలనే దిశలో ఆలోచన జరుగుతుందన్నారు.వ్యాయమ విద్యా బోధనలో ఇదొకంశంగా ఉంచే అవకాశం ఉందన్నారు.

## సింగయ్య మరణంపై క్షుద్ర రాజకీయాలు

### మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం

### ప్రైవేటు వాహనం ఢీకొట్టిందని ఎస్పీ చెప్పారు

### ప్రజలను తప్పదోవ పట్టించేలా ఎల్లో మీడియా

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ అనుకూల ప్రసార,ప్రచురణ మాధ్యమాలు ప్రజలకు వాస్తవాలను చెప్పడానికి బదులు సీఎం చంద్రబాబుకు దాసోహమై నిత్యం తన అబద్ధపు రాతలతో వైయస్ జగన్ వ్యక్తిత్వహననమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే అభిమాని చనిపోతే, ఆ మరణంపై ఏ మాత్రం మానవత్వం లేకుండా ఎల్లో మీడియా క్షుద్రరాతలతో వైయస్ఆర్‌సీపీపై విషం చిమ్ముతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పర్యటనలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో వున్న కూటమి ప్రభుత్వ కుట్రలకు ఎల్లో మీడియా కూడా భాగస్వామిగా మారిందని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే. వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా దురదృష్టవశాత్తు వెంగళాయపాలేనికి చెందిన సింగయ్య అనే వ్యక్తి యాక్సిడెంట్ లో చనిపోగా, సత్తెనపల్లిలో జయవర్ధన్‌రెడ్డి అనే యువకుడు వడదెబ్బ కారణంగా గుండెపోటుకు గురై మృతిచెందారు. జగన్ వాహనంగాని,కాన్వాయ్ వాహనాలుగాని సింగయ్యను ఢీకొట్టలేదని ఎస్పీ స్వయంగా వెల్లడించారు. కాన్వాయ్‌కి ముందు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఆయన ప్రమాదానికి గురైనట్టు ఎస్పీ ధ్రువీకరించారు. దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదాన్ని కూడా రాజకీయం చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. వైయస్ జగన్ పర్యటన కోసం సింగయ్యతోపాటు మరో 40 మందిని మా పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి బాలసాని కిరణ్ కుమార్ తీసుకొచ్చినట్టుగా రాసిన స్టేట్‌మెంట్ మీద సంతకం పెట్టమని సింగయ్య మృతదేహానికి పోస్టుమార్టం సమయంలో ఆయన భార్యను పోలీసులు ఒత్తిడి చేశారు. పోలీసులు రాసి తీసుకొచ్చిన తప్పుడు స్టేట్‌మెంట్ పై ఆ సమయంలో అక్కడే ఉన్న పార్టీ నాయకులమంతా అడ్డం తిరగడంతో పోలీసులు సింగయ్య భార్య, ఆమె బంధువులు ఇచ్చిన స్టేట్‌మెంట్ రికార్డు చేసుకుని వెళ్లిపోయారు. లేదంటే దీన్ని హత్యకేసుగా చిత్రీకరించి ఎవరో ఒకర్ని ఇరికించాలన్న కుట్ర అప్పుడే జరిగింది. ఎవరికో ప్రమాదం జరిగితేనే తట్టుకోలేని జగన్, మా కార్యకర్త సింగయ్య చనిపోతే ఎలా వదిలేస్తారనుకున్నారు? ఆయన కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా నిలిచింది.

ఇప్పటికే వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 లక్షల చెక్కును పార్టీ తరఫున వారి కుటుంబానికి అందజేయడం కూడా జరిగింది. సత్తెనపల్లి పర్యటన విజయవంతం కావడంతో దాని మీద ఇప్పటికే మా నాయకులు గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మీద కేసులు పెట్టారు. నాకు కూడా నిన్న రాత్రి నోటీసులు ఇచ్చి వెళ్లారు. చంద్రబాబుని జైల్లో పెట్టామనే కక్షతో ఇప్పుడు వైయస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులందర్నీ లోకేష్ జైళ్లకు పంపుతున్నాడు. ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదని రాంబాబు పేర్కొన్నారు.

## జగన్ ప్రచారం కోసం ప్రజల ప్రాణాలు గాల్లో కలుపుతున్నారు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ప్రచారం కోసం ప్రజల ప్రాణాలు గాల్లో కలుపుతున్నారని, ప్రజల్లో తనకు ఆదరణ ఉందని చూపించుకోవటం కోసం అమాయక ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడటంలేదని ఇంధనశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలుగా తాము రోజూ ఎంతో మందిని పరామర్శిస్తుంటామని జగన్‌లా ఎవ్వరూ ప్రచారం కోరుకోవట్లేదని అన్నారు. జరిగిన ఘటన పట్ల జగన్‌లో కనీసం పశ్చాత్తాపం కూడా లేదు.. పార్టీకి ఇంకా బలం ఉందని చూపించుకునే ప్రయత్నంలో ప్రజల ప్రాణాలు కూడా లెక్క చేయరా జగన్ అంటూ మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. బెట్టింగ్ ఆడి డబ్బులు పోగొట్టుకుని చనిపోయిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి మరో రెండు నిండుప్రాణాలు బలితీసుకున్నారని మండిపడ్డారు. జగన్ కాన్వాయ్ ఢీ కొన్న వెంటనే సింగయ్యను ఆసుపత్రికి తరలించి ఉంటే అతని ప్రాణం నిలబడేదన్నారు. రోడ్డు పక్కన వెళ్తూ ప్రమాదవశాత్తు ఎవరైనా పడిపోతేనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలిస్తుంటామని అలాంటిది సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో ఢీ కొట్టటమే కాకుండా రోడ్డు పక్కకు ఈడ్చేసి వెళ్లిపోవడం మానవత్వం లేకపోవటమేనని మంత్రి విమర్శించారు. చేసిన పనికి కనీసం పశ్చాత్తాపం కూడా లేదని మండిపడ్డారు. పోలీసులు శాంతి భద్రతల సమస్య అని ముందే చెప్పినా, మాజీ మంత్రులు పోలీసులతో గొడవలకు దిగటం ఎంత వరకు సమంజసమని మంత్రి

## అంబేద్కర్‌కు భారత రత్న ఇచ్చి గౌరవించింది బిజెపినే: ఎంపి పురందేశ్వరి



**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా గమ్యంగా పెట్టుకున్నారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం విజయవాడలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి, పాతూరి నాగభూషణం, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలని, వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశమని, అందరికీ సంక్షేమం, దేశం అభివృద్ధి సాధించడమే వికసిత్ భారత్ లక్ష్యమని ఆమె అన్నారు. రైతులు, యువత, మహిళలను అభివృద్ధి పథంలో నడపాలని, యువతకు వివిధ రూపాల్లో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయూతను ఇస్తున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. వాజ్‌పేయి హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చారని, ఆయన నడయాడిన నేల, నివాసం ఉన్న ప్రదేశాలను బీజేపీ ప్రభుత్వం పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందని పురందేశ్వరి అన్నారు. కాంగ్రెస్ అంబేద్కర్ పేరు చెప్పి రాజకీయం చేసిందని.. అంబేద్కర్ కోసం అసలు కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ జమానా నుంచి కాంగ్రెస్ వాళ్లు అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చారని.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేను ప్రధాని అయ్యానన్ని మోదీ గర్వంగా చెప్పుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని 22 సార్లు సవరించినా.. అది ప్రజల కోసమేనని చెప్పారు. ప్రభుత్వాలను కూలదోయడానికి, వాక్ స్వాతంత్ర్యం హరించడానికి రాజ్యాంగాన్ని మార్చలేదని, ఎస్సీ మోర్చా సమావేశం ద్వారా ఈ పరిణామాలను తాము ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. యోగా డే సందర్భంగా రెండు గిన్నిస్ రికార్డులు ఏపీకి దక్కడం ఆనందంగా ఉందన్నారు. 23వ తేదీన శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా నివాళులు అర్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ దివస్‌తో పాటు, తల్లి పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమం చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమ్మేళనాలు చేపట్టి ప్రజలకు అన్ని విషయాలు వివరిస్తామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ప్రధాని మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు పెట్టుకునే అవకాశం కల్పించారని, డ్రోన్‌ల కొనుగోలుకు పది లక్షలు ఉంటే.. అందులో ఎనిమిది లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, రెండు లక్షలతో వ్యవసాయానికి ఈ డ్రోన్‌లు వాడుకోవచ్చునని ఆమె అన్నారు. రైతుల కోసం ప్రతియేడాది రూ. 6 వేలు కేంద్రం ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అదనంగా డబ్బులు ఇస్తోందని పురందేశ్వరి అన్నారు. ఫసల్ భీమా యోజన ద్వారా రైతులకు సహకారం అందిస్తోందని, రైతు సుభిక్షంగా ఉంటే.. దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. బీసీ కమిషన్‌కు చట్ట బద్దత ఇచ్చి, బీసీ కులాలకు అండగా నిలిచారన్నారు. ఎస్సీ కులాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తోందని, బీజేపీ అంటే ఎస్సీలకు వ్యతిరేకం అని విపక్షాలు ప్రచారం చేశాయని.. అయినా ప్రజలు మోదీ సమర్థవంతమైన పాలనను నమ్మారని అన్నారు. అంబేద్కర్‌ను గౌరవించిన ఏకైక పార్టీ, ఆయన ఆశయాలను అమలు చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని పురందేశ్వరి పేర్కొన్నారు.

## వివాదాల్లో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### టిడిపి అధిష్ఠానం సీరియస్



**అనంతపురం, జూన్ 22, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా గుంతకల్ శాసనసభ్యుడు, మాజీమంత్రి గుమ్మనూరు జయరాం వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నాడు. సంచలనం కోసం నోటి దూలతో తనదైన శైలితో విమర్శలు చేస్తూ సమస్యలు కొని తెచ్చుకుంటున్నాడు. నేను చెప్పిందే వేదం నేను చేసేది శాసనం అనే రీతిలో ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నాడని సొంత పార్టీలో కూడా అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో స్థానిక జర్నలిస్టులపై విరుచుకుపడ్డాడు. ఇప్పుడే ఏమైనా ఉంటే అడగండి. నేను వెళ్ళిపోయిన తర్వాత నీ ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడుకోబెట్టాల్సి వస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జర్నలిస్టులపై హెచ్చరికలు చేశారు. ఈ సంఘటనపై అప్పుడు జర్నలిస్ట్ సంఘాలు మండిపడ్డాయి.. తాజాగా గుంతకల్లు నియోజకవర్గం గుత్తిలో స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలపై చర్చించేందుకు జరిగిన సమావేశంలో కూడా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనదైన శైలిలో నియంతృత్వ ధోరణితో వైసీపీ వారిపై వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యవాదులు తప్పుపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి వారు ఎవరు నామినేషన్లు వేయరాదు. ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా టిడిపి జెండా కప్పుకొని పార్టీలో చేరాల్సిందే, అట్లు చేయకపోతే పోలీస్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మంత్రి నారా లోకేష్ ఏమైనా రెడ్ బుక్కు పక్కన పెడతారేమోగానీ గుంతకల్లు నియోజకవర్గంలో సరి కొత్త రెడ్ బుక్కును ఓపెన్ చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి కార్యకర్తల సమావేశంలో హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే కర్నూలు జిల్లా చిప్పగిరి నుంచి 2005లో జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. 2009లో ఆలూరు నుంచి ప్రజారాజ్యం తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఆలూరు స్థానం నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019లో తిరిగి అదే స్థానం నుంచి వైసీపీ తరుపున గెలుపొంది వైసీపీ ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా పనిచేశారు. 2022 ఏప్రిల్‌లో రాష్ట్ర మంత్రివర్గం లో మార్పులు చేస్తే చాలామంది ఎమ్మెల్యేను పక్కన పెట్టినా ఈయనకు మళ్ళీ రాష్ట్ర పరిశ్రమశాఖ మంత్రిగా వైసీపీ ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. 2024 ఎన్నికలకు ముందు వివిధ పార్టీ సర్వేల ఆధారంగా ఆలూరు టికెట్ బదులు కర్నూల్లో లోక్‌సభ టికెట్ ఇవ్వాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. వైసిపిలో తనకు ఆలూరు టికెట్ దక్కదని తెలుసుకున్న గుమ్మనూరు జయరాం ఎన్నికల సమయంలో టిడిపిలో చేరి గుంతకల్ టికెట్ తెచ్చుకొని అందర్నీ ఆశ్చర్యపరిచారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎన్నికల సునామీలో గుమ్మనూరు జయరాం గుంతకల్ నుంచి గెలుపొందారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు ఎమ్మెల్యే, ఆయన సోదరుల వ్యవహార శైలి స్థానికంగా పలువురు టిడిపి కార్యకర్తలు,నాయకులకు కూడా మింగుడు పడటం లేదు.. తాజా గా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం వ్యవహార శైలి, వివాదాస్పద వ్యాఖ్యలపై టిడిపి అధిష్టానం కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలియ వచ్చింది. ప్రజల్లో పార్టీకి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించవద్దని పార్టీ అధిష్టానం వర్గం తరఫున ఎమ్మెల్యే జయరాంకు క్లాస్ తీసుకున్నట్టు తెలిసింది.. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇటీవల వైసీపీ వారిపై చేసిన వ్యాఖ్యలు పై అనంతపురం జిల్లా లో పలువురు వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఖండిస్తూ ఎమ్మెల్యే వ్యవహారి శైలిని తప్పు పట్టారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీమంత్రి సాకే శైలజనాథ్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి తదితరులు వేరువేరుగా ఎమ్మెల్యే గుమ్మనూరు వ్యాఖ్యలను ఖండించారు.

## మద్యం అమ్మకాలపై ఆశలు.. కల్తీలపై కన్నెర్ర

### బోనాల జాతరలో కల్తీ మద్యం

### విక్రయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టి

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 29 నుంచి జూలై 21 వరకు బోనాల జాతర సంబరాలు ప్రారంభం కానున్నాయి.పేద, మధ్యా తరగతితో పాటు మిగితా వారు కూడ భోనాల పండుగ జరుపుకుంటారు.బోనాల జాతర అంటే అమ్మవారికి బోనాలు, మేక, గొర్రె పోతులతో మొక్కులు, మ్నద్యతో శాక పోయడం పరిపాటి. జాతర సందర్భంగా ఇంటిల్లీపాదితో పాటు బంధువులను పిలుచుకొని సంబ రాలు జరుపుకుంటారు.మినీ దసరా రీతిలో జరిగే బోనాల జాతరలో మద్యం వినియోగం జోరుగా ఉంటుంది.జూన్, జూలై నెల్లో 10 రోజుల పాటు బోనాల జాతరలు జరుగుతా యి.ఈ సందర్భంగా మ్నద్య అమ్మకాలు జోరుగా జరుగుతాయని, వ్యాపారులు అవసరమైన స్టాకును సమకూర్చుకోవడానికి అవసరమైన సన్నాహాలు చేపట్టారు.బోనాల జాతర సందర్భంగా జూలై నెలలో భారీగా అమ్మకాలు జరుగుతాయని ఎక్సైజ్ శాఖ అంచనాల్లో ఉంది.జాతర సందర్భంగా జరిగే మద్యంఅమ్మకాల్లో కల్తీ మద్యం,ఫ్యూరియల లిక్కర్ వినియోగం,నాన్ డ్యూటిపెయిడ్ లిక్కర్ వినియోగం జరిగే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎస్‌టిఎఫ్ ,ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీఎఫ్ శాఖలను ఎన్‌డీపీఎల్ మద్యంపై అప్రమత్తం చేశారు. తెలంగాణలో ఆషాడమాసంలో జరిగే బోనాల జాతరలు ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు జరుగుతాయనే తేదీలను ముందుగానే ఖరారు చేసిన సంగతి తెలిసిందే.జూన్ 29న గోల్కొండ, జూలై 2న బల్కంపేట్, 4న జూబ్లీహిల్స్,10నఉజ్జయిని మహంకాళీ, 13, 14 బోనాల జాతర,15న చార్మినార్, 17న లాల్ దార్వాజ, 20న పాతబస్తీ, 21న బోనాల ఘటాలతో ఊరేగింపుతో బోనాల జాతర హైదారాబాద్ మహానగరంలో పూర్తివుతాయి. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ ప్రాంతాల్లో బోనాలజాతర సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయని మద్యం వ్యాపారులు భావిస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ సారి మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతాయని వ్యాపారులు భావిస్తున్నారు.ఎక్సైజ్ శాఖలో 2024-25 సంవత్సరంలో బోనాలు జరిగే జూన్,జూలై,ఆగస్టుల్లో మద్యం అమ్మకాలు పరిశీలిస్తే బోనాల జాతరసందర్భంగా మద్యంఅమ్మకాలు ఎక్కువగా జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.2024-25 జూన్ నెలలో 30.24 లక్షల పెట్టెల లిక్కర్,39.94 లక్షల బీరు పెట్టెల అమ్మకాలు జరిగాయి. జూలైలో 31.80 లక్షల పెట్టెల లిక్కర్,47.94 లక్షల పెట్టెల బీరు అమ్మకాలు జరిగాయి. ఆగస్టులో 30.86 లక్షల పెట్టెల లిక్కర్, 39.77లక్షల పెట్టెల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఈ మూడు నెల రికార్డులను పరిశీలించినపుడు బోనాల జరిగిన జూలైలో లక్ష నుంచి లక్షన్నర పెట్టెల లీక్కర్, బీరు అమ్మకాలు అధికంగా జరిగాయి.ఈసారి అమ్మకాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తుంది.ఈ నెలాఖరు వరకు పెద్దమొత్తంలో మద్యం నిల్వలను నిల్వ చేసుకోవడానికి వ్యాపారులు కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. ఎన్‌డీపీఎల్ నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ కేసులు పరిశీస్తే 2023లో సంవత్సరంలో176 కేసులు నమోదు కాగాజోనాల జాతర జరిగిన జూలై నెలలో ఎన్‌డీపీఎల్ కింది78 కేసులు నమోదు అయ్యాయి.2023లో 2940 లీటర్ల మద్యం సీజ్ చేసిన ఒక్క జూలైలో 1845 లీటర్ల మద్యాన్ని ఎక్సైజ్ శాఖ సీజ్ చేసింది.అనుమతులు లేకుండా మద్యం అమ్మకాలపై 2023లో 133 కేసులు నమోదైతే 2024లో 482 కేసులు నమోదు చేశారు. 2023లో 932 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.2024లో 2937 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు.ఈ సారి జరిగే బోనాల జాతర సందర్భంగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్‌లు మరింత నిఘా పెట్టి ఎన్‌డీపీఎల్, అనుమతులు లేని మద్యంఅమ్మకాలు జరుగకుండ చర్యలు తీసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్,ఎక్సైజ్ శాఖ కసరత్తు ప్రారంభించింది.హైదరాబాద్‌లో ఇప్పటికే ఎన్‌డీపీఎల్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను పెద్ద మొత్తంలో పట్టుకున్నారు. మరో పక్క డిఫెన్స్ లిక్కర్‌పై ప్రత్యేక ఫోకస్‌తో దాడులు నిర్వహిస్తున్నారు. బోనాలజాతర సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి లిక్కర్‌ను రాకుండా గట్టి నిఘా పెడుతారు. స్థానికంగా ఫ్యూరియస్ లిక్కర్‌ను అరికట్టకట్టడానికి చర్యలు చేపడుతామని ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రధాని మోడీ హయాంలో దేశంలో పెరిగిన అక్షరాస్యత

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్(బేగంపేట), జూన్ 22, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ హయాంలో దేశంలో అక్షరాస్యత శాతం పెరిగిందని,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలో ఆది వారం రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 200మంది విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు నగదు బహుమతి అందజేసారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ తీసుకున్న నిర్ణయం అభినంద నీయమని అన్నారు. ఇటీవల కాలంలో అన్ని పరీక్షలలో బాలికలే గొప్పగా రాణిస్తున్నారని అన్నా రు.

విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠ శాలల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తరగతి గదులు, మూత్ర శాలలు, తాగునీటి సరఫరా, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రికి సూచించారు.

ఈ కార్యక్రమంలో మహంకాళీ జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, ఎస్ఆర్ మల్లేష్, యోగేశ్, నెమలి అనంద్ (నందూ), శ్రీనివాస్‌యాదవ్, నరేంద్రపాల్, ప్రవీణ్, కనకంట్ల హరి,ఆకుల ప్రతాప్, గోపికిషన్, ఆనంద ్వ్యాస్, మదన్, శివ, చీరె శ్రీనివాస్, శ్రీను, సునీల్ ఉపాధ్యా య, కావేరి వినయ్, రవి, దుర్గా ప్రసాద్, మహే ష్, సురేష్, సంతోష్, వేణు, ధన్‌రాజ్, నరే ష్, యశ్వంత్, రఘు, ఆదేశ్, అమర్ నాథ్, నితీష్ భోలే, మహిళా మోర్చా నాయకురాళ్లు కళ్యాణి, కోమల్, నిర్మల, అంజూ, జయ, అశ్వని, స్వప్న, ఓమ్ని తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ చీరె సుచిత్ర

## అటవీ ప్రాంతంలో అనాథ పసికందు!

### నర్సాపూర్ అడవిలో వినిపించిన శిశువు ఏడుపు

### పోలీసులు చేరదీసి బాలుర సంరక్షణ కేంద్రానికి తరలింపు

**నర్సాపూర్, జూన్ 22, ప్రభాతవార్త:** మాపవత్వాన్ని మరిచి అభం శుభం ఎరుగని పసికందు మగ శిశువును కన్న పేగు బంధాన్ని మరిచి మానవత్వాన్ని వదిలి వేసి గుర్తు తెలియని వ్యక్తులు ఒక నాలుగు నెలల మగ శిశువు అడవి ప్రాంతంలో చెట్ల పొదల్లో వదిలి వేసిన హృదయ విదారక సంఘటన నర్సాపూర్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరా ల్లోకి వెళితే.. నర్సాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిలో గల కొండాపూర్ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు నాలుగు నెలల పసికందు మగ శిశువును మానవత్వం మరిచి వదిలి వెళ్ళిపోయారు. ఈ క్రమంలో మెదక్ నుండి హైదరాబాద్ నగరానికి ఇదే జాతీయ రహదారిపై వెళుతున్న వాహనదారులు నర్సాపూర్ అటవీ ప్రాంతంలోకి రాగానే మూత్ర విసర్జన కోసం వాహనాన్ని ఆపి రోడ్డు పక్కకు వెళ్లగా అడవిలోని చెట్ల పొదల నుంచి పసిపాప ఏడుపులు వినిపించాయి. ఈ ఏడుపు చప్పుడు విన్న వాహనదారులు వెళ్లి చూడగా చెట్ల పొదల్లో నాలుగు నెలల పసికందు మగ శిశువు కనిపించాడు. వెంటనే వారు 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై బి లింగం హుటాహుటిన వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మగ శిశువును నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఆసుపత్రిలో పసికందును వైద్యులు పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్లు ధృవీకరించారు వెంటనే ఎస్సై బి లింగం ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించి అటవీ ప్రాంతంలో లభించిన మగ శిశువుని మెదక్ లోని బాలుర సంరక్షణ కేంద్రానికి తరలిం చారు ఈ సంఘటనపై ఎస్ఐ బి లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు





నర్సాపూర్ అటవీ ప్రాంతంలో లభించిన పసికందును మెదక్ బాలుర సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్న ఎస్ఐ లింగం ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ వరద

### శ్రీశైలానికి 60,587 క్యూసెక్కుల వరద, ఎస్సారెస్సీకి 2,049

**హైదారబాద్, జూన్ 22, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోంది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్‌కు వరదనీరు చేరుతోంది. ఈ సీజన్‌లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులు తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు. అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడం లేదు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి నిల్వ సామర్థం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రా లలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు. అదేవిధంగా ఎస్సారెస్పీకి 2049 క్యూసెక్కుల వరద జలాలు వస్తున్నాయి.



జూరాల డ్యామ్ నుంచి మూడు గేట్ల ద్వారా నీటి విడుదల అవుతున్న దృశ్యం

## రాజకీయాల్లో చేరే ప్రసక్తిలేదు.. సిఎం పదవిపైనా ఆసక్తిలేదు

### బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్‌గంగూలీ

**కోల్‌కతా, జూన్ 22:** బిసిసిఐ మాజీ ఛైర్మన్; మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ రాజకీయ అరంగేట్రంపై స్పష్టత ఇచ్చారు. రాజకీయాల్లో తాను చేరే ప్రసక్తేలేదని తేల్చి చెప్పా రు. వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరు గుతున్నవేళ ఏదైనా రాజకీయ పార్టీలోచేరాలని భావిస్తున్నారా అన్న ప్రశ్న కు చిరునవ్వుతో నాకు ఆసక్తిలేదన్నారు. ఒక వేళ సీఎం పదవిని ఇస్తానని హామీ ఇస్తే అన్న మరో ప్రశ్నకు కూడా ఆయన తనకు ఆసక్తిలేదని స్పష్టంచేసారు. అయితే టీమిండియా జట్టుకు కోచ్‌గాపనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తంచేసారు. 2018-19, 2022-23 మధ్య ఢిల్లీకేపిటల్స్ టీమ్ డైరెక్టర్‌గాపనిచేసిన గంగూలీ టీమిండియా కోచ్‌గా ఉండటంపై స్పందించారు. తాను వేర్వేరు ప్రాంతాల్లోపనిచేసినందువల్ల దీనిపై నిజంగా ఎప్పుడూ ఆలోచించలేదన్నారు. 2013లోనే పోటీతత్వ క్రికెట్‌కు ముగింపు చెప్పాను. ఆపై బిసిసిఐ అధ్యక్షుడుగా బాధ్యతలుచేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడంద్వారా భారత క్రికెట్‌కు అతిపెద్ద సహకారం అందించడంతనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. టీమిండియా కోచ్‌అయితే మరింతసహకారం ఇవ్వచ్చుకదా అన్న మీడియా ప్రశ్నకు బదులిస్తూ చూద్దాం మున్ముందు ఏంజరుగుతుందో చూడాలి. నావయసు కేవలం 53 అందువల్ల ఏంజరుగుతుందోచూద్దాం. నేను దానికి సిద్ధంగానే ఉన్నాను. అది ఎక్కడివరకూ వెళుతుందో చూద్దామని జవాబిచ్చారు. ప్రస్తుత కోచ్‌గౌతమ్ గంభీర్‌పై ప్రశంసలుకురిపించారు. గంభీర్ తన సీనియర్లపట్ల ఎంతో గౌరవంతో ఉండేవాడని తాను ఆడినరోజులు గంగూలీ గుర్తుచేసుకున్నారు. కోచ్‌గా అతడు దాదాపు ఏడాది మాత్రమే అయిందని, ఆతడు తన వృత్తిపట్ల ఎంతో ఇష్టంతోపనిచేస్తున్నానన్నారు.

Main tab page 7_Main tab page 7.qxd 6/23/2025 12:26 AM Page 1





## రోటరీ అధ్యక్షురాలు నీరజకు ఘన సన్మానం

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 22, ప్రభాత వార్త**

2425 సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ చివరి క్లబ్ సమావేశం ఆదివారం జరిగింది. అధ్యక్షురాలు ఆర్ నీరజ పదవీకాలంలో చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలు మరియు నాయకత్వ లక్షణాలను క్లబ్ సభ్యులు ప్రశంసించారు. కార్యదర్శి కామేశ్వరరావుతో సహా అవుట్‌గోయింగ్ బృందం సభ్యుల నిరంతర మద్దతు మరియు భాగస్వామ్యాన్ని ప్రశంసించింది. గోకవరపు వాణి, వైజయంతి, లక్ష్మి, ఎన్ శిరీష నేతృత్వంలోని లేడీ రోటేరియన్లు పదవీ విరమణ అధ్యక్షురాలు నీరజను సత్కరించారు.





విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త


# ఆంధ్రప్రదేశ్‌కు అట్రాక్షన్‌గా నిలిచిన యోగాంధ్ర

- రెండు గిన్నీస్ రికార్డులు కూటమి ప్రభుత్వానికి మణిహారాలు
- ప్రధానమంత్రి మోడీ అభినందనలు మరింత బాధ్యతలను పెంచింది
- ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త**



యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కు అట్రాక్షన్‌గా నిలిచిందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సంతోషం వ్యక్తం చేసారు.
యోగాంధ్ర విజయవంతంగా నిర్వహించబడటంతో, మాకు గురుతర బాధ్యత నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించామని, ఆశించిన దాని కంటే ఎక్కువ మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లనే యోగాంధ్ర విజయవంతమైందని అన్నారు. ప్రధాని మోదీ అభినందించడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఆయన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే యోగాంధ్ర విజయవంతం అయిందని అన్నారు. ప్రధాని వ్యాఖ్యలతో మరింత భాధ్యతలు పెరిగాయని అన్నారు. విశాఖ లో జరిగిన యోగా కార్యక్రమంలో 300,105 మంది పాల్గొన్నారని తెలిపారు. అద్భుతమైన ఈ ఘనతను సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## పెరిక కుల సంక్షేమానికి పాటు పడతా

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త**



పెరిక కుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విశాఖ జిల్లా పెరిక కుల సంక్షేమ సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ జిల్లా పెరిక సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన అక్కిరెడ్డి జగదీష్ ని సాలువ వేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఎదుగుదలకు విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలని తెలిపారు . అదే విధంగా పెరిక సంఘం సామాజిక సంగం భవన నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పెరిక




సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు జగదీష్, కార్యవర్గ సభ్యులు ,కుల సంఘం పెద్దలు ,సంధ్యరాణి పాల్గొన్నారు. అనంతరం గత కొన్ని దినాలుగా అనారోగ్యంతో ఇంటివద్ద ఉంటున్న 42 వార్డు జనసేన పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోళి ని వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరామర్శించారు. మోళి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు. జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, జూన్ 22 ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 జూన్ 23 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున, నగరంలో పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జూన్ 23 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

పల్లా సింహాచలం ప్రజల మధ్యలో జీవించిన నేత..


# ఆయన సేవలు చిరస్మరణీయం

- గాజువాకలో ఘనంగా సంతాప సభ
- జగ్గరాజు పేటలో శ్రద్ధాంజలి ఘటించిన ప్రజా ప్రతినిధులు రాజకీయ, కార్మిక, సామాజిక ప్రముఖులు
- ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం కొత్త తరాలకు ఆదర్శం



**గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త**

కార్మిక బంధు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పల్లా సింహాచలం ప్రజల మధ్యలో జీవించిన నేత అని ఆయన సేవలు చిరస్మరనీయమని ప్రజా ప్రతినిధులు రాజకీయ, కార్మిక, సామాజిక ప్రముఖులు కొనియాడారు. గాజువాక నియోజకవర్గం జగ్గరాజు పేట పల్లా ఎస్టేట్ లో అశేష జనవాహినిలో ఆదివారం నిర్వహించిన సంతాప సభలో ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుతో పాటు పార్టీ లకు అతీతంగా ప్రజా ప్రతినిధులు రాజకీయ, కార్మిక, సామాజిక ప్రముఖుల, అధికారులు, అభిమానులు, కుటుంబసభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని పల్లా సింహాచలం సేవలను కొనియాడారు. చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. తనయుడు ఏపీటీడీపీఅధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమానికి మంత్రులు,మాజీ మంత్రులు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు హాజరై మాట్లాడారు. ముందుగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ పల్లా సింహాచలం సుదీర్ఘ రాజకీయ జీవితం కొత్త తరాలకు ఆదర్శం అని కీర్తించారు. రాజకీయ జీవితం, సామాజిక సేవలను కొనియాడారు. విశాఖ జిల్లాలో కార్మిక నేతగా ఆయన పోషించిన పాత్రను గుర్తుచేసుకుంటూ, ఆయన మానవీయ తత్వాన్ని కీర్తించారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులుగా,విశాఖ2ఎమ్మెల్యే గా సేవలను అందించి,షిప్యార్డ్ కార్మిక నేతగా శ్రమశక్తి అవార్డు పొందిన మహోన్నత వ్యక్తి,నిస్వార్ధ పరుడు పల్లా సింహాచలం అని కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడుగా ఆయన కుమారుడు పల్లా శ్రీనివాస్ నాయకుడు నుంచి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా,ఎమ్మెల్యేగా ఎదిగిన తీరు,పార్టీ శ్రేణులకు స్ఫూర్తి అని, ఆయన నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.

మిగతా 8లో..

# పి.ఆర్.ఎస్.ఐ. జాతీయ కార్యవర్గంలో విశాఖ ప్రతినిధులు

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త**



జాతీయ స్థానంలో పేరుపొందిన సుప్రసిద్ద వృత్తి నిపుణుల సంస్థ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పి.ఆర్.ఎస్.ఐ.) జాతీయ కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో విశాఖకు చెందిన ఇరువురు ప్రముఖులకు స్థానం లభించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో శనివారం వివిధ రాష్ట్రాల నుంచి పి.ఆర్ఎస్.ఐ. ప్రతినిధులు హజరై ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. పి.ఆర్.ఎస్.ఐ. జాతీయ అధ్యక్షుడిగా డా. అజిత్ పాథక్ ఎన్నిక కాగా విశాఖకు చెందిన స్వచ్ఛభారత్ నిపుణుడు, రోటరీ జిల్లా3020 మాజీ కార్యదర్శి, రోటరీ బ్లడ్ సెంటర్ మాజీ కార్యదర్శి పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి వరుసగా రెండవసారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు కోరమాండల్ సంస్థ మీడియా సలహదారు, హెచ్.పి.సి.ఎల్. మాజీ అధికారి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు యు.ఎస్.శర్మను దక్షిణాది రాష్ట్రాలకు పి.ఆర్.ఎస్.ఐ. ఉపాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన పి.ఆర్.ఎస్.ఐ. జాతీయ కార్యనిర్వహక ఎన్నికల సందర్భంగా 2025-2027 సంవత్సరాలకు పలువురు కార్యనిర్వాహక సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1958లో స్థాపించిన పి.ఆర్.ఎస్.ఐ. దేశంలో ప్రజాసంబంధాలకు చెందిన అధికారులు,వృత్తినిపుణులను సంఘటితంగా ఉంచడంలో పేరుపొందింది. కొత్తగా ఎన్నికైన నాయకత్వ బృందం పి.ఆర్.ఎస్.ఐ.యొక్క లక్ష్యాలను మరింత బలంగా నిర్వహించడమే కాకుండా, పబ్లిక్ రిలేషన్స్ మెరుగుదలకు, వృత్తిపరమైన అభివృద్ధి కోసం కృషిచేయడానికి, మరియు సభ్యుల మధ్య నెట్‌వర్కింగ్ ను ప్రోత్సహించడం వంటి పనులను కొనసాగించడానికి కృషిచేస్తుందని జాతీయ ప్రధాన కార్యదర్శి. డాక్టర్.పి.ఎల్.కె.మూర్తి పేర్కొన్నారు. పి.ఆర్.ఎస్.ఐ. జాతీయ కార్యవర్గాన్ని విశాఖ శాఖ అధ్యక్షుడు ఎమ్.కె.వి.ఎల్. నరసింహం, కార్యదర్శి ఎ.గోవిందరావు, కోశాధికారి ఎన్ వి నరసింహం, ఉపాధ్యక్షులు, విశాఖ స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (పి ఆర్) ఆర్ పి శర్మ, శంకర ఫౌండేషన్ డిప్యూటి జనరల్ మేనేజర్ పబ్లిక్ రిలేషన్స్ కె బంగారు రాజు, పి ఆర్ ఎస్ ఐ విశాఖ శాఖ పూర్వ అధ్యక్షులు కె రామారావు తదితరులు అభినందించారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి సేవా కార్యక్రమాలు

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త**



ఉక్కునగరం శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పలు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తెల్లవారుఝామున శ్రీ సత్య సాయి సుప్రభాతం, అనంతరం నగరసంకీర్తన నిర్వహించబడింది. అనంతరం రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించబడింది. నారాయణ సేవ(భోజన ప్రసాదం) కోసం భక్తుల సహకారంతో 5 గంటలకే అన్నప్రసాద తయారీ ప్రారంబమైంది. ఉక్కునగరంలోని శ్రీ సత్య సాయి యువత ఉదయం అచ్చుతాపురం లోని వికలాంగుల పాఠశాలకు బయలుదేరి అక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడి వాష్ రూముల తలుపుల మరమ్మత్తులు, పరిశుభ్రత పనులు, ఎలక్ట్రికల్ వైరింగ్ వంటి సేవలు అందించారు. వేసవి సెలవుల అనంతరం శ్రీ సత్య సాయి బాలవికాస్ తరగతులు శ్రీ సత్య సాయి మందిరంలో తిరిగి ప్రారంభమయ్యాయి. సాయంత్రం శ్రీ సత్య సాయి భక్తులు కీర్తనలతో ఆలపించిన పల్లకీ సేవ ఉత్సాహభరితంగా ఉక్కునగరం 2 3 సెక్టార్ల ప్రాంతాల్లో నిర్వహించబడింది. పల్లకీ సేవలో భాగం గా విశ్వశాంతి, సమాజ శ్రేయస్సు కోసం శ్రీ సత్య సాయి భక్తులు భజనలు ఆలపించారు అనంతరం, ఉక్కునగరం శ్రీ సత్య సాయి మందిరంలో భజనలు మధురంగా కొనసాగాయి. విశ్వశాంతి, సమాజ శ్రేయస్సు కోసం అందరూ భజనలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో జి. రామకృష్ణ (కన్వీనర్), ఎస్. కె. ఆర్. కె. రాజు (జాయింట్ కన్వీనర్), ఎస్. ఎం. విష్ణుమూర్తి, పద్మ, ఇతర పదాధికారులు, సీనియర్ భక్తులు, శ్రీ సత్య సాయి పురుష, మహిళా యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలు ప్రధాని నరేంద్ర మోడీ

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 22, ప్రభాతవార్త**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. విశాఖ లో జరిగిన కార్యక్రమం ద్వారా యోగా మరోసారి ప్రజలను దగ్గర చేస్తుందని నిరూపణ అయిందని అన్నారు. యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలని అన్నారు. తాను సైతం పాల్గొన్న యోగాంధ్ర గిన్నీస్ బుక్ రికార్డు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమం చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిందని, చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొనడం సంతోషం కలిగించిందని అన్నారు. యోగ ఎల్లప్పుడూ మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు వైపు ప్రేరేపిస్తుందని అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన అతిపెద్ద యోగా కార్యక్రమంలో 300,105 మంది పాల్గొనడం అభినందనీయమన్నారు.

## చింతపల్లిలో రోడ్డు తొలగింపు జరిగేనా?



9

Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/23/2025 12:27 AM Page 1



## వచ్చేనెల 6 నుంచి శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు



**చోడవరం, జూన్ 22, ప్రభాతవార్త**

చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 46వ వార్షిక పవిత్రోత్సవాలు వచ్చే నెల ఆరో తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఆదివారం తెలిపింది. ఉత్సవ కమిటీ చైర్మన్ విజయమూరు శంకర్ ఆధ్వర్యంలో, కార్య నిర్వాహణ అధికారి ఎస్ వి వి సత్యనారాయణమూర్తి సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జూలై 10వ తేదీ వరకు నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు ప్రధాన అర్చకులు శాంతాచార్యులు, వాసు అర్చకత్వంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలు జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరుతుంది.

## వికలాంగుడికి చేతి కర్రలు అందజేసిన ఆకుల



**చోడవరం, జూన్ 22, ప్రభాతవార్త**

చోడవరం మండలం వెంకన్నపాలెం కు చెందిన ముప్పల శ్రీను అనే యువకుడికి తన రెండు కాళ్లు ప్రమాదవశాత్తు దెబ్బతినడంతో చాలా ఏళ్ళ గా కర్రల సహాయంతో నడుస్తున్నాడు. ఈ మధ్య ఆ కర్రలు విరిగిపోవడంతో గోవింద్ మాస్టర్ ఆకుల రమేష్ ద్వారా ఆదివారం మరల కొత్త చేతి కర్రలను అందజేసారు. ఈ సందర్భంగా దాతకు మాస్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం కోర్టు ఎంప్లాయ్ బి అప్పలరాజు పాల్గొన్నారు.

## పోతురాజు బాబు పండుగ మహోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే



**ఎలమంచిలి, జూన్ 22, ప్రభాతవార్త**

నియోజకవర్గం మునగపాక మండలం పాటిపల్లి, ఉమ్మలాడ గ్రామాలలో ఈనెల 24 వ తేదీన మంగళవారం జరగబోవు శ్రీ పోతురాజు బాబు పండుగ మహోత్సవ కు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం అచ్యుతాపురం మండలం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే సుందర విజయకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పల్లా కుటుంబాన్ని పరామర్శించిన "బోడపాటి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

గాజువాక శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కుటుంబాన్ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల కాలంలో మాజీ శాసనసభ్యులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లా సింహాచలం మృతి చెందిన విషయం తెలిసిందే.! ఈ మేరకు సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి శివ దత్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ దత్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరావుతో కొద్దిసేపు మాట్లాడారు. రెండు రోజుల క్రితం జరిగిన యోగాంధ్ర కార్యక్రమం విషయంలో గాజువాక అసెంబ్లీ కోఆర్డినేటర్ గా బాధ్యతలు తీసుకుని బోడపాటి చూపిన చొరవ పట్ల ఆయనను అభినందించారు. శివ దత్ తో పాటు మాజీ రాష్ట్ర టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి సింహాచలం చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు.

## యోగా దినోత్సవంలో పాల్గొన్న "కొప్పిశెట్టి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

యోగా దినోత్సవ సందర్భంగా విశాఖలో జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొని ఆసనాలు వేశారు.

## అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధం



**గొలుగొండ జూన్ 22, ప్రభాతవార్త**

మండలంలో సిహెచ్ ఎర్రవరం గ్రామానికి చెందిన మాదాల రాము చెందిన తాటాకు ఇల్లు దగ్ధమైంది. ఆదివారం ఆకస్మాత్తుగా చెలరేగిన మంటల్లో తాటాకు ఇంటికి మంటలు అంటుకొని పూర్తిగా కాళీ బూడిదయింది. ఈ దుర్ఘటనలో 30 వేల రూపాయలు నగదు తో పాటు మూడు తులాల బంగారం, ఆర్సి పత్రాలు, ఆధార్ కార్డులు మొత్తం కాలి బూడిద అయ్యాయని తెలిపారు. అధికారులు పరిశీలించి తమకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి ఆదుకోవాలని బాధితుడు రాము కోరుతున్నారు.

## సేంద్రీయ అల్పాహారంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**విశాఖపట్టం, జూన్ 22 ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం భాగంగా రుషికొండలోని పెమా వెల్నెస్ సెంటర్ వినూత్నంగా సేవలందించింది. విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ వేదికగా జిల్లాప్రశాసన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా లు, ప్రముఖులకు ప్రత్యేకంగా రూపొందించిన సేంద్రీయ అల్పాహారం అందించబడింది. ఈ సందర్భంగా పెమా వెల్నెస్ సెంటర్ ప్రొమోటర్ లక్ష్మీ తోటకురా మాట్లాడుతూ-"మా మెనూను సంపూర్ణ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రకృతి సిద్ధ పదార్థాలతో రూపొందించాం. ఇది యోగా తత్త్వానికి అనుగుణంగా శారీరక, మానసిక శ్రేయస్సు ను ప్రోత్సహించే విధంగా ఉంటుంది" అని తెలిపారు.

## గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి వెంటే తాము

### - అభిమానుల నడుమ గొందేశి శ్రీనివాసరెడ్డికి సన్మానం



**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త**

జీవీఎంసీ 75వ వార్డు వైసిపి నూతన అధ్యక్షులుగా నియమితులైన గొందేశి శ్రీనివాసరెడ్డి ((బుజ్జి)కీ అభిమానుల నడుమ ఘన సత్కారం జరిగింది. నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతం లో భాగంగా వార్డు అధ్యక్షులను నియమించారు. జీవీఎంసీ 75 వ వార్డు వార్డు అధ్యక్షునిగా తనని నియమించడం చాలా సంతోషంగా ఉందని నూతన అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి ) అన్నారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద వైసిపి పార్టీ వార్డు ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ స్థాపన నుండి నేటి వరకు మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్ రెడ్డి వెంటే నడిచి పార్టీ బలోపేతం కు చేసిన కృషి ని గుర్తించి నేడు తమ వార్డు అధ్యక్షులుగా అవకాశం ఇచ్చారని అందుకు జీవితాంతం ఋణపడి ఉంటామన్నారు. అధ్యక్షులుగా తమకు అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కేకే రాజుకు, స్థానిక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వార్డులో ప్రతి ఒక్కరిని కలుపుకొని వార్డు అభివృద్ధి తోపాటు పార్టీ బలోపేతం కు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుపూడి పరదేశి , గొందేశి వెంకటరమణారెడ్డి, పెట్టా రెడ్డి, గొందేశి పైడి రెడ్డి,గొందేశి అప్పల రెడ్డి, అండి బోయిన అప్పారావు, పిట్ట రమణ, ములకలపల్లి వెంకటేష్, పెట్టా కుంచారావు, పాల అప్పల రెడ్డి, నీలాపు పరదేశి, కోరుబిల్ల అప్పారావు, నమ్మి సింహాద్రి , గొందేసి నాగు,గొందేశి అప్పల రెడ్డి, వంశి, గేదెల మధుసూదన్, వంగలపూడి శ్రీను, కనితి శివ,గొందేశి రాము, వానపల్లి ప్రసాద్, వాసు అప్పల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పల్లా సింహాచలంకు భాజపా నాయకుల నివాళి



**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త:**

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే కార్మిక బంధు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత స్వర్గీయ పల్లా సింహాచలం చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు గాజువాక బాజపా నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, బొండా యల్లాజీ రావు, శంకర్రావు, నాగేశ్వరరావు, అనిత, లక్ష్మీ, పద్మ, అశోక్, రంగనాయకులు తదితరులు పూల మాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

## అమలాపురం గ్రామస్తులు

# నిరసన మద్దతు ప్రకటించిన సిపిఎం



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన శ్రీ కనక మహాలక్ష్మి సాగర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కు 19 94లో ఆనాటి ప్రభుత్వం వేంపాడు సర్వే నంబర్లు 410/4, 417, 418లలో 43 ఎకరాల 15 సెంట్లు భూమి లీజుకు ఇవ్వడం జరిగింది వాటికి నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన నాలుగో రోజుకు చేరింది . ఆందోళనలో భాగంగా ఆనాటి నుంచి అమలాపురం గ్రామానికి చెందిన మత్యకారులు ఆ భూములపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ మేరకు ప్రభుత్వం వారు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటుకు ఈ భూమిని సేకరిస్తున్నారు. ఈ భూములకు నష్ట పరిహారం చెల్లించాలని ఇప్పటికే రెవెన్యూ అధికారులను, ఏపీఐఐసీ అధికారులను, ప్రజాప్రతినిధులను పలు దఫాలు కలిసి విన్నవించుకున్న సమస్య పరిష్కారం కానందున గత నాలుగు రోజుల నుండి అమలాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు ఇతర ప్రజలు బల్క్ డ్రగ్స్ కంపెనీలు కొరకు రోడ్డు వేస్తున్న సొసైటీ భూముల్లో రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో టెంట్ వేసుకొని పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్నారు. అందులో భాగంగా అక్కడే వంటావార్పు చేసుకుని భోజనాలు చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరుగుతుంది. వారు చేస్తున్న ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు నిరసన లో పాల్గొని మద్దతు ప్రకటించారు. గత నాలుగు రోజులుగా మత్స్యకారులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారం చేయకపోవడం దారుణం అన్నారు,వెంటనే ప్రభుత్వ స్పందించి మత్స్యకారుల సొసైటీ భూములకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. రాంబిల్లి, ఎస్. రాయవరం మండలాల్లో నిర్మిస్తున్న ఏన్ఏఓబి నిర్మాణ సందర్భంగా మత్స్యకార సొసైటీ భూములకు నష్ట పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. 2016 సంవత్సరంలో ఆనాడు కలెక్టర్ గా ఉన్న యువరాజు మత్స్యకార సొసైటీ భూములకు భూసేకరణలో భూములు సేకరిస్తే నష్ట పరిహారం చెల్లిస్తామని మినిట్స్ లో పొందుపరచడం జరిగిందని ,అదేవిధంగా అమలాపురం మత్స్యకారులు వేట చేసుకుని జీవిస్తున్న ఉప్పుటేరును బల్క్ డ్రగ్స్ నిర్మాణ పనులు సందర్భంగా మూడు ప్రాంతాల్లో ప్రస్తుతం మూసి వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా ప్రస్తుతం మత్స్యకారులు ఉప్పుటేరులో వేట చేసుకునే అవకాశం లేక తీవ్రంగా ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ , రాష్ట్ర హోం మంత్రి స్పందించి అమలాపురం గ్రామస్తుల సొసైటీ భూములకు నష్టపరహారం చెల్లించాలని ,ఉప్పుటేరును మూసి వేయడం వల్ల ఉపాధి కోల్పోయిన కారణంగా భూ సేకరణ సందర్భంగా ఉపాధి కోల్పోతున్న సందర్భంగా 2013 భూ సేకరణ చట్ట ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లా సింహాచలంకు నివాళులు అర్పించిన గాజువాక కార్పొరేటర్లు





**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త**

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే కార్మిక బంధు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత స్వర్గీయ పల్లా సింహాచలంకు గాజువాక కార్పొరేటర్లు ఘనంగానివాళులుఅర్పించారు. నియోజకవర్గం లోని జగ్గరాజు పేట పల్లా ఎస్టేట్ వద్ద ఆదివారం నిర్వహించిన సంతాప సభకు హాజరైన కార్పొరేటర్లు పల్లా సింహాచలం చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 65వవార్డ్కార్పొరేటర్ బొడ్డునరసింహపాత్రుడు,76వవార్డ్కార్పొరేటర్గంధంశ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ పల్లాసింహాచలంసేవలు మరువలేనివని అన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆయనఆశయసాధన కోసం మనమంతా ఆయనఅడుగుజాడలలో నడవాలనిఅన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,తిప్పల వంశీరెడ్డి, పులి లక్ష్మి బాయి,రాజాన రామారావు,లేళ్ళ కోటేశ్వరరావు,బొండా జగన్,మొల్లి ముత్యాల నాయుడు,రౌతు శ్రీనివాస్,కాకి గోవిందరెడ్డి,ఇల్లపు వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఉత్తమ జంటలకు బహుమతులు ప్రదానం



**గాజువాక,జూన్22,ప్రభాతవార్త**

షీలానగర్ లెజెండ్ అపార్ట్మెంట్ లో ఈవెంట్ ఆర్గనైజర్ రత్నకుమారి ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తమ జంటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా, కుటుంబ విలువలతో కూడిన జీవన విధానాన్ని అనుసరిస్తున్న ఉత్తమ జంటలకు పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం అభినందనీయమని అన్నారు. చిన్న పిల్లలు ఆటపాటలతో అలరించారని అన్నారు. నిత్యం చదువులతో చిన్న పిల్లలు, ఇంటి పనులు ఆఫీసు పనులతో మహిళలు మానసికంగా కుంగిపోతున్న ఈ రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యారావు,జ్యోతి,ప్రవీణ్ అపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## సినీ గీతాలు ఆలపించి మైమరపించిన గాయకుడు ఎంటిఆర్



**జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త**

తెలుగు సినీ పాటలతో పాటు కన్నడ, తమిళ్, హిందీ తదితర భాషలు మిక్స్ చేసి ఐదు వందల భాషల్లో పైగా పాటలు ఆలపించిన ఏకైక గాయకుడు ఎం టి ఆర్ అభినందనీయుడని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్ కోట ఎం.పీ.పీ. అధ్యక్షులు గేదెల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇలాంటి గాయకులు చాలా అరుదు అన్నారు, మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తెలుగు పాటలనే స్పష్టంగా పలకలేని ఈ రోజుల్లో ఎం టి ఆర్ అభినందనీయం అని ప్రశంసించారు. త్వరలో ప్రపంచ రికార్డు నెలకొల్పాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గాయకులు వాసుపల్లి వెంకట్రావు, శ్రీ ఎస్.ఎస్. ఎన్ రాజు, పిట్టా రమణ,సతీష్, ఆది, గాయనిమనులు అంబికా, శ్వేత, భవ్య మృదుల సినీ పాటలతో ప్రేక్షకుల్ని రంజింప చేసారు.

## మద్యం బెల్టు షాపులపై పోలీసుల దాడులు



**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి వారి ఆదేశాల మేరకు మల్కాపురం పోలీస్ స్టేషన్ సిఐ గొల గాని అప్పారావు ఆధ్వర్యంలో మల్కాపురం పోలీసులు మూడు బృందాలుగా మారి మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న 3 బెల్ట్ షాపులపై దాడి చేసి 25 బాటిల్స్ అక్రమ మద్యాన్ని సీజ్ చేసి వారిపై 3 క్రిమినల్ కేసులు నమోదు చేసారు. అంతేకాకుండా మల్కాపురం ఏరియాలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా లేదా బహిరంగంగా మద్యం సేవించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుందని మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు ఒక ప్రకటన జారీ చేస్తూ హెచ్చరించారు.

## నేడు విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ పిజిఆర్ఎస్ రద్దు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

నేడు నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించాల్సిన ఖిప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) అనివార్య కారణాల వలన రద్దు చేయబడినదనీ సీపీ శంఖబ్రత బాగ్చి ప్రకటనలో పేర్కొన్నారు.కావున ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు నిత్యావసరాలు అందజేత



**విశాఖపట్నం, జూన్ 22,ప్రభాతవార్త**

అక్కయ్యపాలెం శబరి కుటీర్ బృందావనం లోగల కోన కుంచయ్య చారిటబుల్ కార్యాలయ ప్రాంగణంలో మేనేజింగ్ ట్రస్టీ కోన జగదీశ్వరరావు సారధ్యంలో వారి మాతృమూర్తి కోనమహాలక్ష్మి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కలాసీలకు, వాచ్మెన్లకు, కూలీలకు , నిరుపేదలకు మొత్తం 150 మందికి నిత్యావసరాలను అందజేశారు . వీరు గత 14 సంవత్సరాలుగా కోన కుంచయ్య చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు తరుపున లోకకళ్యాణార్థం నూతనంగా నిర్మించిన విభిన్న దేవాలయాల ప్రతిష్టలకు విగ్రహాలను కూడా అందజేశారు. అంతేగాక దారిద్యరేఖలో ఉన్న ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు " విద్యావికాస్ " పేరున స్కూల్ ఫీజులను చెల్లించి వారికి పుస్తకాలను దుస్తులను కూడా అందజేశారు. ట్రస్టు తరుపున సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్పలరాజు, మురలీకృష్ణ, కృష్ణ కళ్యాణి, యోజన రాణి, కృష్ణకుమారి, లక్ష్మీ సత్యవతి , కుశాల్ , కుసుమేష్ మరియు రవికుమార్ పాల్గొన్నారు.

## డాటా ప్రో జాబ్ డ్రైవ్‌కి విశేష స్పందన



**విశాఖపట్నం, జూన్ 22,ప్రభాతవార్త**

ఉద్యోగ అవకాశాలు అందించే వేదికగా డాటా ప్రో సంస్థ నిలుస్తుండడం ఆనందదాయకమని డైరెక్టర్ రంగినేని సాయి ప్రసాద్ అన్నారు. ప్రతి మూడవ శనివారం నిరంతరం నిర్వహించే డాటాప్రో జాబ్ డ్రైవ్ ఈ నెల కూడా విజయవంతంగా గాజువాకలో జరిగింది. డాటాప్రో జాబ్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించింది. 300 పైగా అభ్యర్థులు హాజరు కాగా 40 మందికి తక్షణ ఉద్యోగాలు 30 మందికి తదుపరి రౌండ్‌లో అవకాశాలు లభించాయి. ఈ కార్యక్రమాన్ని డాటాప్రో డైరెక్టర్లు రంగినేని సాయిప్రసాద్, సిద్ధవరపు ప్రసాద్, గాజువాక సెంటర్ మేనేజర్ ఎన్.బి. వరప్రసాద్ సమర్థవంతంగా నడిపించారు. జాబ్ మేళాలో డబ్ల్యుఎన్ఎస్, క్యూయూఈఎస్ఎస్ కార్ప్, జోస్ట్ కార్ప్, డిజిటైర్డ్, టెక్ మహేంద్ర ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గాజువాక సెంటర్ మేనేజర్ ఎన్.బి. వరప్రసాద్ మాట్లాడుతూ"ఇలాంటి ఈవెంట్లు విద్యార్థులకు నెట్‌వర్కింగ్, నైపుణ్యాల ప్రదర్శన, మరియు నేరుగా ఉద్యోగ అవకాశాలను అందించే వేదికలుగా నిలుస్తాయన్నారు.

## ప్రేమ సమాజం నూతన కార్యవర్గం ఎన్నిక



**విశాఖపట్నం, జూన్ 22 ప్రభాతవార్త**

ప్రేమ సమాజం ఆడిటోరియంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్షిక కార్యదర్శి నివేదిక , జమ ఖర్చు, వార్షిక బడ్జెట్ నివేదికలకు సభ్యులు ఆమోదాన్ని తెలిపారు. అనంతరం న్యాయవాది , చీఫ్ ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన 20 మంది కార్యవర్గ సభ్యుల పేర్లు వెల్లడించారు. ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో తొలి సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 2025 27 కు గాను ఆఫీసు బేరర్లను ఎన్నుకొని ప్రయాణించారు. దివంగత మట్టపల్లి చలమయ్య తనయుడు మట్టపల్లి హనుమంతరావును, ఉపాధ్యక్షులుగా కేశప్రగడ నరసింహామూర్తి, రెండవ కార్యవర్గ సభ్యులుగా కంకటాల మల్లికార్జునరావు, కార్యదర్శిగా వి మోహన్ రావు, కోశాధికారిగా గుప్త, సంయుక్త కార్యదర్శి గా పి లక్ష్మి, తదితరులు ఎన్నిక అయినట్లు ప్రయాణించారు.

## ప్రేమసమాజం నూతన కార్యవర్గం ఎన్నిక



**జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త**

నగరంలోని డాబాగార్డెన్స్ లో ఉన్న ప్రేమసమాజం ఆడిటోరియంలో ఈరోజు సర్వ సభ్య సమావేశము నిర్వహించడమైనది. ఈ సమావేశములో వార్షిక కార్యదర్శి నివేదిక, జమ ఖర్చులు, వార్షిక బడ్జెట్ నివేదికలు సభ్యుల ఆమోదాన్ని తెలిపారు. అనంతరం ప్రముఖ న్యాయవాది చీఫ్ ఎన్నికల అధికారి పి. నారాయణ రావు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన 20 మంది కార్యవర్గ సభ్యుల 202527 కు గాను పేర్లను వెల్లడించారు. సాయంత్రం 4 గంటలకు పి. నారాయణ్‌రావు సమక్షంలో నూతన కార్యవర్గం తొలి సమావేశం ఏర్పాటు చేస్తూ 20252027 కు గాను ఆఫీస్ బెండర్లను ఎన్నుకొని ప్రకటించడం జరిగింది. దివంగత మట్టపల్లి చలమయ్య తనయుడు మట్టపల్లి హనుమంత రావు, ఉపాధ్యక్షులు 1గా కేశప్రగడ నరసింహ మూర్తి, ఉపాధ్యక్షులు 2గా కంకటాల మల్లికార్జున్ రావు, కార్యదర్శిగా వి. మోహన్‌రావు, కోశాదికారిగా ఎం. వి. వి. కె. గుప్త, సంయుక్త కార్యదర్సులుగా పి. లక్ష్మి, గుప్త, ఎస్. నాగేశ్వర్ రావు, ఎల్. వెంకట రావు, అడ్వైసరీ సభ్యులుగా డాక్టర్ పి. వి. విశ్వేశ్వర రావు, ప్రేమ పాఠశాల కరెస్పాండంట్ గా కోనా జగదీశ్వర రావు ఎన్నికయారు. ఈ కార్యక్రమంలో ప్రేమసమాజం పూర్వ అధ్యక్షులు బుద్ధ శివాజీ, పూర్వ కార్యదర్శి కె. హరి మోహన్ రావు, ప్రముఖ అధ్యాత్మిక వేత్త ఎం. వి. రాజశేఖర్ నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని నూతన కమిటికి అభినందనలు తెలిపారు.

తరువాయి..

## ఆయన సేవలు చిరస్మరణీయం

పాల్గొన్న ప్రముఖులు.. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు,మడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు,సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ,దక్షిణ ఎమ్మెల్యే చెన్ను బోయిన వంశీకృష్ణ యాదవ్, మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్,మాజీ ఎమ్మెల్యేలు అన్నపురెడ్డి అదీప్,చింతలపూడి వెంకటరామయ్య తదితరులు మాట్లాడుతూ పల్లా సింహాచలం విశాఖ ప్రజలకు, యాదవ సామాజిక వర్గానికి చేసిన సేవలను కీర్తించారు. గ్రామ సర్పంచిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పల్లా సింహాచలం, ఒక కార్మిక నేతగా, శాసనసభ్యుడుగా, ఎదిగారని అన్నారు. కార్మికుల మనసును అర్థం చేసుకొని కార్మిక నేతగా ఎదగడం అందరకి సాధ్యం కాదని, ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ముక్కు సూటిగా ముఖంపై మాట్లాడే నేత పల్లా సింహాచలం అని, పేదల కోసం సొంత భూమిని సైతం వదులుకున్న మహానేత పల్లా సింహాచలమని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎట్టి పరిస్థితులు తల వంచని నేత పల్లా సింహాచలం అని, పేదలకు నివాసం ఏర్పాటుచేందుకు నగరం నడి ఒడ్డున కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాలను పేదలకు ఇచ్చేంతవరకు అలుపెరగని పోరాటం చేసి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి పల్లా సింహాచలం అని అన్నారు. టీబీ ఆసు పత్రి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, పోర్ట్ స్టేడియం వంటి ప్రదేశాలలో పేదలకు సొంతిల్లు కలను నెర వేర్చిన ఏకైక నాయకుడు పల్లా సింహాచలమని అన్నారు. పల్లా సింహాచలం ఏదైనా నిర్ణయం తీసు కున్నారంటే ఆ సమస్య పరిష్కారమైన అయ్యేంతవరకు విడిచి పెట్టకుండా నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి ఉండే వ్యక్తి పల్లా సింహాచలం అని అన్నారు. ఎవరికైనా కష్టమని తెలిస్తే పలికే నేత పల్లా సింహాచలమని, వృద్ధాప్యంలో కూడా సమస్య దగ్గరకు చేరుకొని పరిష్కారం అయ్యేంతవరకు పట్టు విడవని నేత పల్లా సింహాచలం అని అన్నారు. పల్లా సింహాచలం చేసిన సేవలను విశాఖ నగరంలో పేద ప్రజల హృదయాలలో ఇప్పటికీ నిలిచి ఉన్నాయంటే పల్లా సింహాచలం అందుకు నిదర్శమని అన్నారు, కార్మికుల పట్ల పల్లా సింహాచలం కు ఉన్న చిత్తశుద్ధి ప్రశంసనీయం అని అన్నారు. విశాఖ 2 ఎమ్మెల్యేగా పేద ప్రజలకు ఎంతో సేవ చేసారని,యాదవ సామాజిక వర్గానికి గుండెకాయ లాంటి నేత పల్లా సింహాచలమని అన్నారు, రాజకీయాలకతీతంగా ప్రతి రాజకీయనేత పల్లా సింహాచలంని అభినందిస్తు పల్లా కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపుతూ ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా స్వర్గీయ పల్లా సింహాచలం తనయుడు గాజువాక ఎమ్మెల్యే,ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నా తండ్రి ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారు. విశాఖ ఉక్కు, కార్మిక ఉద్యమాలు, ప్రజా సమస్యలపై ఆయన పోరాటం మరువలేనిది," అన్నారు. అనంతరం నిర్వహించిన భోజనం కార్యక్రమంలో వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంతాప సభలో పార్టీలకు అతీతంగా రాజకీయ శ్రేణులు,కూటమిశ్రేణులు వాణిజ్య వర్తక ప్రముఖులు, రాజకీయ కార్యకర్తలు, నాయకులు ప్రజలు అభిమానులు,జిల్లా నలుమూలల నుంచి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.








వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **MOHAMMAD MIRZA HASAN** S/O NAJMUL HASAN previously called MOHAMMED MIRZA HASAN R/O 10-50-11/1, LUCKY HEIGHTS, WALTAIR UPLANDS, VIZAG now changed my name from MOHAMMED MIRZA HASAN to MOHAMMAD MIRZA HASAN. Henceforth I will be called as **MOHAMMAD MIRZA HASAN** for all purposes.
(Ro.11463)

★ I, **KUNDRAPU KRISHNA S/O KUNDRAPU MALLAYYA,** previously called KUNDARAPU KRISHNA R/O 13-1-38, METTAPALEM, VEMULAPUDI, ANAKAPALLI now changed my name from KUNDARAPU KRISHNA to KUNDRAPU KRISHNA. Hence forth I will be called as **KUNDRAPU KRISHNA** for all purposes.
(Ro.No.11468)

★ I, **KUNDRAPU APPALA NARASAMMA** W/O KUNDRAPU KRISHNA, previously called KUNDARAPU APPALA NARASAMMA R/O 13-1-38, METTAPALEM, VEMULAPUDI, ANAKAPALLI now changed my name from KUNDARAPU APPALA NARASAMMA to KUNDRAPU APPALA NARASAMMA. Henceforth I will be called as **KUNDRAPU APPALA NARASAMMA** for all purposes.
(Ro.No.11467)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పల్లా సింహాచలంకు నివాళులర్పించిన కార్పొరేటర్ అనూష

**గాజువాక,జూన్ 22,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి,విశాఖ2 మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందారు. దానిలో భాగంగా ఆదివారం నిర్వహించిన సంతాప సభలో జీవీఎంసీ 68 వ వార్డు కార్పొరేటర్ గుడివాడఅనూష, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడి వాడ లతీష్‌లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు.



## వంచంగిలో ఉచిత వైద్యశిబిరంలో 200 మందికి వైద్యసేవలు

**రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త**

ఆదివారం వంచంగి సచివాలయం వద్ద ఏ. బి. కాలనీ ప్రవేటు వైద్యులు డా. జి. శేషగిరిరావు, సి. హెచ్. నాగు ఆధ్వర్యంలో విశాఖపట్నం మెడికవర్, విజయనగరం పుష్పగిరి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడికవర్ ఆసుపత్రి డా. జి. బాగ్యరాజ్, గుండె వైద్య నిపుణులు జి. శ్రవణ్ కుమార్ , కంటి వైద్య నిపుణులు డా. యం. ఎస్. ఎన్ రాజు లు 200 మంది వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. బి. పి, షుగర్, పాఫ్ స్మయర్, అన్ని కంటి పరీక్షలను నిర్వహించారు. వంచంగి, ఏ. బి. కాలనీ గ్రామాలలో నుండి 40 మందిని కంటి ఆపురేషన్ల కోసం విజయనగరం ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు తమదాల సత్యనారాయణ, తమదాల సరస్వతి, కూంద్రు మాణిక్యం, దబ్బా రాజ్ మోహన్, దూరిపల్లి రత్నరాజు, చవల జయబాబు, కోసూరి చిన్నబ్బాయి, పీసా కమిటీ గోవిందు నరసింహులు, మెడికవర్ మార్కెటింగ్ సిబ్బంది అభిరామ్, మురళి, సిబ్బంది నీరజ్, దిగాల్, పాల్గొన్నారు. మాజీ సర్పంచులు సత్యనారాయణ, సరస్వతిలు వైద్య శిభిరానికి సహకారం అందిం చారని మెడికవర్, పుష్పగిరి వైద్యులు తెలిపారు.





## గురుకుల విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం ప్రిన్సిపాల్ సత్యవేణి అధ్యక్షతన జరిగింది. విద్యార్థినులకు పుస్తకాలను చైర్పన్ పొట్టబోయిన అచ్చియ్యమ్మ, వైస్ చైర్మన్ ఈకా విజయపార్వతి పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థినీ ప్రణాళికబద్ధంగా చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని ప్రిన్సిపాల్ సత్యవేణి అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవేణి, చైర్మన్ పొట్టబోయిన అచ్చియ్యమ్మ, వైస్ చైర్మన్ ఈకా విజయపార్వతి, అధ్యాపకులు లక్ష్మిమహేశ్వరి, వీరబాబు, రాజేష్ బాబు, విజయ, రవికుమార్, సత్తిబాబు,, శివరామలక్ష్మి, పి. డి. అచ్చియ్యమ్మ, ఏ. ఎన్. యం.రమణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి వనకరాయిలో త్రాగునీటి పథకం పనిచేయక ఇబ్బందులు

**రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త**

అమినాబాద్ పంచాయితీ వనకరాయి గ్రామంలో 10 రోజులుగా త్రాగునీటి పథకం పని చేయక ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన ఆర్. అండ్ బి రహదారికి మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈగ్రామానికి రహదారి కూడా ఉంది. గ్రామంలో కనీస సమస్యలను తెలుసుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా అడుగుపెట్టడం లేదని పీవీటిజీలు వెల్లడించారు. కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగం లోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయితీ కార్యదర్శి కొచ్చా రాంబాబును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా గేట్వాలు సమస్య వల్ల పథకం పని చేయడం లేదని గుర్తించామన్నారు. మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు.

## మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే.. సి.హెచ్.ఓసుష్మ

**రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త**



మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని గమనించు సచివాలయ సి. హెచ్. ఓ సుష్మ అన్నారు. ఆదివారం దోనెలపాలెం గ్రామంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ, వైద్య, ఐసీడీయస్ శాఖల వారు ఇంటింటికీ వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ చేసే పాత్రలను ప్రతి శుక్రవారం ఆరబెట్టాలన్నారు. పాత టైర్లు, కొబ్బరిడొక్కలలో నీరు నిల్వ నుండి దోమలు పెరుగుటకు అవకాశం ఏర్పడుతుందని సుష్మ వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, సి. హెచ్. ఓ సుష్మ హెల్త్ అసిస్టెంట్ పి.రాజబాబు, 104 డి. ఇ. ఓ. శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశలు దేవి, రాఘవ, వెంకటలక్ష్మి, సుభద్ర, సత్యవతి, ఎస్. వెంకటలక్ష్మి, అంగన్వాడీ వర్కర్లు ఆదిలక్ష్మి, కరుణమ్మ, సుందరమ్మ, రత్నం, పాల్గొన్నారు.

## సీతంపేట అగ్ని బాధితులకు వడ్డి సంఘం వితరణ

**వి.ఆర్.పురం, జూన్ 22, ప్రభాతవార్త**

మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన అగ్ని బాధితులు ముత్యాల.సుందర రాములు, ముత్యాల.రమేష్ కుటుంబాలకు ఆదివారం వడ్డి సంఘం నాయకులు నగదు,నిత్యావసర వస్తువులు వితరణ అందించారు. ఈ నెల 7 వ తేదీన ప్రమాదవ శాస్తు జరిగిన అగ్ని ప్రమాదంలో బాధితుల ఇండ్లు అగ్నికి పూర్తిగా ఆహుతైన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో రూ 10 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. బాధితుల పరిస్థితి తెలుసుకున్న వడ్డి సంఘం నాయకులు మానవత్వంతో ముందుకు వచ్చి, తమ వంతుగా వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొర్రా.నరసింహారావు, ముత్యాల.చంద్రశేఖర్, బొర్రా.నరేష్, ముత్యాల.సిద్ధు, సూరి తదితరులు పాల్గొన్నారు.



# చింతపల్లిలో రోడ్డు తొలగింపు జరిగేనా?

*- తొలగింపు చర్యలు కొనసాగిస్తారా?*
*- చర్యలు ఇంతటితో శూన్యమై?*
*- ప్రధాన రహదారిపై హైకోర్టు ఆదేశాలు శూన్యం..!*
*- జిల్లా కలెక్టర్ బదిలీపై పుకార్లు*

**చింతపల్లి, జూన్ 22, ప్రభాతవార్త**

చింతపల్లి మండల కేంద్రంలో హైకోర్టు ఆదేశాల మేరకు చేపట్టాల్సిన అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు తొలి దశకే పరిమితమై, తదనంతరంగా పూర్తి స్థాయిలో ఆపివేయబడ్డాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, మరియు చింతపల్లి ఇన్చార్జి తహసిల్దారు బదిలీ అయినట్లు పుకార్లు ఎక్కువగా వినబడుతున్నాయి, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఏర్పడిన దుకాణాలను తొలగించాల్సిన బాధ్యత ఉన్న రెవెన్యూ, తహశీల్దార్, పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా 100 అడుగుల వెడల్పు ఖాళీ చేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేసిన నేపథ్యంలో, అధికారులు కొంతమంది దుకాణదారులకు నోటీసులు జారీచేశారు. నోటీసులు అందుకున్న కొందరు వ్యాపారులు స్వచ్ఛందంగా తమ కట్టడాలను తొలగించినా, మరికొందరు మాత్రం తమ వ్యాపార కార్యకలాపాలనుయథాతథంగా కొనసాగిస్తున్నారు. కొలతలు వేసే ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, అసలు లక్ష్యంగా ఉన్న మొత్తం తొలగింపు చర్యలు మాత్రం కనిపించకపోవడం గమనార్హం. తొలగింపు కార్యక్రమంలో భాగంగా, హనుమాన్ జంక్షన్ వద్ద ఒక పాత కట్టడాన్ని జెసిబి సాయంతో కూల్చారు. అయితే, ఆ చుట్టుపక్కల ఉన్న ఇతర దుకాణాలు కొనసాగుతుండటం, రద్దీ ప్రాంతాల్లో వ్యాపారాలు యథావిధిగా నడవడం అధికార చర్యలపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గిస్తున్నాయి. ప్రజలు కూడా ఈ వ్యవహారాన్ని తీవ్రంగా గమనిస్తున్నా, అధికారులు మాత్రం నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారన్న భావన పెరుగుతోంది. ఇక వ్యాపారులు గుంపులుగా అల్లూరి జిల్లా కేంద్రానికి వెళ్లి ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్టు తెలిసింది. దీనివల్ల తొలగింపు తాత్కాలికంగా ఆగిపోయిందని వాణిజ్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రతీ శనివారం ప్రత్యేక డ్రైవ్ ద్వారా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించినా, ఆ నిబంధనలు కేవలంపేరుకేపరిమితమైపోయాయని పలువురు అభిప్రాయం. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు యథాతథంగాఅమలయ్యేందుకు అధికార యంత్రాంగం గట్టి చర్యలతో ముందుకు వెళ్లాలి. లేదంటే, అక్రమ నిర్మాణాల తొలగింపు లక్ష్యం విఫలమయ్యే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. అధికారుల స్పష్టమైన ప్రకటన కోసం ప్రజలు, వ్యాపారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి






### - సర్పంచ్ ఎస్. చంద్రుడు

**రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పి.వి.టి.జి.లకు 90 శాతం రాయితీపై అందించే సంక్షేమ పదకాలను వినియోగించుకోవాలని గడుఓకుర్తి పంచాయితీ సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు. 19 తెదీన దొనెలపాలెం రామాలయం వద్ద సర్పంచ్ చంద్రుడు అధ్యక్షతన భగవాన్ బిర్స ముండా 150 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా దర్తి అబ జన్ భగీరధ అభియాన్ ( పీవీటిజీ కోసం) గ్రామసభ జరిగింది. ఈసందర్బంగా పీసా కమిటీ వీరబాబు మాట్లాడుతూ ఎస్టీ కమ్యూనిటీ హాలు, స్మశాన వాటిక, త్రాగునీటి సమస్య, సీసీ రోడ్లు పలు సమస్యలు అధికారులు దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఒకేసారి అన్ని సీసీ రోడ్లు వేయడానికి యం. పి.,ఎమ్మెల్యే నిధులు కూడా సహాకారం అవసరమన్నారు. ఆధార్‌తో ప్రతి పని ముడిపడి ఉందన్నారు. తాగునీరు, రహదారులు, గ్యాస్ కనెక్షన్లు ఇలా ప్రతి సౌఖర్య కల్పనకు నిర్వహిస్తున్న ఈ గ్రామసభలో మండలస్థాయిలో పరిష్కారం కాని, సమస్యలను ఐటిడిఏ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 37 ఇళ్ళు నిర్మాణపనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 2026 సం. మార్చి నాటికి ప్రభుత్వ పథక ఇళ్ళు అన్ని పూర్తి కావాలన్నారు. ఏ.ఓ చక్రధర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంపై అపోహాలు వద్దని అన్నారు. వారసత్వపు ఆస్తి మార్పిడి జరగక పథక లబ్ది అందక పోవచ్చినని అన్నారు. 90 శాతం సబ్సిటీపై వరి విత్తనాలను గిరిజన రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కొండపోడు సాగు రైతులకు 90 శాతం సబ్సిటీ పై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏ.పి.యం రామాంజనేయులు మాట్లాడుతూ జీవనోపాదులు మెరుగుదలకు మహిళా సంఘ రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ వర్కర్ కరుణమ్మ పథకాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితమని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని వివరించారు సికిల్ సెల్ ఎనిమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. జనన మరణ ధ్రువపత్రాలకు 21 రోజుల్లో ధరకాస్తులు చేసుకోవాలని కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో సి. హెచ్. ఓ సుష్మ రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఎంపీడీవోలోకుల యాదగిరిశ్వర రావు, పీసా కమిటీ ముర్ల వీరబాబు, విద్యుత్ జె. ఇ పోలేశ్వరరావు, లైన్ మెన్ రాజేష్, వెలుగు సీసీ సత్యనారాయణ,ఏ.ఓ చక్రధర్, ఆర్, డబ్ల్యూ. ఎస్.జె.ఇ సీతారాం నాయక్,, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి సచివాలయం ఉద్యోగులు ఎన్.సాయి లావణ్య,జి. లక్ష్మీ,ఏ.ఎన్.యం డి. కృష్ణవేణి, సాయి కిషోర్, కె. ప్రసాద్, కె. చిన్నయ్య, వీఆర్వో సరస్వతి,, సి. హెచ్. ఓ సుష్మ హెల్త్ అసిస్టెంట్ పి.రాజబాబు, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశలు దేవి, రాఘవ, వెంకటలక్ష్మీ, సుభద్ర, సత్యవతి, ఎస్. వెంకటలక్ష్మీ, అంగన్వాడీ వర్కర్లు ఆదిలక్ష్మీ, కరుణమ్మ, సుందరమ్మ, రత్నం, వెలుగు విఓఏ ఉమామహేశ్వరరెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ ప్రజలు పాల్గొన్నారు.

## వనకరాయిలో త్రాగునీటి పథకం పనిచేయక ఇబ్బందులు

**రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త**



అమినాబాద్ పంచాయితీ వనకరాయి గ్రామంలో 10 రోజులుగా త్రాగునీటి పథకం పని చేయక ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన ఆర్. అండ్ బి రహదారికి మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈగ్రామానికి రహదారి కూడా ఉంది. గ్రామంలో కనీస సమస్యలను తెలుసుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా అడుగుపెట్టడం లేదని పీవీటిజీలు వెల్లడించారు. కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగం లోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయితీ కార్యదర్శి కొచ్చా రాంబాబును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా గేట్వాలు సమస్య వల్ల పథకం పని చేయడం లేదని గుర్తించామన్నారు. మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు.

## గ్రామ పంచాయతీల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యమ ధోరణిని విడనాడాలి..!

*- 15వ పంచవర్ష ప్రణాళిక నిధులు వెంటనే విడుదల చేయాలి*
*- కూనవరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య*

**కూనవరం, జూన్ 22, ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తుందని, గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు సరైన పద్ధతిలో చెల్లించకపోవడం ఆక్షేపనీయమని కూనవరం మండల సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో రేపాక గ్రామంలో ఆదివారం ప్రజా ప్రతినిధులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన 15వ ఫైనాన్స్ నిధులు సరైన పద్ధతిలో ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధులను, సర్పంచ్లను చులకన భావంతో చూడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. గత సంవత్సర కాలం నుండి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన మూడు దఫాలుగా నిధులు ఇంతవరకు విడుదల కాలేదన్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేకపోవడంతో చిన్న చిన్న సమస్యలు త్రాగునీరు, పారిశుద్ధం, బ్లీచింగ్ లాంటి సమస్యలను పరిష్కరించలేకపోతున్నారన్నారు. అధికారంలోకి రాకముందు గ్రామ పంచాయతీల రూప రేఖలే మారుస్తానని అన్న పాలకులు ఎందుకు నిధులు విడుదల చేయడం లేదంటూ ప్రశ్నించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలాలకు రావాల్సిన మెటీరియల్ కాంపౌండ్ కు మైదాన ప్రాంతంలో అభివృద్ధి పనులకు ఖర్చుపెట్టి ఏజెన్సీ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. మండలాలలో అద్వాన స్థితిలో రోడ్లు ఉన్నాయని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఇదే పద్ధతి కనుక కొనసాగితే రానున్న కాలంలో ప్రజాప్రతినిధులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పెథార్యూర్ సర్పంచ్ నాగమణి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కూటూరు సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, ఎంపీటీసీ ధర్మల అమ్మాజీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య, మండల సిపిఎం కార్యదర్శి బాబు బొర్రయ్య, మడకం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీవికే పాటశాల ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**పాడేరు, జూన్ 22, ప్రభాతవార్త**



భారతీయ విద్యా కేంద్రం వారి పాడేరు విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల(బి.వి.కె) ఆవిర్భావ దినోత్సవం బివికే యాజమాన్యం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిధులుగా డిపిఎమ్ నేచర్ ఫార్మర్ లాలం భాస్కరరావు, పాఠశాల డవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ ఎమ్. సూర్యనారాయణ నాయుడు, కరస్పాండెంట్ టి.బాబూరావు,ఆర్. ఎస్.ఎన్. జిల్లా ప్రచారక్ భూమారెడ్డి ,పాఠశాల ప్రధానాచార్యులు ఏవై ఆచారీ ఈ కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానాచార్యులు ఎవై ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా పాఠశాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ఇప్పుడే. పంట కాల్వ వంతెన నిర్మాణం ఎప్పుడో?

**- సాగునీటికై ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలు**

**కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త**



ఒకవైపు ఖరీఫ్ సీజన్ వచ్చేసినప్పటికీ, నేటికీ పంట కాలువ వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మర్రివాడ, తాళ్లపాలెం, దొడ్డవరం, చీడిపాలెం తదితర గ్రామాలకు చెందిన రైతులకు యొక్క సుమారు 2000 ఎకరాల ఆయకట్టు ప్రాంతానికి సాగు నీటిని అందించే మర్రివాడ దరిలోని పంట కాలువ వంతెన శిధిలమైపోవడంతో, ఆ స్థానే రైతులు గత ఏడాది డబ్బాలను ఏర్పాటు చేసుకొని సాగునీటికై తిప్పలు పడిన సంగతి విధితమే. దీనిపై స్పందించిన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఇక్కడ పంట కాలువంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అయితే ఖరీఫ్ సీజన్ కల్లా నిర్మాణం పూర్తి కావాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రాథమిక దశలోనే ఉండడంతో రైతులు తమ ఖరీఫ్ కల నెరవేరేనా? అంటూ ఆశగా ఎదురుచూస్తున్నారు.

## అభివృద్ధి పేరుతో అబద్ధాలు తగదు

**- పీసా కమిటీ పేరుతో మోసం వైసిపి నేతల ధ్వజం**

**కొయ్యూరు జూన్ 22 ప్రభాతవార్త**



అభివృద్ధి పేరుతో అబద్ధాలు చెప్పడం తగదని, రాజేంద్రపాలెం పిసా కమిటీ ఎన్నిక జరగనిదే, తాము కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శులమంటూ గోకిరి చిన్నా రావు, కాకర స్వామి నాయుడు ప్రకటించుకోవ డం విడ్డూరంగా ఉందని వైసీపీ నేతలు నర్సి కిరణ్, కాకర బాలరాజు, దిబ్బా రాజబాబు ఒక ప్రకటనలో ధ్వజ మెత్తారు. ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమాలను తొలగిస్తే, అభివృద్ధి జరుగుతుందనడానికి తాముువ్యతిరేకం కాదని, అయితే రెండుసార్లు పీసా కమిటీ ఎన్నిక జరగకుండా అడ్డుపడిన గోకిరి చిన్నా రావు ఇప్పుడు తను పిసా కమిటీ ఉపాధ్యక్షుడుని అంటూ బ్లాక్మెయిల్ రాజకీయాలకు దిగడం సరికాదన్నారు. పీసా కమిటీ ఎన్నిక జరిగించాలని తాము జిల్లా కలెక్టర్ ను కోరిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కమిటీ ఎన్నిక జరగనిదే తాము ఉపాధ్యక్ష కార్యదర్శులమంటూ ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని, ఇలాంటి చర్యలు మానుకోవాలని వైసీపీ నేతలు సూచించారు.

## రోగులకు కృష్ణకుమారి రొట్టెలు పండ్లు పాలు పంపిణీ

**అరకులోయ, జూలై 22, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె కృష్ణకుమారి జన్మదినోత్సవ వేడుకలు అరకలోయలో ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా కృష్ణకుమారి అరకులోయ ఏరియా ఆసుపత్రికి చేరుకుని అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు, పండ్లు, పాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ గిరిజనులకు సేవ చేసే అదృష్టం తనకు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల సహాయ సహకారాలతో మరి నీ సేవా కార్యక్రమాలు చేపడతానని ఆమె స్పష్టం చేశారు. అలాగే తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఏ సి ఏ ప్రతినిధి సింహాచలం పాల్గొన్నారు.



# 'కన్నప్ప'లోని ప్రతీ పాత్ర హీరోనే

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డా.ఎం. మోహన్ బాబు..



**డైనమిక్ హీరో** విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్‌కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో 'కన్నప్ప' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ,ఆ భగవంతుడి ఆశీస్సులతోనే 'కన్నప్ప' చిత్రం ప్రారంభమైంది. ఆడియెన్స్ ప్రేమ, ఆ దేవుడు ఆశీస్సులు నా బిడ్డ విష్ణుకి ఉండాలని కోరుకుంటున్నాను. ఆ పరమేశ్వరుడు ఇచ్చిన శక్తితోనే ఈ చిత్రాన్ని తీశాం. ఈ మూవీలోని ప్రతీ పాత్ర హీరోలానే ఉంటుంది. ఇందులో నటించిన ప్రతీ ఒక్కరికీ నేను ఎంతో రుణపడి ఉంటాను. నేను మహా భారతం సీరియల్‌ని ఎన్నో సార్లు చూశాను. 'కన్నప్ప' సినిమాను ఆయన అద్భుతంగా తెరకెక్కించారు. రథ సారథిగా ముందుకు తీసుకెళ్లారు. ముఖేష్ రిషి కెరీర్ ఆరంభం నుంచీ మా ఫ్యామిలీతో ఉంటున్నారు. ఈ గిరిజన ప్రతినిధుల్ని పిలవడానికి కారణం ఉంది. కులాలు, మతాలు అనేవి లేవు అని చెప్పడానికి అందరినీ పిలిచాం. తిన్నడు బోయ కులానికి చెందినవాడు. తల్లీతండ్రి తప్ప మరో దైవం లేరని చెప్పేవాడు తిన్నడు. ఆ తిన్నడు కన్నప్పగా ఎలా మారాడన్నదే ఈ కథ. ఆకెళ్ల ఈ చిత్రానికి అద్భుతమైన మాటలు అందించారు. ఆ శివుడి ఆశీస్సులతో మే 27న రాబోతోన్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ, 'కన్నప్ప' విష్ణు సినిమా కాదు. ఇది కన్నప్ప సినిమా. ఎడిటింగ్ టేబుల్ మీద ఈ చిత్రాన్ని చూసినప్పుడు వావ్ అనిపించింది. 'కన్నప్ప' అనేది శివానుగ్రహంతోనే జరిగింది. ఈ ప్రయాణంలో నాకు విజయ్, వినయ్ వెన్నంటే ఉన్నారు. 2017లో స్టీఫెన్ దేవస్సీని కలిశాను. ఈ కన్నప్పని ఎప్పుడు చేస్తాను.. ఎలా చేస్తాను అన్నది చెప్పలేను.. కానీ ఎప్పుడు చేసినా కూడా మీరే మ్యూజిక్ ఇవ్వాలని స్టీఫెన్‌కి అప్పుడే చెప్పాను. ఈ కథ కోసం పరుచూరి గోపాలకృష్ణ చాలా కష్టపడ్డారు. శివ బాలాజీ చేసిన సాయాన్ని బయటకు చెప్పలేను. మోహన్‌లాల్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మా కోసం వచ్చిన అక్షయ్ కుమార్‌కి థాంక్స్. శరత్ కుమార్‌తో పని చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటూ ఉన్నాను. తమిళంలో ఈ చిత్రం పెద్ద స్థాయిలో రిలీజ్ అవుతోందంటే దానికి శరత్ కుమార్ కారణం. నా కెరీర్‌లో ఉన్న దర్శకులందరిలోనూ ముఖేష్ ది బెస్ట్. కన్నప్ప ప్రయాణం అంత సులభంగా ఏమీ జరగలేదు. ఎన్నో బాధలు పడ్డాం. అసలు ఈ చిత్రాన్ని ఎందుకు తీస్తున్నావ్ అని శివరాజ్ కుమార్ అడిగారు. 50 ఏళ్ల తరువాత మళ్లీ మన కన్నప్ప గురించి ఈ తరానికి చెప్పాలని ఆ శివుడే నాతో ఈ మూవీని తీయించాడేమో అని శివన్నతో అన్నాను. స్టీఫెన్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. స్నేహంలో కృష్ణుడిగా, కర్ణుడిగా రెండు రకాలుంటాయి. నా జీవితంలో కృష్ణుడిగా ప్రభాస్ ఉంటారు. అసలు ఈ చిత్రాన్ని చేయాల్సిన అవసరం ప్రభాస్‌కి లేదు. నాన్నమీదున్న గౌరవంతోనే ప్రభాస్ ఈ మూవీని చేశారు. స్టార్‌గా కంటే.. ప్రభాస్ మానవత్వం ఇంకెంతో గొప్పగా ఉంటుంది. కొంత డబ్బు, పేరు వచ్చినా అంతా మారిపోతారు. కానీ ప్రభాస్ మాత్రం ఇంకా అలానే ఒదిగి ఉంటారు. మా చిత్రం జూన్ 27న రాబోతోంది. శివుని ఆశీస్సులు, ఆడియెన్స్ ప్రేమతో పెద్ద విజయం సాధిస్తుందని భావిస్తున్నాను అని అన్నారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్యే మెడియం బాబూరావు మాట్లాడుతూ,గిరిజనుల ప్రతినిధులుగా మా అందరినీ పిలిచి సన్మానం చేసిన కన్నప్ప టీంకి, మోహన్ బాబుకి, విష్ణుకి థాంక్స్. నేను వ్యక్తిగతంగా తిన్నడు లాంటి వాడిని. కన్నప్ప చరిత్ర భక్తికి నిర్వచనం. ఇప్పుడు ఇలాంటి చిత్రాలే రావాలి. కన్నప్ప లాంటి సినిమా గొప్ప విజయాన్ని సాధించాలి అని అన్నారు. ముఖేష్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ, జన్మభూమిని, కర్మభూమిని మర్చిపోకూడదు. నాకు హైదరాబాద్ కర్మభూమిలాంటిది. మోహన్ బాబు నన్ను నమ్మి ఇక్కడకు తీసుకు వచ్చారు. 'కన్నప్ప'ను నాకు ఇచ్చినందుకు మోహన్ బాబుకి థాంక్స్. విష్ణు రేర్ యాక్టర్. ఒకటి, రెండు టేక్స్‌లోనే అన్ని సీన్లను చేసేశారు. ఆయన నటనస్థాయిని అందరూ చూడబోతోన్నారు. ప్రభాస్ పాత్ర గురించి ఇప్పుడు నేను ఏమీ చెప్పను. ప్రభాస్ చాలా హంబుల్, సింపుల్ పర్సన్. 'కన్నప్ప'కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నా టీం లేకపోతే ఈ సినిమా ఇంత బాగా వచ్చేది కాదు. స్టీఫెన్ పాటల కంటే. ఆర్ఆర్ అందరినీ మరింతగా సర్ ప్రైజ్ చేస్తుంది. జూన్ 27న మా చిత్రం రాబోతోంది అని అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, 'కన్నప్ప'సినిమాను శివ తత్వం వ్యాప్తి చేయడానికి తీశారు. అందరినీ ఒకేలా చూసే ఆ శివుడి గురించి ప్రపంచానికి చెప్పేందుకు మోహన్ బాబు , విష్ణుబాబు ఈ మూవీని ముందుకు తీసుకు వస్తున్నారు. కన్నప్ప ఒక చరిత్ర అవుతుంది. ఈ సినిమాను, ఈ పాత్రధారుల్ని ఆ శివుడే ఎంచుకున్నాడు. జూన్ 27న కన్నప్ప రాబోతోంది. ఈ భూమ్మీద 'కన్నప్ప' అనేది గొప్ప చిత్రం అవుతుంది అని అన్నారు. మైత్రి శశి మాట్లాడుతూ,నైజాంలో మొదటగా మేం ప్రభాస్ హీరోగా చేసిన 'ఆదిపురుష్ 'రిలీజ్ చేశాం. ఆ తరువాత 'హను మాన్'వచ్చింది. ఇక ఇప్పుడు 'కన్నప్ప'ను రిలీజ్ చేస్తున్నాం. మాకు ఈ అవకాశం ఇచ్చిన మోహన్ బాబుకి, విష్ణుకి థాంక్స్. ఆల్రెడీ కొన్ని సీన్లను చూశాను. సినిమా అద్భుతంగా వచ్చింది అన్నారు. బీవీఎస్ రవి మాట్లాడుతూ, 'కన్నప్ప' సినిమా కోసం పరుచూరి గారు ఎంతో కష్టపడ్డారు. మోహన్ బాబు ఈ మూవీని నిర్మిస్తున్నారు.. విష్ణు నటిస్తున్నారంటే మొదట్లో భయపడ్డాను. ఇంతభారీగా ఖర్చు పెట్టి తీయడం అవసరమా? అని వాళ్ల మీద ఇష్టంతో భయపడ్డాను. న్యూజిలాండ్ నుంచి దిగి వచ్చిన తరువాత బ్రహ్మీజీ ఈ మూవీ గురించి అద్భుతంగా చెప్పారు. నా కోసం మోహన్ బాబు ఈ మూవీని చూపించారు. ఫస్ట్ హాఫ్ చూడంగానే ఒళ్లు జలదరించిది. సినిమా చూసిన తరువాత నా కళ్లన్నీ ఆనంద భాష్పాలతో నిండిపోయాయి. స్టీఫెన్‌కు సెల్యూట్ చెప్పాల్సిందే. ప్రభాస్ ఎంట్రీ తరువాత సినిమా మరోస్థాయికి వెళ్తుంది. అన్నారు. ముఖేష్ రిషి మాట్లాడుతూ, 'కన్నప్ప' నాకు ఎంతో ప్రత్యేకం.ఎంతో సంకల్ప బలం ఉంటే కానీ ఈ చిత్రాన్ని తీయలేరు. మోహన్‌బాబు ,విష్ణువల్లే ఈ మూవీ ఈ స్థాయికి వచ్చింది. జూన్ 27న రాబోతోన్న 'కన్నప్ప'ని, అందులో ప్రభాస్‌ని చూసి అందరూ ఎంజాయ్ చేస్తారు అని అన్నారు.

## 'షోటైం' మూవీ జూలై 4న విడుదల



**అనిల్ సుంకర** ప్రొడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. నవీన్ చంద్ర హీరోగా మీనాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ అద్భుతమైన ఎంటర్టైన్మెంట్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ మేరకు హీరో అడవి శేషు చేతుల మీదుగా షో టైమ్ మూవీ విడుదల తేదీని ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రేక్షకుడిని థియేటర్లో కట్టిపడేసి, అన్ని వర్గాల ప్రేక్షకులను రంజింపజేసే అద్భుతమైన కంటెంట్ షో టైం మూవీలో ఉందని చిత్ర యూనిట్ తెలిపింది. హీరో నవీన్ చంద్ర నటనకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. అలాగే బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కామాక్షి భాస్కర్ల ఈ చిత్రంలో ఒక అద్భుతమైన పాత్రతో ప్రేక్షకులను కట్టిపడయనున్నట్లు తెలుస్తోంది. విభిన్న పాత్రలతో అలరించే రాజా రవీంద్ర ఈ సినిమాలో మరో అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. అలాగ విలక్షణ నటుడు నరేష్ ఈ సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నారు అని మేకర్ అభిప్రాయపడుతున్నారు. ఇక యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న హీరో నవీన్ చంద్ర వరుసగా హిట్ సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇటీవల ఆయన నటించిన ఎలెవన్ చిత్రానికి మంచి ఆదరణ లభించింది. పోలీస్ క్యారెక్టర్‌లో ఆయన కనబరిచిన నటనకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. అలాగే 28 డిగ్రీ సెల్సియస్ సినిమాకు సైతం మంచి ప్రశంసలు వచ్చాయి. వినూత్నమైన పాత్రలతో పాటు అద్భుతమైన సబ్జెక్టును అందించే హీరో నవీన్ చంద్ర నుంచి వస్తున్న ఈ షో టైం సినిమా కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తూ ఉన్నారు.

జూలై 4న ఈ సినిమా విడుదల అవబోతున్న సందర్భంగా ఈపాటికే సామాజిక మాధ్యమాలల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. షో టైం మూవీ కచ్చితంగా ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతుం దని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేస్తోంది.

## "స్కై" సినిమా నుంచి లిరికల్ సాంగ్ విడుదల



**మురళీ కృష్ణంరాజు,** శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'స్కై'. ఈ చిత్రాన్ని వేలార్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియోస్ బ్యానర్‌లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు 'స్కై' సినిమా నుంచి 'తపనే తెలుపగ..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'తపనే తెలుపగ..' పాటకు పృథ్వీ పెరిచెర్ల అందమైన లిరిక్స్ అందించగా వైష్ణవి ఆకట్టుకునేలా పాడారు. మ్యూజిక్ డైరెక్టర్ శివ ప్రసాద్ బ్యూటిఫుల్ మెలోడీ ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'తపనే తెలుపగ..' పాట ఎలా ఉందో చూస్తే 'తపనే తెలుపగ పలుకే, ఉసురే నిలిపెను పిలుపే, మనవే వినగా మనసే, మదినే గుడిలా మలిచే, అలసిన సమయం జతగా, అనుమతి అడగక రావా, కురిసెను విరహం కనులా, రగిలిన హృదయపు సడిలో..' అంటూ సాగుతుంది పాట. హీరో హీరోయిన్స్ మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టిపై కూల్ మెలోడీగా ఆహ్లాదకరమైన లొకేషన్స్‌లో ఈ పాటను చిత్రీకరించారు.

## ఆసక్తి పెంచిన 'సః కుటుంబానాం' టీజర్

**ఈ మధ్యకాలంలో** కంటెంట్ ఉన్న సినిమాలు ఏ రేంజ్‌లో ప్రేక్షకులని ఆకట్టుకుంటున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కూడా అలాంటి కోవలోకే వెళ్తుంది అని చెప్పచ్చు. ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కనిపించిన ఈ టీజర్‌తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా



ప్రేక్షకులని అలరించబోతున్నారు.

ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్‌లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం హాస్యం చిత్రంలో బాగా పండుతుందని అనిపిస్తుంది. మేఘా ఆకాష్ మంచి క్యారెక్టర్ ప్లే చేసినట్లు అర్థమవుతుంది. రామ్ కిరణ్ ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీలో ఒక మార్క్ సృష్టిస్తారు నడిపించేలా తన ప్రెసెన్స్ పర్ఫార్మెన్స్ కనిపిస్తుంది. కుటుంబం విషయాలలో హీరో ఉద్దేశం అందరిలా సహజంగా ప్రేమగా కాకుండా కాస్త కొత్తగా ఉంటుందని ఈ చిత్ర టీజర్ అనిపిస్తుంది. టీజర్‌లోని సంగీతం చాలా బాగుంది. త్వరలోనే విడుదల అవనున్న ఈ చిత్రం ప్రేక్షకులకు చక్కటి తెలుగింటి భోజనం అందించనుంది.

## 'జన నాయకుడు' మూవీ నుంచి ఫస్ట్ రోర్ రిలీజ్

**దళపతి విజయ్** నటిస్తోన్న 'జన నాయకుడు' చిత్రాన్ని హిస్టారికల్ మూవీగా అందరూ అభివర్ణిస్తున్నారు. అందుకు కారణం ఆయన నటిస్తోన్న చివరి చిత్రమిది. దళపతి విజయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఫస్ట్ రోర్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇప్పుడీ గ్లింప్స్ ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆయన చివరి చిత్రం కావటంతో ఈ లెజెండ్రీకి వీడ్కోలు పలకటానికి బీజం చేసినట్లు గ్లింప్స్ చూస్తుంటే అర్థమవు తుంది. 65 సెకన్ల వ్యవధి ఉన్న 'జన నాయకుడు' ఫస్ట్ రోర్ వీడియోను గమనిస్తే, 'నా హృదయంలో ఉండే..' అనే మాటలు విజయ్ వాయిస్‌లో మనకు వినిపిస్తాయి. పోలీస్ డ్రెస్‌లో లాఠీ పట్టుకుని యుద్ధ వాతావరణాన్ని తలపించే ప్రదేశంలో నడుస్తూ వస్తుంటారు. ఈ విజువల్స్ చూస్తుంటే మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి. శక్తి, శాంతి, గంభీరతను కలగలిపేలా ఉన్న ఈ సన్నివేశం చూస్తుంటే జన నాయగన్ మూవీ దళపతి విజయ్‌కి సాధారణ వీడ్కోలు కాబోదనే సంకేతాన్ని స్పష్టంగా ఇస్తోంది. ఫస్ట్ రోర్ వీడియోతో పాటు విడుదలైన బర్త్ డే పోస్టర్ మరింతగా మెప్పిస్తోంది. పెద్ద సింహాసనం మీద దళపతి విజయ్ ఠీవిగా కూర్చుని చేతిలో కత్తిని పట్టుకున్నాడు. ఇన్‌టెన్స్ బ్యాక్‌డ్రాప్‌లో కూర్చున్న విజయ్ చుట్టూ పొగ ఆవరించబడి ఉంది. ఈ పోస్టర్ చూస్తుంటే ఓ రాజు, యోధుడు, నాయకుడు కలిసిన వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మన కథానాయకుడని పవర్‌ఫుల్ పోస్టర్ చూస్తుంటే స్పష్టమవుతుంది. జననాయకుడు.. దళపతి విజయ్ నటిస్తోన్న చివరి చిత్రం కావటంతో దీని చుట్టూ ఓ భావోద్వేగం నిండి ఉంది. ఇది కేవలం సినిమా మాత్రమే కాదు, స్టార్‌డమ్‌కి అర్థాన్ని మార్చేసిన హీరో కెరీర్‌కి ఇస్తున్న ముగింపుగా భావిస్తున్నారు. ఇది ఓ వ్యక్తి ఉద్యమంగా మారాడో తెలియజేసే గొప్ప నివాళి. భావోద్వేగమైన కథలను చెప్పటంలో దిట్ట అయిన హెచ్.వినోద్ జన నాయగన్ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా అనిరుద్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. విజయ్, అనిరుద్ కాంబోలో ఇది వరకే ఎన్నో బ్లాక్ బస్టర్ పాటలు వచ్చిన సంగతి తెలిసిందే. మరోసారి ఈ కాంబో ప్రేక్షకులందరికీ అద్భుతమైన అనుభూతినివ్వనుంది.



## 'యుఫోరియా' చిత్రం నుంచి సాంగ్ లాంచ్

**వినూత్న కథలతో** సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌గా పేరు సంపాదించుకున్న గుణ శేఖర్ రూపొందిస్తోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'యుఫోరియా'. సమకాలీన అంశాలతో, లేట్ నైట్ కల్చర్, డ్రగ్స్, యువత అనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని గుణ శేఖర్ తెరకెక్కిస్తున్నారు. రిలీజ్‌కు సిద్ధమవుతోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫ్లై హై సాంగ్‌తో మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఈ మూవీ నుంచి 'రామ రామ..' సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భూమిక, విఘ్నేష్ గవిరెడ్డి, రోహిత్, డైరెక్టర్ గుణశేఖర్, నీలిమ గుణ, ఎడిటర్ ప్రవీణ్ పూడి, ఆదిత్య మ్యూజిక్ మాధవ్, మాస్టర్ ఆరుష్, యానీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా...

చిత్ర దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ, నాతో పాటు రాగిణి, నీలిమ, యుక్త కలిసి 'యుఫోరియా' సినిమాను తీశారు. కుటుంబ సమేతంగా చూసేలా ఈ సినిమాను తెరకెక్కించాం. అందరూ కనెక్ట్ అయ్యేలా ఆహ్లాదకరంగా చక్కటి మెసేజ్‌తో సినిమాను తెరకెక్కించాం. ఫ్లై హై అనే పాటతో అందరినీ మెప్పించిన కాల భైరవ ఇప్పుడు రామ రామ అనే సాంగ్‌తో మన ముందుకు వచ్చారు. ప్రవీణ్ కె.పోతన్ అనే సినిమాటోగ్రాఫర్‌ను ఈ సినిమాతో పరిచయం చేస్తున్నాను. ఇందులో విఘ్నేష్ గవిరెడ్డి కథానాయకుడిగా కనిపించబోతున్నాడు. రోహిత్‌గారు ఈ సినిమాలో చాలా చక్కగా నటించారు. చాలా రోజుల తర్వాత భూమిక మా సినిమా ద్వారా...చాలా మంచి పాత్రలో రీఎంట్రీ ఇచ్చారు అన్నారు. నటి భూమిక మాట్లాడుతూ , 'యుఫోరియా' నా హృదయానికి ఎంతో దగ్గరైన సినిమా. ఈ మూవీ నుంచి విడుదలైన 'రామ రామ' సాంగ్ ఎంతో నచ్చింది. కాల భైరవ మంచి సంగీతాన్ని అందించారు. ఈ సినిమా మనపై ఎంతో ఇంపాక్ట్ చూపిస్తుందని నమ్ముతున్నాను. తల్లిదండ్రులు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ, 'యుఫోరియా' నుంచి 'రామ రామ' సాంగ్ రిలీజ్ కావటం చాలా ఆనందంగా ఉంది. గుణ శేఖర్ తెరకెక్కించిన చూడాలని ఉంది సినిమాకు నేను అసిస్టెంట్ ఎడిటర్‌గా వర్క్ చేశాను. అప్పుడు ఆయన్ని ఎలాగైతే చూశానో, ఇప్పటికీ అలాగే ఉన్నారు. తన సినిమాల ద్వారా సొసైటీకి ఏదైనా చెప్పాలని అనుకుంటారు. అలాంటి వ్యక్తులు ఈ సొసైటీకి ఎంతో అవసరం. యుఫోరియా ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఆవిష్కరిస్తుంది. అందరూ చూడాల్సిన సినిమా ఇది అన్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, 'యుఫో రియా' నుంచి రిలీజైన రామ రామ సాంగ్ చూస్తుంటే నాకు ఒక్కడు సిని మాలో చెప్పవే చిరుగాలి సాంగ్‌లో ఆమెను చూసినట్లే అనిపించింది. కాల భైరవగారు బ్యూటీఫుల్ మ్యూజిక్ అందించారు. అందరికీ థాంక్స్ అన్నారు.యాక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ, 'యుఫోరియా'అందరూ చూడాల్సిన సినిమా. భూమికగారు నాకెంతో కంఫర్ట్ ఇచ్చారు.ఇందులో నేను ఆమె కొడుకు పాత్రలో కనిపించబోతున్నాను. నిజాయతీగా చేసిన సినిమాఇది. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుం టున్నాను అన్నారు. రోహిత్ మాట్లాడుతూ, 'యుఫోరియా' సినిమా మన అందరి కోసం చేసిన సినిమా. గుణశేఖర్ ఇప్పటి జనరేషన్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమా చేశారు. విఘ్నేష్ డెబ్యూ సినిమా అయినప్పటికీ చక్కగానటించాడు. భూమికతో కలిసి పనిచేయటం మెమరబుల్ ఎక్స్‌పీరియెన్స్. ఆయన దర్శకత్వంలో సినిమా చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.



## 'ఘాటి' ఫస్ట్ సింగిల్ రిలీజ్

**క్వీన్ అనుష్క శెట్టి,** క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్స్ సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. ఘాటిని గేజు క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది.



మేకర్స్ తాజాగా జానపద ఊపుతో నిండిన పాట "సైలోరే" సాంగ్‌ని విడుదల చేశారు. ఇది ఓ ఎనర్జిటిక్ బ్లాస్టర్‌లా ఉంది. ప్రకృతిసౌందర్యంతో నిండిన అడవులను నేపథ్యంగా చేసుకున్న ఈ ఫోక్ వెడ్డింగ్ యాంథమ్‌లో లీడ్ పెయిర్ ఉత్సవంగా కనిపించి ప్రేక్షకులను అలరించారు. అనుష్క, విక్రమ్ కొత్తగా పెళ్లి అయిన జంటగా సంగీతం, నృత్యం, సాంస్కృతిక వెలుగులతో చుట్టూ ఉంటూ అడవిని రంగుల విందుగా, మేళా తాళాలతో, భావోద్వేగాలతో నింపారు. నాగవెల్లి విద్యాసాగర్ స్వరపరిచిన ఈ మనసును తాకే పాట జానపదపు స్వరాలను భావోద్వేగాలకు మిళితం చేస్తూ అద్భుతంగా వుంది. కృష్ణ రాసిన సాహిత్యం హుషారు వుంది. లిప్సిక భాష్యం, సాగర్ నాగవెల్లి, సోనీ కోమండూరి ఆలపించిన ఈ పాట ఉత్సవాన్ని మరింత పెంచింది. రాజు సుందరం కొరియోగ్రఫీ అద్భుతంగా వుంది. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో పాన్ ఇండియా విడుదల అవుతుంది.



## ఎమ్మెల్సీ నాగేంద్రబాబును కలిసిన జనసేన నేత 'చనమల్లు'

నెల్లిమర్ల, జూన్ 22, ప్రభాతవార్త ; జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు కొణిదల నాగేంద్రబాబు ను జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం నాయకుడు, డి సి సి బి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ నెల్లిమర్ల ఎం ఎల్ ఎ లోకం నాగ మాధవి నేతృత్వం లో అమరావతి లోని పార్టీ ప్రధాన కార్యాలయం లో ఆదివారం కలిశారు. పలు విషయాలపై చర్చించారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు ఎం ఎం నాయడు, జన ప్రసాద్, కాళ్ల మహేష్, మాత మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా మాస్టారు విజయరాజు పదవీ విరమణ సభ

సాలూరు, జూన్ 22 ప్రభాతవార్త : సాలూరు పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ లో ఎడ్ల విజయరాజు ( పీఎస్ హెచ్ ఎం) పదవీ విరమణ సభ వేడుకగా నిర్వహించారు. ఆదివారం ఉదయం కిలపర్తి దాలినాయుడు మాస్టారు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడిగా విజయరాజు సేవలను ఎంఈఓ జోగారావు అలాగే తోటి ఉపాధ్యాయులు ఇంకా ఆయన శ్రేయోభిలాషులు కొనియాడారు. అనంతరం విజయరాజు మాస్టారు దంపతులను దుశ్శాలవతో ఘణంగా సత్కరించారు. అలాగే సన్మాన పత్రాన్ని అందించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా టొంపల నాగరాజు కుటుంబ సభ్యులు పదవీ విరమణ అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఎంఈఓ 2 సతీష్, అప్పలకొండ, నీడ్ వేణు ఇంకా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అభాగ్యులకు చేయూత నందించిన వాసవి వనిత ఉమెన్ ఎంపైర్ సభ్యులు

గరివిడి జూన్,22 ప్రభాత వార్త : గరివిడి, చీపురుపల్లి మండలాల వాసవి వనిత ఉమెన్ ఎంపైర్ ప్రతినిధులు నిరుపేద అభాగ్యులకు చేయూత నందించి సేవా దృక్పధాన్ని చాటుకున్నారు. ఒక క్యాన్సర్ రోగికి పదివేలు నగదు అందించిన సంస్థ సభ్యులు, ముగ్గురు వికలాంగులకు వాకింగ్ స్టాండ్ లు అందించి వారికి తోడ్పాటు నిచ్చారు. చెప్పులు కుట్టే వ్యక్తికి గొడుగుతోపాటు ఇతర పరికరాలు అందించిన సభ్యులు, ఒక రైతు కి సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్ కీర్తన , వాసవి క్లబ్ రీజియన్ ఛైర్ పర్సన్ డాక్టర్ గ్రంధి రవి,జోన్ చైర్ పర్సన్ ఉప్పల అంబరీష్ లు నిరుపేదలకు ఆర్థిక సాయం, వాకింగ్ స్టాండు లు ఇతర అవసరాలు తీర్చి తమ సేవా దృక్పధాన్ని చాటుకున్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్. గుప్తా, స్థానిక ఆర్యవైశ్య సంఘ నాయకులు, పూర్వ వాసవి క్లబ్ ప్రతినిధులు అమరా సతీష్,జె. సత్యారావు, వజ్రపు వెంకట సత్యనారాయణ, అమరా అప్పల రాజు,అమరా శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. వాసవి విమెన్ ఎంపైర్ ఉదయస్తమాన సేవలో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు కీర్తన వెల్లడించారు.



## వేల గొంతులు ఒక్కటై నిరసన తెలపాలి..

### -జిల్లా వైసీపీ ప్రచార అధ్యక్షుడు వలిరెడ్డి

చీపురుపల్లి,జూన్ 22, ప్రభాతవార్త : నిరుద్యోగులు యువత విద్యార్థులు ఏకమై వేలాది గొంతులతో నిరసన గలాన్ని కూటమ ప్రభుత్వానికి తెలపాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 23న విజయనగరం జిల్లా కలెక్టరేట్ ఎదుట జరుపుకున్న నిరసన కార్యక్రమానికి వేలాది సంఖ్యలో విద్యార్థులు నిరుద్యోగులు తరలిరావాలని ఆయన కోరారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షాన పోరాటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.



## 'యువత పోరు'ను విజయవంతం చేయాలి

దత్తిరాజేరు, జూన్ 22 ప్రభాతవార్త ; సోమవారం జిల్లా కలెక్టరేట్ కూడలి వద్ద జరగబోయే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని.మండల యువజన విభాగం అధ్యక్షులు దత్తి చిరంజీవి



యువతకు పిలుపు నిచ్చారు యువత పోరు గోడ పత్రికను.దత్తి రాజేరు మాజీ సర్పంచ్ మహాదేవ్ ఫణీంద్ర ఇంటి వద్ద ఆదివారం.గోడ పత్రికను విడుదల చేసారు ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం.సి యం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు నిరుద్యోగులకు. 20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు నిరుద్యోగలకు ఒక్కఉద్యోగం ఇవ్వలేదు అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో జరగనున్న ధర్నా కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున యువత పాల్గొనాలని. పిలుపునిచ్చారు యువజన విభాగం కోశాధికారి మురళీ ధరరావు కార్యదర్శి ఉమా మహేష్ శ్వరావు. యువత పాల్గొన్నారు

## ఇదిగో రైలు.. అదిగో రైలు..అన్నారు. ఇంకా కనపడలే!

సాలూరు, జూన్ 22 ప్రభాతవార్త : సాలూరు టూ వైజాగ్ నడిపేందుకు గత ఏడాది అక్టోబర్ 4న రైల్వే శాఖ అధికారులు ట్రైల్ రన్ నడిపారని అలాగే పార్వతీపురం, బొబ్బిలి రైల్వే స్టేషనులకు పరిశీలనకు వచ్చిన ఆ శాఖ అధికారులు మార్చిలో గాని మేలో గాని ట్రైన్ నడుస్తుందని ప్రకటించి తర్వాత మర్చిపోయారని ప్రజల పెదవి విరిస్తున్నారు. గత ఎన్నో ఏళ్ల క్రితం మూతపడిన రైల్వేస్టేషన్ ను పునరుద్ధరించి సాలూరు మీదుగా బొబ్బిలికి రైలు బస్ ను నడిపినా కోవిడ్ కారణంగా అటకెక్కింది. మరల అధికారులు ట్రయల్ రన్ చేయడంతో ప్రజలు నిజంగా ట్రైన్ నడుస్తుందని ఆశించారు. కానీ ఇంతవరకు ఆ ఊసే లేకపోవడంతో అంతన్నావ్ ఇంతన్నారోయ్ గంగరాజు అని పాట పాడి సెటైర్లు వేస్తున్నారు. ఇదిలా ఉంచితే రైల్వే స్టేషన్ రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిపోయింది. అలాగే రైల్వే ట్రాక్ పై పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో రైలు పట్టలు కనబడకుండా పోయాయి. పాపం జనాలకు తెలియదు సాలూరు రావాల్సిన ట్రైన్ జీవిత కాలం లేటని అంటూ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.




## 'మార్మూల కొండ ప్రాంతాలకు రోడ్లు నిర్మించండి'

కురుపాం, జూన్ 22 ప్రభాతవార్త ; కురుపాం మండలం మారుమూల కొండ ల పై గల గ్రామలైన తోలంగూడ, కోసంగూడ,కుమ్మీరికి వలస , ఈ గూడ లకు రోడ్డు వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆదివారం మండలం లో వబ్బంగి పంచాయతీలో కొండలపై ఉన్న గ్రామంలు తోలంగూడ , కోసం గూడ, కుమ్మిరికి వలస, ఈనట్ గూడ,కోసం గూడా లకు గత 30 ఏళ్లగా రోడ్డు వేయండి బాబోయ్ అని గిరిజనులు అనేక సందర్భాల్లో మొరపెట్టుకున్న ఏ ప్రభుత్వం ఇంతవరకు రోడ్డు వేయలేదని ఆవేదన చేద్దారు. ఈ గిరిజన గ్రామాలకు రోడ్లు ఎప్పుడు వేస్తారని సిపిఎం పార్టీ మన్యం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ప్రశ్నించారు. తొలింగూడ వ గిరిజనులతో రోడ్డుపై నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ ఈ గ్రామాలకు రోడ్లు వేయిస్తానని హామీలు ఇచ్చారని ఇంతవరకు ఆ హామీలు నెరవేరలేదని అన్నారు గిరిజన గ్రామాల్లో ఇప్పటికి కూడా రోడ్లు లేక డోలిమోతుల తప్పడం లేదని, గిరిజనులు అటవి ఉత్పత్తులు అమ్ముకోవాలన్న, నిత్యావసర వస్తువులు తెచ్చుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు కు గురవుతున్నారు అన్నారు.గిరిజన గ్రామాలకు చులకనగా చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు వెయ్యక పోతే ఈ రోడ్లు కోసం దశలవారీ పోరాటం చేస్తామని అన్నారు .కలెక్టర్ మెమోరాండాలు గతంలో ఇచ్చామని ఇక మెమోరాండాలు ఇవ్వడం జరగదని గిరిజనులు పోరాటాలు కు సిద్ధమవుతున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎం .అడ్డమేశ్వరరావు , బిడ్డిక భాస్కర్ రావు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకోవద్దు.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట, జూన్ 22 ప్రభాతవార్త ; మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ భూముల్లో త్వరలో చేపట్టనున్న ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు విషయంలో అభివృద్ధిని అడ్డుకోవద్దని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.ఆదివారం జిందాల్ భూనిర్వా సితులు చేపట్టిన ధర్నా నిరసన కార్యక్రమం లో రైతులను ఆమె కలిశారు.ఈసందర్భంగా కోళ్ల మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాజకీయాలకు అతీతంగా అందరూ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.దీంతో



భూనిర్వాసితులు ధర్నా నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీను రాజు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సంకీర్తన

చీపురుపల్లి, జూన్ 22 ప్రభాతవార్త ; చీపురుపల్లి పట్టణ పరిధిలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 100 గంటల అఖండ నామ సంకీర్తన ఆదివారం నాడు ఘనంగా ముగిసింది. సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సత్యసాయి సేవా సమితి సభ్యులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అఖండనామ సంకీర్తనను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ పట్నాయక్ జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ పి రామ్మోహన్రావు కమిటీ సభ్యులు శ్రీధర్ మూర్తి రజిని స్థానిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం జరపడం పట్ల సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు నిర్వాహకులు జ్ఞాపకలను అందజేశారు.



## జాబ్‌మేళా కు విశేష స్పందన

నెల్లిమర్ల, జూన్ 22, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సి. కె. ఎం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఆదివారం మెగా జాబ్ మేళా జరిగింది. ప్లేస్మెంట్ అధికారి భాస్కర్ మాటాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అబి .వృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళ కి 437 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. వీరిలో పలు కంపెనీలకు 162 మంది ఉద్యోగాల కు ఎంపికయ్యారు. మరొక 53 మంది తదుపరి రౌండ్ కు ఎంపికయ్యారు. ఈ జాబు మేళా కు 13 బహుళ జాతి కంపనీల ప్రతినిధులు పాల్గొన్నారు .ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10 వేల రూపాయిల నుండి 25 వేలు వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో జి. ప్రశాంత్ కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్లేస్మెంట్ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి రేవంత్‌కు సత్కారం

గజపతినగరం, జూన్ 22 (ప్రభాతవార్త).... సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి రేవంత్ కు ఆదివారం మాతృభూమి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం జరిగింది. . సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా గజపతినగరం నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ రేవంత్ చేస్తున్న సేవలకు గుర్తుగా ఈ సత్కారం లభించింది. ఆదివారం విజయనగరంలో



జరిగిన ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీసెట్టి బాబ్జీ , నెల్లిమర్ల బిజెపి ఇంచార్జ్ బూర్లి శ్రీధర్ చేతుల మీదుగా సహాయ స్ఫూర్తి కార్యదర్శి రేవంత్ కు మొమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు.గజపతినగరం పరిసర ప్రాంతాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం నిర్వహిస్తూ, కొత్త రక్తదాతలను తయారు చేస్తూ, యువతకు రక్తదానం పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు సహాయస్ఫూర్తి ఫౌండేషన్ చేపట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బిశెట్టి బాబ్జి, శ్రీధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవ సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, యన్వి.యన్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## 'తెగుళ్ల నిర్ధారణ అయ్యాకే పురుగు మందులు వాడాలి'

పాచిపెంట,జూన్ 22 ప్రభాతవార్త ;రైతులు పంటలకు వ్యాధుల నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే పురుగులు మందులను పిచికారీ చేసుకోవాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో ఆదివారం పాంచాలి గ్రామంలో 32 రకాల 25 కిలోల నవధాన్యాల అనంతరం వరి సాగు ప్రయోగం రైతు పొలంలో చేసిన అనంతరం పత్తి మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటకు ఎలాంటి తెగుళ్లు లేవని మబ్బు వాతావరణంలో రసం పీల్చు పురుగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు ముందుగా పొటాష్ ఎరువులు వేసుకోవాలని పంటలను ఆశించే పురుగుల మరియు తెగుళ్ళ ను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నిర్ధారించుకొని తదుపరి మాత్రమే తెగుళ్ళ మందుల పిచికారికి వెళ్లాలని సూచించారు .మొక్కజొన్న పంటలో ప్రస్తుతం కత్తెర పురుగు ఆశించిందని దీని నివారణకు నేరుగా ఖరీదైన రసాయన పురుగు మందులను వాడకుండా వేప మందు వేప కషాయం నీమాస్త్రం వంటి మందులతో లేదా క్లోరిపైరిఫాస్ వంటి తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రభావవంతంగా పనిచేసే మందులను మాత్రమే పిచికారి చేసుకోవాలని విచక్షణారహితంగా వాడితే పురుగులు తెగుళ్లు తగ్గకపోవడమే కాకుండా పర్యావరణానికి నష్టం కలిగి జీవ వైవిధ్యం నశించి కొత్త రకాలైన పురుగులు తెగులు ఆశించే ప్రమాదం ఉందని కాబట్టి తప్పనిసరిగా రైతుల సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదుబిల్లి శ్రీను మరియు ఎల్ వన్ తిరుపతి నాయుడు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం అమలు అమోఘం...

### రాయగడ ప్రధాన్ స్వచ్చంద సంస్థ కోఆర్డినేటర్ దినేష్

గరుగుబిల్లి, జూన్ 22 ప్రభాతవార్త ; మండలంలోని గిజబ, దత్తివలస గ్రామాలలో రెండవ రోజు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తో మాట్లాడటం, క్షేత్రాలలో చేయు కార్యక్రమాలు వారి యొక్క అనుభవాలు, ఆచరించే పద్దతులు, ఆదాయ వ్యయాలు, దిగుబడులు మొదలగునవి చర్చించి ఆనందం వ్యక్తం చేయడం జరిగినది. ముందుగా నవధాన్యాలు వలన లాభాలు గురించి తెలుసుకోవడం జరిగినది. రైతు గంట మహాలక్ష్మి తన అనుభవాలను వివరిస్తూ గత ఐదు సంవత్సరాల నుంచి నవధాన్యాలు క్రమేపి పెంచుకుంటూ పోతూ ఈ సంవత్సరం 30 రకాలు విత్తనాలు మిశ్రమం, ఒక ఎకరానికి 25 నుంచి 30 కేజీలు వేయడం జరిగినదని, భూమిని సారవంతం చేయడానికి మరియు ఏ విధమైన రసాయనక ఎరువులు అవసరం లేకుండా, పెట్టుబడుల అవసరం లేకుండా ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా లభించిన వలన దిగుబడులు ఆశాజనకంగా వస్తున్నాయన్నారు. ఈ పద్ధతులను చూసి మిగతా రైతులు నవధాన్యాలు వేయడం జరుగుతుందన్నారు. ఇచ్చట ఆచరించే పద్ధతులు, కషాయాలు ద్రావణాలు తయారీ విధానం, అంతర పంటలు, మిశ్రమ పంటలు విధానం ఒరిస్సా రాష్ట్రంలోని, రాయగడ పరిసర ప్రాంతాల్లోని రైతులతో చేపించడానికి మాకు చక్కని అవకాశంగా భావిస్తున్నామన్నారు. (ఆర్టీవో) రీజనల్ టెక్నికల్ అధికారి జి.హేమ సుందర్ మాట్లాడుతూ ఋతుపవనాలు ముందుగా రావడం వలన రైతులు ముందస్తుగా నవధాన్యాలు సిద్ధం చేసుకుని అదును ప్రకారం వారి యొక్క క్షేత్రంలో వేసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. ట్రాన్స్ లేటర్ బాలకృష్ణ నార్త్ కోస్ట్ రీజనల్ పీఈ తరుణ్ ఆదిత్య .ఎన్ఎఫ్ఏలు జి.అన్నపూర్ణ, యస్.దేవి ప్రసాద్, శ్రీనివాసు,మండల్ ఇన్చార్జి వి. పోలినాయుడు రైతులు గంట మహాలక్ష్మి, జంజేటి పరమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం వార్త

## పార్వతీపురం మన్యం

## అల్యూమినియం పరిశ్రమను నిర్మించలేదు. మా భూములను మాకు అప్పగించాలి

### -రోడ్డుపై భూనిర్వాసితుల బైఠాయింపు: అడ్డుకున్న పోలీసులు

శృంగవరపుకోట,జూన్ 22 ప్రభాతవార్త ;మండలంలో బొడ్డవర ప్రాంతంలో అల్యూమినియం పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని భూములు ఇచ్చి 18ఏళ్ళ అవుతున్న పరిశ్రమను ఏర్పాటు చేయలేదని అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో జిందాల్ సంస్థకు భూములు ఇచ్చిన భూనిర్వాసితులు ఆదివారం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు.ఈమేరకు బొడ్డవర నుంచి కిల్తపాలెం ప్రాంతం పరిధిలో ఉన్న జిందాల్ కార్యాలయం వద్దకు ధర్నా కార్యక్రమం నిర్వహించేందుకు భూనిర్వాసితులు వెలుతుం డగా మార్గ




మాధ్యంలో పోలీసులు అడ్డుకున్నారు.పోలీసులు అడ్డుకోవడంతో అయితన్నపాలెం జంక్షన్ వద్ద భూనిర్వాసితులు రోడ్డుపై బైటాయించారు.ఈసందర్భంగా అఖిలపక్షంకు చెందిన సీపీఎం నాయకులు తమ్మినేని సూర్యనారాయణ, జిల్లా రైతు సంఘం నాయకులు చల్లా జగన్ రైతులు తరుపున మాట్లాడుతూ అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని రైతులను మోసం గించడం అన్యాయమన్నారు.రైతుల సమస్యలు పరిష్కరించకుండా ఇప్పుడు ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తామని చెప్పడం అన్యాయమన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు రైతులకు అండగా నిలిచారు.రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. బొడ్డవర,అమ్మపాలెం గ్రామాలకు సంబంధించి భూనిర్వాసితులు పలువురు అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'యువత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి!

### ఆమదాలవలస నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త చింతాడ రవికుమార్

ఆమదాలవలస, జూన్ 22 (ప్రభాతవార్త) : యువతపోరు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ యువజన విభాగం నాయకులతో కార్యక్రమం యొక్క సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కలిపిస్తాం అంతవరకు ఒక్కొక్కరికి నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తాం అని నమ్మపలికి, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు నిరుద్యోగ భృతి



ఇచ్చేదిలేదని చంద్రబాబు అనడం యువతను మోసం చేయడమే అని రవికుమార్ ధ్వజమెత్తరు. యువతపోరు కార్యక్రమానికి యువకులు సోమవారం ఉదయం 10.00 లకు శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్ దరిలో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్దకు చేరుకోవాలని చింతాడ రవికుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో పొందూరు మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి వండాన సూరపు నాయుడు, వైసీపీ జిల్లా ఇంటెలెక్చుయల్ విభాగం అధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, వైసీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు బట్న సత్యన్నారాయణ, సరుబుజ్జిలి మాజీ జెసిఎస్ కన్వీనర్ అత్తులూరి రవికాంత్, వైసీపీ నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు దానేటి రామ్మోహన్, ఆమదాలవలస నియోజకవర్గ నాలుగు మండలాలు, మున్సిపాలిటీ యువజన మరియు విద్యార్థి విభాగం నాయకులు సరుబుజ్జిలి సర్పంచ్ బొడ్డేపల్లి హరి, దన్నాన అజయ్ కుమార్, మామిడి శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, హేమంత్ కుమార్, బస్వా అనంత్, దేవకోట ఈశ్వరరావు, బండి మహేష్, బలరాం, లోకేష్, ధనుంజయ్ పాల్గొన్నారు.

## అమెరికాలోని డాక్ 2025 సదస్సుకు సెంచూరియన్ ప్రతినిధులు

నెల్లిమర్ల, జూన్ 22 ప్రభాతవార్త ; అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్ కోలో జరుగుతున్న 62వ డిజైన్ ఆటోమేషన్ కాన్ఫరెన్స్ ( డాక్) సదస్సుకు భారత్ నుంచి సెంచూరియన్ విశ్వవిద్యాలయం తరఫున ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు ఆధ్వర్యంలో డా. చంద్రశేఖర్ దాస్ , లక్ష్మీకాంత్ సుతార్ పాల్గొంటున్నారు. ఈ నెల 22 నుంచి మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సులో చిప్స్ టు సిస్టమ్స్ అనే అంశంపై ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సీమెన్స్, చిప్ ఏజంట్స్ ఏ1 , సినాప్సిస్, కీసైట్, ఎన్సిస్, కాడెన్స్, రాకెట్ సాఫ్ట్ వేర్ వంటి దిగ్గజాలు తమ తాజా ఆవిష్కరణలను ప్రదర్శించనున్నాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డి.ఎన్. రావు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వేదికపై మన సామర్థ్యాలను పరిచయం చేయడానికి భారత్ నుండి ప్రథమ విశ్వవిద్యాలయంగా నిలిచినందుకు గర్విస్తున్నామన్నారు. ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా మన పరిశోధన, ఆవిష్కరణల పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తున్నామన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీ పరిశ్రమలతో సంబంధాన్ని బలోపేతం చేసేందుకు ప్రముఖ సెమికండక్టర్ డిజైన్ సంస్థ మార్కిసెమికండక్టర్ తో భాగస్వామ్యం ఏర్పరచుకుందన్నారు. ఈ సహకారం ద్వారా విద్యార్థులకు ఆధునిక టూల్స్ మీద అనుభవం కల్పించడంతో పాటు, సెమికండక్టర్ టెక్నాలజీలో శిక్షణను మరింత బలోపేతం చేయనుందన్నారు. ఈ వేదికపై వివిధ రంగాల్లో నూతన ఆవిష్కరణలను ప్రదర్శించనున్నట్టు తెలిపారు. వాటిలో క్రోమైట్ ఎం ఎస్ఒసి ఫిజికల్ డిజైన్ - సిస్టమ్ఆన్‌చిప్ అభివృద్ధి వేదిక, డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ ఫర్ అపారెల్ ట్రాకింగ్, డోమ్ మరియు స్మార్ట్ పాలీహౌస్ - ఐఓటి ఆధారిత పర్యావరణ నియంత్రణ, హైత్రూపుట్ ప్లాంట్ ఫీనోటైపింగ్ సొల్యూషన్స్, ఎలక్ట్రిక్ కంట్రోల్ యూనిట్ - ఎంబెడెడ్ సిస్టమ్ ఆవిష్కరణ, స్మార్ట్ రెట్రోఫిట్ లేథ్ ఆటోమేషన్ సొల్యూషన్ వంటి ఆవిష్కరణలు ఉన్నాయన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీ తన ఆవిష్కరణలకు విశ్వవ్యాప్త గుర్తింపు పొందడానికి, మరియు అధ్యాపకులు, విద్యార్థులకు ప్రపంచ స్థాయి పరిశోధన వాతావరణాన్ని కల్పించడానికి ముందడుగు వేస్తోందన్నారు.

### క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో..

# ఫైనల్స్‌కు అల్కరాజ్, లెహెకా

**న్యూఢిల్లీ:** క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్-2025లో టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్ దూసుకుపోతూ విజయపరంపర కొనసాగిస్తున్నాడు. టోర్నమెంట్ సెమీఫైనల్లో అల్కరాజ్ తోటి స్పానియార్డ్ రాబర్టో బటిస్టా అగుట్‌ను ఓడించాడు. ఇదే సమయంలో జిరి లెహెకా హోమ్ ఫేవరెట్ జాక్ డ్రేపర్‌ను ఓడించాడు. 2023లో ఇదే ఈవెంట్‌లో తన తొలి గ్రాస్‌కోర్ట్ టైటిల్‌ను గెలుచుకున్న ప్రపంచ నంబర్ 2 అల్కరాజ్, 37 ఏళ్ల బటిస్టా అగుట్‌ను 6-4, 6-4 తేడాతో ఓడించి తన కెరీర్‌లో 250వ విజయాన్ని నమోదు చేశాడు. 22 ఏళ్ల అల్కరాజ్ తన అజేయ పరంపరను 17 మ్యాచ్‌లకు విస్తరించాడు. అల్కరాజ్, హోమ్ ఫేవరెట్ జాక్ డ్రేపర్ మధ్య తుది పోరుపై బ్రిటిష్ అభిమానులు ఆశించారు, కానీ లెహెకా అతనితో తలపడి ఆ స్క్రిప్ట్‌ను 6-4, 4-6, 7-5 తేడాతో రెండవ సీడ్‌ను ఓడించి చెడగొట్టాడు. 23 ఏళ్ల లెహెకా, 15 సంవత్సరాల తర్వాత టాప్ లెవల్ గ్రాస్‌కోర్ట్ ఫైనల్‌కు చేరుకున్న తొలి చెక్ ఆటగాడు. ఇక ఎడమచేతి వాటం బౌలర్ డ్రేపర్ రెండవ సెట్ ప్రారంభంలోనే బ్రేక్ పాయింట్‌ను సేవ్ చేసి,



10వ గేమ్‌లో తన 23 ఏళ్ల లెహెక్కా సర్వీస్‌ను తొలిసారి బ్రేక్ చేసి మ్యాచ్‌ను సమం చేశాడు. లెహెకాకు 4-4తో బ్రేక్ వచ్చే మొదటి అవకాశం లభించడంతో, డిసైడర్‌లో ఇద్దరు ఆటగాళ్లు సర్వ్‌లో దృఢంగా ఉన్నారు, కానీ డ్రేపర్ తన ప్రత్యర్థిపై ఒత్తిడిని పెంచడానికి బతికిపోయాడు. అయితే, లెహెక్కా ఏమాత్రం వెనుకాడలేదు మరియు రెండు అద్భుతమైన పాసింగ్ షాట్‌లతో 55 వద్ద సర్వ్‌ను బ్రేక్ చేశాడు. దీనితో డ్రేపర్ కోర్టు వైపు ఎలక్ట్రానిక్ ప్రకటన బోర్డుపై కోపంతో తన రాకెట్‌ను ఢీకొట్టి కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డాడు.

# కెనడా సూపర్ విక్టరీ

### వరల్డ్ కప్ రేసులో 13వ జట్టుగా నమోదు

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరగబోయే మెన్స్ టీ20 వరల్డ్ కప్ పోటీలకు మరో జట్టు అర్హత సాధించింది. ఇప్పటికే భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా, యూఎస్‌ఏ, వెస్టిండీస్ వరల్డ్ కప్ రేసులో నిలిచాయి. తాజాగా ఇప్పుడు సూపర్ విక్టరీతో కెనడా జట్టు వర్డ్ కప్ పోటీలకు తన బెర్త్ ను కన్ ఫర్మ్ చేసుకుంది. 2026 టీ20 ప్రపంచ కప్‌లో చోటు దక్కించుకున్న 13వ జట్టుగా నిలిచింది. అమెరికాస్ రీజనల్ క్వాలిఫయింగ్ ఫైనల్స్ లో అగ్రస్థానంలో నిలిచిన కెనడా టి20 టోర్నమెంట్ లో స్థానం సంపాదించుకుంది. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ ఫైనల్స్ లో బహమాస్ పై కెనడా సూపర్ విక్టరీ కొట్టింది. తొలుత బహమాస్‌ను 57 పరుగులకే పరిమితం చేసిన కెనడా, స్వల్ప లక్ష్యాన్ని 5.3 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. ఈ లీగ్‌లో వరుసగా 5 విజయాలతో కెనడా దుమ్మురేపి పాయింట్స్ టేబుల్ లో అగ్రస్థానంలో నిలిచింది. పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ మెగా టోర్నీకి



ఇప్పటికే 12 జట్లు అర్హత సాధించాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా, యూఎస్‌ఏ, వెస్టిండీస్.. వరల్డ్ కప్ రేసులో నిలిచాయి. మరోవైపు భారత్, శ్రీలంక ఆతిథ్య దేశాలుగా ఉండటం వల్ల అవి కూడా అర్హత సాధించాయి. మరో 7 జట్లకు బెర్తులు ఖరారు కావాల్సి ఉంది. వీటిలో యూరోపియన్ క్వాలిఫయర్ ద్వారా 2, ఆఫ్రికా క్వాలిఫయర్‌లో ఫైనల్ చేరిన రెండు జట్లతో పాటు ఆసియా ఈఏపీ క్వాలిఫయర్‌లోని టాప్3 జట్లు వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధిస్తాయి. 20 జట్లతో జరిగే మొట్టమొదటి గి20 ప్రపంచ కప్ ఇదే కానుంది.





# హాకీ టోర్నీలో భారత్ ఓటమి

### పురుషుల, మహిళల జట్లపై బెల్జియం డబుల్ విక్టరీ

**న్యూఢిల్లీ:** భారతనపురుషుల, మహిళల హాకీ జట్లు బెల్జియం చేతిలో ఓటమి పాలయ్యాయి. భారత్ పురుషుల జట్టుపై 3-6 తేడాతో వరుసగా 7వ మ్యాచ్‌లోనూ ఓటమిపాలయింది. అలాగే మహిళల విభాగంలో భారత్ జట్టుపై 1-5 తేడాతో బెల్జియం హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆంట్వెర్ప్స్ లో జరిగిన పురుషుల మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు దారుణమైన ప్రదర్శనను కొనసాగించింది. ఆట మొదలైన 20 సెకన్లలోనే బెల్జియం రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకోవడంతో భారతదేశం మొదటి నిమిషంలోనే గోల్ చేసింది. దిల్‌ప్రీత్ సింగ్ (36వ నిముషం) మరియు మన్దీప్ సింగ్ (38వ నిముషం) గోల్స్ చేయడం ద్వారా భారత్ ఆధిక్యంలోకి వచ్చింది. ఇదే సమయంలోఅమిత్ రోహిదాస్ (56వ నిముషం) చేసిన మూడవ గోల్ భారత్‌ను పోటీలో నిలిపింది. అయితే బెల్జియం వేగంగా ప్రారంభించడంతో భారత్ జట్టు వెనుకబడిపోయింది, భారత్ గోల్‌ను నిలుపుకోవడంలో ఇబ్బంది పడింది. ఆట గమనానికి వ్యతిరేకంగా, అలెగ్జాండర్ హెండ్రిక్స్ హాఫ్ టైమ్‌కు ముందు పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో బెల్జియం తన ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. బెల్జియం ప్లేయర్లు ఆర్థర్ వాన్ డోరెన్ (1వ నిముషం, 54వ నిముషం) చేసిన రెండు గోల్స్ మరియు అలెగ్జాండర్ హెంద్రిక్స్ (28వ నిముషం), రోమన్ దువెకోట్ (49వ నిముషం), థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ (53వ నిముషం) మరియు టామ్ బూన్ (59వ నిముషం) చేసిన గోల్స్ బెల్జియం విజయాన్ని సాధించాయి. ఇక ఆంట్వెర్ప్‌లోని స్పోర్ట్‌సెంట్రమ్ విబ్రిజ్జ్ ప్లీన్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 1-5 తేడాతో ఆతిథ్య బెల్జియం చేతిలో ఓడిపోయింది. సలీమా టెటె అమ్మాయిలు మంచి ఆరంభంతో ఆరంభించారు కానీ ఆటుపోట్లను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. భారతదేశం తరపున దీపిక (6వ నిముషం) ఏకైక గోల్‌గా నిలిచింది, హెలెన్ బ్రాస్సియర్ (37వ నిముషం, 55వ నిముషం), లూసీ బ్రెయిన్ (41వ నిముషం), అంబ్రే బాలెంఘియన్ (54వ నిముషం), షార్లెట్ ఎంగిల్‌బర్ట్ (58వ నిముషం) బెల్జియం తరపున గోల్స్ చేశారు. ఆతిథ్య జట్టు మరింత బలంగా పుంజుకుంది, 17 పెనాల్టీ కార్నర్లు మరియు ఒక పెనాల్టీ స్ట్రోక్‌ను సాధించింది. ఈ ఓటమితో, రాబోయే మ్యాచ్‌లలో పరిస్థితులు అనుకూలించకపోతే భారతదేశం నిష్క్రమణకు గురయ్యే అవకాశం ఉంది.

# మనీషాకు తొలి ఆసియా టైటిల్

### నితీష్‌కు డబుల్ టైటిల్స్

**న్యూఢిల్లీ:** భారత్ యువ పారా షట్లర్లు మనీషా రామదాస్ తొలి ఆసియా టైటిల్‌ను, పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ నితేష్ కుమార్ రెండు టైటిళ్లను కైవసం చేసుకున్నారు. రెండుసార్లు పారాలింపిక్ ఛాంపియన్‌గా నిలిచిన చైనాకు చెందిన యాంగ్ క్వియుక్సియాను ఫైనల్లో మనీషా ఓడించి సంచలన విజయం సంపాదించింది. థాయ్‌లాండ్‌లో ఆదివారం జరిగిన ఫైనల్‌లో మనీషా యాంగ్ క్వియాక్సియాను ఓడించి బంగారు పతకంతో పాటు, తన తొలి ఆసియా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకుంది. 57 నిమిషాల పాటు జరిగిన మూడు గేమ్‌ల (21-18, 17-21, 21-15) హోరాహోరీ పోరులో యాంగ్‌తో జరిగిన ఏడవ మ్యాచ్‌లో మనీషా తొలిసారి విజయం సాధించింది. మహిళల సింగిల్స్ ఎస్‌యు5 విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. మనీషాకు తొలి ఆసియా టైటిల్ కోసం సానుకూలంగా ఆట ప్రారంభించింది. ప్రారంభ గేమ్‌లో తన మంచి ఆధిక్యాన్ని కొనసాగించడానికి వ్యూయాత్మకంగా వ్యవహరించింది. అద్భుతమైన క్రాస్‌కోర్ట్ డ్రాప్ షాట్‌లను ప్రదర్శించి మ్యాచ్‌లో మొదటి ఆధిక్యాన్ని 21-18తో సాధించింది. అయితే, యాంగ్ తన ప్రశాంతతను ప్రదర్శించి, రెండవ గేమ్‌లో తిరిగి పుంజుకుని టైబ్రేకర్‌ను వత్తిడి తెచ్చింది. ఇక్కడ కూడా 20 ఏళ్ల భారత క్రీడాకారిణి టైబ్రేక్‌లో 13-2 ఆధిక్యాన్ని సాధించింది. అయితే ఆమె చాలా అనవసర తప్పిదాలు చేసింది. మరియు అకస్మాత్తుగా ఆమె ఆధిక్యం కేవలం 1 పాయింట్‌కు, 15-14కి పడిపోయింది. ఈ ఆకస్మిక మార్పుతో ఒత్తిడికి గురైనాకానీ ఆమె తన ఆశను కోల్పోకుండా పట్టుదలతో కొనసాగించింది. దీంతో తిరిగి పోరాడి ఏడు ఫైనల్ పాయింట్లలో ఆరు గెలుచుకుని మ్యాచ్




మరియు ఆసియా టైటిల్‌ను కైవసం చేసుకుంది. కాగా పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ నితేష్ కుమార్, థాయిలాండ్‌లో రెండు ఆసియా టైటిళ్లను గెలుచుకున్నాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్, తులసిమతి మురుగేషన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యు5 విభాగాల్లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 విభాగంలో నితేష్ ఇండోనేషియాకు చెందిన యువ ఆటగాడు ముహ్ ఇమ్రాన్‌పై వరుస గేమ్‌లలో విజయం సాధించాడు. అదే సమయంలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో, నితేష్ తులసిమతి ఫైనల్‌లో రుథిక్‌మానసిపై విజయం సాధించారు. పురుషుల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్ఎల్4 ఫైనల్‌లో సుకాంత్ కదమ్‌తో కలిసి నవీన్-జగదీష్‌తో తలపడనున్నందున నితేష్ ఇంకా క్లీన్ స్వీప్ పూర్తి చేసే అవకాశం ఉంది.



# ఛాంపియన్‌గా భారత్

### ఆసియా రెజ్లింగ్‌లో 6 బంగారు, 1 రజతంతో ట్రోఫీ కైవసం

**న్యూఢిల్లీ:** అండర్23 ఆసియా రెజ్లింగ్ పోటీల్లో భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. రెజ్లింగ్ ట్రోఫీని దక్కించుకుని చరిత్ర సృష్టించింది. భారత ఫ్రీస్టైల్ జట్టు మ్యాట్‌పై ఆధిపత్యం చెలాయించడం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. వుంగ్ టౌ (వియత్నాం)లో ఆదివారం జరిగిన అండర్23 సీనియర్ ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశం తన ఫ్రీస్టైల్ జట్టు ఆరు బంగారు పతకాలు మరియు 1 రజతాన్ని గెలుచుకుని మొత్తం ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అద్భుతమైన ప్రదర్శనతో ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న భారత మహిళల రెజ్లింగ్ జట్టు ప్రారంభం నుండి ఆధిక్యానిన కొనసాగిస్తూ వచ్చింది. ఇక భారత పురుషుల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ జట్టు ఇప్పుడు స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించింది. ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్, ఫ్రీస్టైల్ విభాగంలో భారత్ యొక్క అత్యుత్తమ ప్రదర్శన ఇది. 61 కిలోల విభాగంలో నిఖిల్, 65 కిలోల విభాగంలో సుజీత్, 74 కిలోల విభాగంలో జైదీప్, 97 కిలోల విభాగంలో చందర్ మోహన్ (79 కిలోలు), సచిన్ (92 కిలోలు) మరియు విక్కీ బంగారు పతకాలు గెలుచుకున్నారు. అలాగే 125 కిలోల విభాగంలో జస్పూర్ సింగ్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. మొత్తంగా భారత్ అండర్23 మహిళా రెజ్లర్లు తమ అత్యుత్తమ ప్రదర్శనతో దేశాన్ని గర్వపడేలా చేశారు, అంకు ముందు 10 వెయిట్ కేటగిరీలలో 4స్వర్ణాలు, ఐదు రజతాలు మరియు ఒక కాంస్య పతకాలను సాధించింది. 50 కిలోల విభాగంలో ప్రియాంషి ప్రజాపత్, 55 కిలోల విభాగంలో రీనా, 68 కిలోల విభాగంలో శ్రుష్టి మరియు 76 కిలోల బరువు విభాగంలో ప్రియా భారతదేశం తరపున బంగారు పతకాలను గెలుచుకున్నారు. 57 కిలోల విభాగంలో నేహా శర్మ, 62 కిలోల విభాగంలో ప్రగతి, 65 కిలోల విభాగంలో శిక్ష, 59 కిలోల విభాగంలో తన్వి, 72 కిలోల విభాగంలో జ్యోతి బెర్వాల్ రజత పతకాలు గెలుచుకున్నారు.

# ఎన్ఆర్ఐ పెట్టుబడులకు 'ఫండ్స్' బెస్ట్

**ముంబై, జూన్ 22:** ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) భారతదేశంలో మ్యూచువల్ ఫండ్లలో డబ్బును పెట్టుబడి పెట్టవచ్చా అనే అనుమానం చాలా మందికి ఉంటుంది. అయితే దేశంలోని మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఎన్ఆర్ఐలకు అనుమతి ఉందని నిపుణులు చెబుతున్నారు. కానీ వారు విదేశీ మారక నిర్వహణ చట్టం కింద నిర్దేశించిన నియమాలను పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఈ నియమాలు అన్ని విదేశీ పెట్టుబడులు సురక్షి తంగా, చట్టబద్ధంగా ఉండేలా చూసుకోవడానికి సహాయపడతాయి. భారత దేశంలో డబ్బును పెట్టుబడి పెట్టడం ద్వారా ఎన్ఆర్ఐలు తమ వ్యక్తిగత పొదుపులను పెంచుకోవడమే కాకుండా దేశ ఆర్థిక పురోగతికి కూడా మద్దతు ఇస్తారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించడానికి ఎన్ఆర్ఐలకు అనేక మార్గాలు ఉన్నాయి. ఒక సాధారణ పద్ధతి నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ ఖాతా ద్వారా ఇది ఎన్ఆర్ఐలు తమ విదేశీ ఆదాయాన్ని భారతదేశంలో డిపాజిట్ చేయడానికి అనుమతి స్తుంది. ఈ ఖాతాపై వచ్చే వడ్డీ పన్ను రహితం. మరొక ఎంపిక నాన్‌రెసిడెంట్ ఆర్డినరీ (ఎన్ఆర్ఓ) ఖాతా, ఇది అద్దె, డివిడెండ్‌లు లేదా ఆస్తి అమ్మకపు ఆదాయం వంటి భారతదేశంలో సంపాదించే ఆదాయాన్ని నిర్వహించ డంలో సహాయపడుతుంది. వారు తమ ఎన్ఆర్ఈ లేదా ఎన్ఆర్ఓ ఖాతాలను సాధారణ బ్యాంకింగ్ మార్గాల ద్వారా ఉపయోగించి నేరుగా పెట్టుబడి పెట్టడానికి కూడా ఎంచుకోవచ్చు. ఈ పద్ధతి పెట్టుబడి నిర్ణయాలపై పూర్తి నియంత్రణను ఇస్తుంది. ముఖ్యంగా తమ లక్ష్యాలకు సరిపోయే నిధులను ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. తమ పెట్టుబడులను వ్యక్తిగతంగా నిర్వహించలేని వారికి, పవర్ ఆఫ్ అటార్నీ (పీఓఏ)ని నియమిం చడం సహాయకరంగా ఉంటుంది. అప్పుడు విశ్వసనీయ వ్యక్తి అన్ని పెట్టుబడి నిర్ణయాలను నిర్వహించ గలడు.




# టర్మ్ ఇన్సూరెన్స్‌కే మహిళల ప్రాధాన్యం..సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 22:** మహిళల ఆర్థిక ప్రాధాన్యతలలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నట్లు సర్వే స్పష్టం చేసింది. పిల్లల భవిష్యత్తు, వారి విద్యా వ్యయాలు, ఆరోగ్యం ముఖ్యమైన అంశాలుగా మారాయి. పిల్లల భవిష్యత్తు రక్షణకు ఆర్థిక సాధనాలలో టర్మ్ ఇన్సూరెన్స్‌కు మహిళలు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్య సంబంధిత రిస్కులపై వారిలో అవగాహన పెరిగినట్లు ఇది సూచిస్తుంది. వైద్యపరమైన అనూహ్య ఖర్చుల వల్ల తమ కుటుంబ పొదుపు తీవ్రంగా దెబ్బతింటుందని 53 శాతం మంది మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని 87శాతం మంది పేర్కొన్నారు. తమ టర్మ్ ప్లాన్‌లో అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు తప్పనిసరిగా ఉండాలని 50 శాతం మంది తెలిపారు. పిల్లల చదువు ప్రయోజనాలు టర్మ్ ప్లాన్‌లో భాగంగా ఉండాలని మహిళలు ఆకాంక్షి స్తున్నారు. ఆర్థికంగా స్వతంత్రంగాఉన్న మహిళలు, బీమాను కేవలం జీవిత రక్షణకు మాత్రమే పరిమితం



చేయకుండా, దీర్ఘకాలిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ఉపయోగపడే సాధ నంగా పరిగణిస్తున్న విషయాన్ని ఈ సర్వే ధృవీకరి స్తుంది. ఏదైనా అనుకోనిది జరిగితే పిల్లలకు ఆర్థిక స్థిరత్వం ఎలా కల్పించాలనేది 61 శాతం మంది మహిళల ప్రాథమిక ఆందోళన. ఆదాయ స్థిర త్వం (61), ఆరోగ్య వ్యయాలు (53), రిటైర్మెంట్ ప్లానింగ్ (54), పిల్లల చదువు (57) ప్రధాన ఆర్థిక ప్రాధాన్యతలుగా ఉన్నాయి. తమ పిల్లల ఆర్థిక భవిష్య త్తును కాపాడటానికి 46శాతం మంది మహిళలు టర్మ్ ఇన్సూరెన్స్‌లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ లక్ష్యసాధనకు ఇది ఆర్థికంగా అత్యంత ముఖ్యమైన ఎంపికగా నిలుస్తుంది. టర్మ్ ప్లాన్‌లో అంతర్గతంగా హెచ్ఎంఎస్, హెల్త్/సీఐ కవర్ తప్పనిసరిగా ఉండాలని 57 శాతం మంది మహిళలు కోరుకుంటున్నారు. టర్మ్ ప్లాన్‌లో చైల్డ్ ఇన్‌కం సెక్యూరిటీ ఫీచర్ అత్యంత ఆకర్ష ణీయమై నదిగా 93శాతం మంది మహిళలు భావిస్తు న్నారు. జీవితంలో ముందుకెళ్లే కొద్దీ పరిస్థితులకు అనుగుణంగా కవరేజీ పెంచుకునే వెసులుబాటు, మెచ్యూ రిటీ బెనిఫిట్స్ కావాలని 51శాతం మంది ఆశిస్తు న్నారు. టర్మ్ ప్లాన్లలో పిల్లల చదువుపరంగా ఆర్థిక ప్రయోజనాలు తప్పనిసరిగా ఉండాలని 33 శాతం మంది, అత్యధిక లైఫ్ కవరేజీ ఉన్న టర్మ్ ప్లాన్‌లు కావాలని 28 శాతం మంది మహిళలు ఆకాంక్షి స్తున్నారు.

# రోజుకు 10 గంటల వర్క్ రూల్..జెన్‌ప్యాక్ట్ కొత్త పాలసీ

**ముంబై, జూన్ 22:** ప్రముఖ టెక్ మరియు సర్వీసెస్ సంస్థ జెన్‌ప్యాక్ట్ తీసుకున్న ఓ నూతన నిర్ణయం ఉద్యోగుల్లో, ముఖ్యంగా హైదరాబాద్ కార్యాలయంలో తీవ్ర ఆందోళన రేపుతోంది. సంస్థ తమ ఉద్యోగులకు రోజుకు 10 గంటల పని విధానాన్ని తప్పనిసరి చేస్తూ కొత్త పాలసీని ప్రవేశపెట్టిందని, ఇది జూన్ మధ్య నుంచి అమల్లోకి రానున్నట్లు సమాచారం. ఈ కొత్త విధానం ప్రకారం, ఉద్యోగులు రోజుకు తప్పనిసరిగా 10 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పెరిగిన పనిగంటలకు అనుగుణంగా మూల వేతనంలో (బేస్ శాలరీ) ఎటువంటి పెంపుదల లేకపోవడం గమనార్హం. నిర్దేశించిన 10 గంటల పనిని పూర్తిచేసిన వారికి నెలకు 500 పాయింట్ల వరకు ప్రోత్సాహకాలు అందుతాయని, వీటివిలువ సుమారు రూ.3,000 ఉంటుందని తెలుస్తోంది. అంతేకాకుండా, 10గంటలు దాటి అదనంగా పనిచేసిన సమయానికిదాదాపు రూ.150కి సమానమైన 5బోనస్ చెల్లిస్తారని సమాచారం. ఉద్యోగుల ఉత్పాదకతను, వారు చురుకుగా పనిచేసిన గంటలను (యాక్టివ్ అవర్స్) పర్యవేక్షించేందుకు ఓ అంతర్గత సాధనాన్ని (ఇంటర్నల్ టూల్) ఉపయోగిం చనున్నట్లు కూడా ఆ




మోఖికంగానే చెబుతున్నా రు. ఎవరైనా దీన్ని ప్రశ్నిస్తే, వారిని ఇబ్బంది పెట్టేవారిగా ముద్రవేసి, ఉద్యో గం నుంచి తొలగించేప్రమాదం ఉంది అని ఓ సీనియర్ రిక్రూట్ మెంట్ స్టాఫ్ సభ్యుడు అన్నట్లు సమాచారం. జెన్‌ప్యాక్ట్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గాపనిచేస్తున్న అభిషేక్ శర్మ అనే ఉద్యోగితన ఆందో ళనను లింక్డ్‌ఇన్ ద్వారా పంచుకున్నారు.

కథనం పేర్కొంది. ఈ నిబంధనలను పాటించని ఉద్యోగులు పనితీరు సమీక్షలను (పెర్ఫార్మెన్స్ రివ్యూ) ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా చెబుతున్నారు. జెన్‌ప్యాక్ట్ తీసు కున్న ఈ నిర్ణయం, ముఖ్యంగా హైదరాబాద్ కార్యాల యంలోని ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. కార్యాలయంలో వాతావరణం ఉద్రిక్తంగా మారిందని, ఉద్యో గుల నైతిక స్థైర్యం దెబ్బతిన్నదని తెలుస్తోంది. ఈ నూతన విధానాన్ని అధికారిక హెచ్‌ఆర్ విభాగం ద్వారా కాకుండా, మేనేజర్లు మరియు టీమ్ లీడర్‌ల ద్వారా అనధికారికంగా తెలియజేయడం కూడా ఉద్యోగుల ఆందోళనలను మరింత పెంచింది. ఈ విధానంపై స్పష్టత కోరవడిం దని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అంతా

# యూరప్ మార్కెట్లోకి భారతీయ 'ఇ' బైక్‌లు

**ముంబై, జూన్ 22:** భారతీయ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ తయారీ సంస్థ అల్ట్రావైలెట్, పారిస్‌లోని ఐఫిల్ టవర్ వద్ద తన యూరోపియన్ విడుదలతో సంచలనం సృష్టించింది. జర్మనీలో విజయవంతంగా అడుగుపెట్టిన తర్వాత, కంపెనీ తమ అత్యాధునిక మోటార్‌సైకిళ్లు - ఎఫ్77 ఎంఎసిహెచ్ 2 ఎఫ్77 సూపర్ స్ట్రీట్లను ఫ్రాన్స్ రాజధానిలో విడుదల చేసింది. ఈ ప్రయోగం ఎలక్ట్రిక్ వాహన (ఇవి) విభాగంలో ప్రపంచ స్థాయి శక్తిగా తమను తాము నిల బెట్టుకోవాలనే అల్ట్రావైలెట్ ఆశయాన్ని బలోపేతం చేస్తుంది. దీనికి బలమైన పెట్టుబడిదారుల మద్దతు, భారతదేశంలో లోతైన పరిశోధన, అభివృద్ధి నైపుణ్యం తోడయ్యాయి. అల్ట్రావైలెట్ సిఇఒ నారాయణ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, ఇతర యూరోపియన్ దేశాలలో ఎఫ్77 విడుదల అల్ట్రావైలెట్‌కు ఒక కీలక మలుపు. ఇది భారతదేశ ఆటో మొబైల్ రంగానికి కూడా ఒక మైలురాయి. ఈ ప్రవేశం ద్వారా యూరప్‌లోని అత్యంత ప్రభావవంతమైన టూవీలర్ మార్కెట్‌లలోకి అడుగుపెట్టాం. ఎలక్ట్రిక్ మొబిలిటీ విప్లవంలో ప్రపంచ శక్తిగా ఉండాలనే మా ఉద్దేశాన్ని ఇది నొక్కి చెబుతుంది" అని వివరించారు. ఒక భారతీయ కంపెనీగా, భవిష్యత్ డిజైన్, అత్యాధునిక సాంకేతికతను ప్రపంచానికి అందించటం గర్వకారణమని ఆయన అన్నారు. ఇది భారతదేశ ఇంజినీరింగ్, తయారీ సామర్థ్యాలకు ప్రపంచ గుర్తింపు లభించిన సందర్భమని సుబ్రమణ్యం చెప్పారు. ఎఫ్77 మోటార్‌సైకిళ్లు ఎలక్ట్రిక్ పనితీరును కొత్తగా నిర్వచిస్తాయి. కేవలం 2.8 సెకన్లలో 0 నుంచి 60 కెపిహెచ్ వేగాన్ని అందుకుంటాయి. ఇందులో 10.3 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంది. 30 కెడబ్ల్యూ గరిష్ట పవర్ అవుట్‌పుట్ అందిస్తుంది. 100 ఎన్ఎం టార్క్యు ఉత్పత్తి చేస్తుంది. ఇది వేగవంతమైన త్వరణం, చురుకైన హ్యాండ్లింగ్, 155 కెఎం/హెచ్ గరిష్ట వేగంను అందిస్తుంది. అత్యాధునిక సాంకేతికత భద్రతతో అల్ట్రావైలెట్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లు అత్యాధునిక సాంకేతికతతో రూపొందాయి. కంపెనీ యాజమాన్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్ వయోలెట్ ఏఐ ఇందులో ఉంది. బోష్ అభివృద్ధి చేసిన పరిశ్రమప్రముఖ స్విచబుల్ డ్యూయల్‌ఛానల్ ఎబిఎస్ (యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్) వంటి ఫీచర్లు ఉన్నాయి. 10 స్థాయిల రీజెనరేటివ్ బ్రేకింగ్, 4 స్థాయిల ట్రాక్షన్ కంట్రోల్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటి అధునాతన లక్షణాలు భద్రత, పనితీరును మెరుగుపరుస్తాయి. తెలివైన, సురక్షి తమైన ఉత్సాహభరితమైన రైడింగ్ అనుభవాన్ని అందిస్తాయి. అల్ట్రావైలెట్ సిటిఒ సహవ్యవస్థాపకుడు నీరజ్ రాజ్‌మోహన్ మాట్లాడుతూ, ఇది కొత్త మార్కెట్‌లలో మోటార్ సైకిళ్లను ప్రవేశపెట్టడం మాత్రమే కాదు, భారత దేశంలో పుట్టిన సంవత్సరాల నిరంతర పరిశోధన, ఇంజినీరింగ్, ఆవిష్కరణల ప్రపంచ ఆవిష్కరణ. ప్రపంచంలో అత్యంత అధునాతన ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను నిర్మించాలనే ఆశయంతో బయలుదేరాం. ఈ రోజు, ఆ విజన్‌ను అంతర్జాతీయ కస్టమర్‌లకు అందిస్తున్నాం అని చెప్పారు. ఈ మైలురాయి ప్రపంచ 'ఇవి' మార్పులో మన సామర్థ్యాన్ని, అత్యున్నత స్థాయిలో పోటీపడే సాంకేతికతతో దీనికి నాయకత్వం వహించే మన సామర్థ్యాన్ని సూచిస్తుంది అని ఆయన అన్నారు.



## వాణిజ్యం

### క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా ఈజీ!

**ముంబై, జూన్ 22:** ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశా లపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయి తే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరు గుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్‌స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటాని కి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి.క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింప జేయాలనే విషయం చాలామందికి తెలియదు. కొత్త




క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయా ల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తు న్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకర మైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి. క్రెడిట్‌స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురు కైన క్రెడిట్ నిర్వహణనుప్రోత్స హిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తం గా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతంచేయడానికి సంబంధిం చిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.